ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

రాజమహేంద్రవరం
fb.com/vaartha

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Kadapa, Nizamabad, Ongole, Warangal, Tirupathi,Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

20-2-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 20 పేజీలు: 12 వెల: 6.50

## చండీఘర్ మేయర్ ఎన్నికపై సుప్రీంకోర్టు సీరియస్
5లో

## ఆదివాసీ మహిళ కావడం ముర్ముకు అనర్హతా: రాహుల్



# ప్రపంచంలో 80% మంది దోమల బాధితులే
### ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడి

**వాషింగ్టన్, ఫిబ్రవరి 19:** మలేరియాను వ్యాప్తి చేసే అనాఫిలీస్ దోమల నివారణకు ఎక్కువగా ఉపయోగించే ఇండోర్ పెస్టిసైడ్ స్ప్రేయింగ్ (ఐఆర్ఎస్) గురించి ప్రపంచ ఆరోగ్య సంస్థ కొత్త మార్గదర్శకాలను విడుదల చేసింది. దీని ప్రకారం పిచికారీ చేయడం వల్ల ఇతర వ్యాధులను వ్యాప్తి చేసే కీటకాలను కూడా నివారించవచ్చని పేర్కొంది. ప్రపంచ జనాభాలో 80 శాతం మంది దోమల ద్వారా సంక్రమించే వ్యాధుల ప్రమాదంలో ఉన్నారు. ఈ వ్యాధుల నియంత్రణలో ఐఆర్ఎస్ చాలా ప్రభావంతంగా ఉంటుందని డబ్ల్యుహెచ్ఓ తాజా మార్గదర్శకాల్లో వివరించారు. 'దోమలు, ఈగలు, కీటకాలు ఇతర పరాన్న జీవులు.. వైరస్‌లు, బ్యాక్టీరియాలను వ్యాపింపజేస్తాయి. దీని కారణంగా ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మంది ప్రజలు వ్యాధి బారిన పడుతున్నారు.. ఈ ప్రమాదకరమైన అంటువ్యాధులలో మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా, ఎల్లో ఫీవర్, జికా వైరస్, లీష్మానియాసిస్, చాగస్ వంటి ప్రాణాంతక ఇన్‌ఫెక్షన్లు ఉన్నాయి. మలేరియాను అరికట్టడానికి రెండు నియంత్రణ పద్ధతులను సిఫార్సు చేస్తున్నాం.. మొదటిది పెస్టిసైట్ నెట్స్, రెండోది ఇంటి లోపల పురుగుల మందులను పిచికారీ చేయడం. పేదరికం కారణంగా దోమల ద్వారా సంక్రమించే వ్యాధులు ఎక్కువగా ఉన్నాయి.. పేద వర్గాల్లో మరణాల రేటు చాలా ఎక్కువ. ఈ వ్యాధుల నుంచి బయటపడిన వారు శాశ్వతంగా దివ్యాంగులు లేదా వికృతంగా మిగిలిపోతారు' అని డబ్ల్యుహెచ్ఓ నివేదికలో ఆందోళన వ్యక్తం చేసింది. 'ఐఆర్ఎస్ బహుళ వ్యాధులను సమర్థవంతంగా ప్రభావితం చేస్తుందని గుర్తించాం.. ప్రస్తుత మార్గదర్శకాల్లో మలేరియాతోపాటు దోమల ద్వారా సంక్రమించే ఇతర వ్యాధులను చేర్చాం.. ఇది ప్రపంచ వెక్టార్ కంట్రోల్ రెస్పాన్స్ 2017-2030కి అనుగుణంగా ఉంది.. ఇతర చర్యలతో కలిసి ప్రపంచవ్యాప్తంగా దోమల ద్వారా సంక్రమించే వ్యాధులను నియంత్రించడమే లక్ష్యంగా డబ్ల్యుహెచ్ఓ పనిచేస్తోంది' అనిపేర్కొంది. 'వీలైనంత ఎక్కువ మందిని ముఖ్యంగా ముప్పునుఎదుర్కొనే సమూహాలను రక్షించడంపై ప్రత్యేక దృష్టిపెట్టడం.. పెద్ద సంఖ్యలో యూనిట్లు, నిర్మాణాల్లో పిచికారి చేయడం ద్వారా ఎక్కువ ప్రభావం చూపుతుంది. ప్రతిరోజూ వీలైనన్ని ఎక్కువ నివాసాల్లో ప్రభావంతమైన స్ప్రేయింగ్ జరిగేలా చూడాలి అని మార్గదర్శకాల్లో డబ్ల్యుహెచ్ఓ సూచించింది.



సోమవారం గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు లోకాయుక్త నివేదికను అందజేసిన అధికారులు

# అక్రమాలపై లోకాయుక్త కొరడా

**గవర్నర్‌కు వార్షిక నివేదిక సమర్పించిన అధికారులు**

**గత సంవత్సరం వచ్చిన 2,813 కేసులు**

**సమస్యల పరిష్కారంలో గట్టి కృషి**

**కర్నూలు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :** లోకాయుక్త రాష్ట్రంలో పారదర్శకత జవాబుదారీతనం, నైతిక పాలనను కొనసాగించేందుకు కట్టుబడి ఉందని... వివిధ సవాళ్లను పరిష్కరించడంలో కీలక పాత్ర పోషిస్తోందని లోకాయుక్త రిజిస్ట్రార్ వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త అధికారులు ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌కు సమర్పించిన 2023 సంవత్సరం వార్షిక నివేదికను సోమవారం లోకాయుక్త రిజిస్ట్రార్ విడుదల చేశారు. అందులో వివరాలిలాఉన్నాయి. సదరు నివేదిక లోకాయుక్తయొక్క కార్యకలాపాలు, విజయాలు మరియు ఏడాది పొడవునా ఎదుర్కొన్న సవాళ యొక్క లోతైన అవలోకనాన్ని తెలియజేస్తుంది. పౌరుల ఫిర్యాదులను పరిష్కరించడం మరియు ప్రభుత్వ ఉద్యోగులపై అవినీతి ఆరోపణలను విచారించడం వంటి >>2

# సాగుకు మరింత చేయూత

- యాంత్రీకరణకు ప్రాధాన్యం
- 40 శాతం రాయితీపై యంత్రపరికరాలు
- పంటకోత, నూర్పిళ్లలో ఆధునిక విధానాలు అవలంబించాలి: సిఎం జగన్



**విజయవాడ, ఫిబ్రవరి19,ప్రభాతవార్తప్రతినిధి:** వ్యవసాయరంగంలో యాంత్రీకరణను ప్రోత్సహించే దిశలో ప్రభుత్వం చర్యలు తీసుకోందని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి పునరుద్ఘాటించారు.వీటి వలన రైతులకు మంచి జరుగుతుందన్నారు. వ్యవసాయరంగంలో యాంత్రీకరణ వలనకలిగే ప్రయోజనాల గురించి రైతులకు సిఎం జగన్ లేఖా రూప సందేశాలనుపంపించారు. ఇప్పటికే మన ప్రభుత్వం రైతులకు వ్యవసాయ పనిముట్లను అందించింది. వ్యవసాయ రంగంలో రైతులకు అవసరమైన చేయూతను రైతులకు ప్రభుత్వం అందిస్తోందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారురైతు భరోసా కేంద్రాలు,అనుసంధాన బహళ ప్రయోజనాల ద్వారా యాంత్రీకరణకు చేయూతగా నిలుస్తామన్నారు. సహకారరంగం ద్వారా యంత్ర పరికరాలు అందిస్తామన్నారు. ఇవన్ని కూడా రాబోయే రోజుల్లో ఆర్బీకె కేంద్రాలను విప్లవాత్మకంగా రైతులకు ఇంకా దగ్గరగా,ఇంకా ఎక్కువగా ఉపయోగపడే విధంగా తీసుకుని వచ్చే ప్రక్రియలో భాగంగా అడుగులు ముందుకు వేస్తున్నామన్నారు. రైతుభరోసా కేంద్రాలు,బహుళార్ధక కేంద్రాలకు సంబంధించి, వ్యవసాయంలో సాగు అవసరాలు, పంటకోత, నూర్పిడి తదితర అంశాలకు సంబంధించి సిఎం జగన్ అధికారులకు కొన్ని మౌలికాదేశాలు జారీచేసారు.

తాజాగా అమలులోకి తీసుకుని వచ్చిన రైతుభరోసా ఛానల్, స్మార్ట్‌టీవి వ్యవస్థ, రబీ, ఖరీఫ్‌లకు సంబంధించి ప్రభుత్వం తాజాగా చేపట్టిన కార్యక్రమాలకు సంబంధించి అధికారులకు సిఎం జగన్ కొన్ని మార్గదర్శకాలు జారీ చేసారు.మనం చేపడుతున్న ప్రతి కార్యక్రమం కార్యచరణలో ప్రయోజనకరమైన ఫలితాలు సాధించాలన్నారు. అందువలన క్షేత్రస్థాయి నుంచి ఆయా కార్యక్రమాల అమలుపై పర్యవేక్షణ ఉండాలన్నారు. వ్యవసాయ సహాయకులు, విస్తరణాధికారులు. వ్యవసాయాధికారులు ఈ అంశంపై పూర్తి దృష్టిని కేంద్రీకరించాలన్నారు.ఆయా జిల్లాల కలెక్టర్లు, వ్యవసాయాధికారులు ఎప్పటికప్పుడు ఇందుకు సంబంధించి అప్డేట్ సమాచారాన్ని కలిగి ఉండాలన్నారు.రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో ముఖ్యమైన వ్యవసాయాన్ని ప్రోత్సహించే దిశలో రైతులకు దేశ చరిత్రలో ఎన్నడులేని రీతిలో అనేక ప్రోత్సహకాలను, పథకాలను, సదుపాయాలను అందుబాటులోకి తీసుకుని వస్తున్నట్లు స్పష్టం చేసారు. వ్యవసాయాన్ని రైతులకు అత్యంత లాభసాటి మార్చాల న్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. వ్యవసాయ ఉత్పత్తిదారుల సంఘాలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు 40శాతం రాయితీలపై వ్యవ సాయ పరికరాలను పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందిదన్నారు. వ్యవసాయ పనిముట్ల విలువలో 10శాతం నిధులను ఆయా సహకార సంఘాలు సమకూర్చుకుంటే, బ్యాంకులు 50శాతం రుణాన్ని అందజేస్తాయన్నారు. మిగిలిన 40శాతం రాయితీని ప్రభుత్వం ఇస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్ సహకార బ్యాంకు ఆర్థికసహకారంతో ఈ >>2

## డేటా నమోదుకాని లక్షపైగా వలంటీర్లు
రూ. 617 కోట్ల అవినీతి : నాదెండ్ల
6లో

## విచారణకు రాని వైఎస్సార్సీ రెబల్ ఎమ్మెల్యేలు
ఇక స్పీకర్‌దే తుది నిర్ణయం
2లో

## కౌలు రైతులకు వ్యవసాయ రుణాలిస్తాం
రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన
2లో


చదువులకు మరింత ఊతమిస్తూ..



వైఎస్సార్ కళ్యాణమస్తు
వైఎస్సార్ షాదీ తోఫా

అక్టోబర్ - డిసెంబర్ 2023 త్రైమాసికంలో వివాహం చేసుకున్న అర్హులైన 10,132 జంటలకు "వైఎస్సార్ కళ్యాణమస్తు", "వైఎస్సార్ షాదీ తోఫా" క్రింద రూ. 78.53 కోట్ల ఆర్థిక సాయాన్ని నేడే సీఎం క్యాంపు కార్యాలయంలో బటన్ నొక్కి వధువుల తల్లుల ఖాతాల్లో జమ చేయనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..

మన విద్యార్థులు పెద్ద చదువులు చదవాలన్న తపనతో..

- వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీతోఫా లకు పదవ తరగతి ఉత్తీర్ణత, వధువుకు కనీస వయోపరిమితి 18 ఏళ్లుగా, వరునికి 21 ఏళ్లుగా నిర్దేశించిన జగనన్న ప్రభుత్వం.. చిన్నారులు పదో తరగతికి వచ్చేసరికి వారికి 15 ఏళ్ల వయసు వస్తుంది. మన ప్రభుత్వం 1వ తరగతి నుండి ఇంటర్ వరకు ఇప్పటికే ఏటా అందిస్తున్న రూ.15 వేల "జగనన్న అమ్మఒడి" ప్రోత్సాహకంగా మారి వారికి 17 ఏళ్ల వయస్సు వచ్చేసరికి ఇంటర్ పూర్తి చేసేలా దోహదపడుతుంది..
- కళ్యాణమస్తు, షాదీ తోఫాలలో వధువుకు 18 ఏళ్లు, వరునికి 21 ఏళ్ల వయో పరిమితి ఉండటం, మన ప్రభుత్వం జగనన్న విద్యా దీవెన ద్వారా పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్, జగనన్న వసతి దీవెన ద్వారా ఏటా రూ. 20,000 వరకు ఆర్థిక సాయం ఎలాగూ అందిస్తుండటంతో పాటు కళ్యాణమస్తు, షాదీతోఫా ప్రోత్సాహకాలు కూడా ఉండటంతో వారు గ్రాడ్యుయేషన్‌లో చేరి పూర్తి చేస్తారన్న సదుద్దేశ్యంతో పాటు బాల్య వివాహాలకు కూడా అడ్డుకట్ట వేయడం జరుగుతుందన్న తపన, తాపత్రయంతో పనిచేస్తున్న జగనన్న ప్రభుత్వం..

పేద తల్లిదండ్రులు తమ పిల్లలను చదివించి, వారి వివాహాన్ని గౌరవ ప్రదంగా జరిపించే తమ సామాజిక బాధ్యత నిర్వర్తించేందుకు అండగా నిలుస్తూ.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగులు, భవన నిర్మాణ కార్మికుల కుటుంబాల్లోని ఆడపిల్లలకు "వైఎస్సార్ కళ్యాణమస్తు" ద్వారా, మైనార్టీ వర్గాల ఆడపిల్లలకు "వైఎస్సార్ షాదీ తోఫా" ద్వారా ఆర్థిక సాయం అందిస్తున్న జగనన్న ప్రభుత్వం..

| వివాహం జరిగిన త్రైమాసికం | జమ చేసిన తేదీ | లబ్ధిదారులు | అందించిన మొత్తం (రూ. కోట్లలో) |
| --- | --- | --- | --- |
| అక్టోబర్ - డిసెంబర్, 2022 | 10-02-2023 | 4,536 | 38.18 |
| జనవరి - మార్చి, 2023 | 05-05-2023 | 12,132 | 87.32 |
| ఏప్రిల్ - జూన్, 2023 | 09-08-2023 | 18,883 | 141.60 |
| జూలై - సెప్టెంబర్, 2023 | 23-11-2023 | 10,511 | 81.64 |
| అక్టోబర్ - డిసెంబర్, 2023 | 20-02-2024 | 10,132 | 78.53 |
| మొత్తం | | 56,194 | 427.27 |

తేడా గమనించండి..!

| క్రమ సంఖ్య | కేటగిరీ | గత ప్రభుత్వంలో (రూ.లలో) | జగనన్న ప్రభుత్వం అందిస్తున్న సాయం (రూ. లలో) |
| --- | --- | --- | --- |
| 1 | ఎస్సీ | 40,000 | 1,00,000 |
| 2 | ఎస్సీ (కులాంతర వివాహం) | 75,000 | 1,20,000 |
| 3 | ఎస్టీ | 50,000 | 1,00,000 |
| 4 | ఎస్టీ (కులాంతర వివాహం) | 75,000 | 1,20,000 |
| 5 | బీసీ | 35,000 | 50,000 |
| 6 | బీసీ(కులాంతర వివాహం) | 50,000 | 75,000 |
| 7 | మైనార్టీలు, దూదేకుల, నూర్ బాషా | 50,000 | 1,00,000 |
| 8 | విభిన్న ప్రతిభావంతులు | 1,00,000 | 1,50,000 |
| 9 | భవన, ఇతర నిర్మాణ కార్మికులు | 20,000 | 40,000 |

గత పాలనలో 17,709 మంది అర్హులకు రూ. 68.68 కోట్ల లబ్ధి ఇవ్వకుండా వదిలేసిన వైనం..

మరి జగనన్న ప్రభుత్వం వివిధ కేటగిరీలలో ఆర్థిక సాయాన్ని దాదాపు రెండింతలు పెంచి అందిస్తోంది..

జగనన్నకు చెబుదాం 1902 టోల్ ఫ్రీ నంబర్

పూర్తి వివరాలు నవశకం బెనిఫిషియరీ మేనేజ్‌మెంట్ పోర్టల్ https//gsws-nbm.ap.gov.in వెబ్ సైట్ లో పొందవచ్చు..

వైఎస్సార్ కళ్యాణమస్తు / వైఎస్సార్ షాదీ తోఫా..

ఈ పథకం ప్రారంభించినప్పటి నుండి ఏ త్రైమాసికంలో వివాహం జరిగిందో ఆ త్రైమాసికం పూర్తయిన వెంటనే చెల్లిస్తూ, ప్రస్తుతం అందిస్తున్న సాయంతో కలిపి ఇప్పటి వరకు 56,194 మంది లబ్ధిదారుల ఖాతాల్లో రూ. 427.27 కోట్లు జమ చేసిన జగనన్న ప్రభుత్వం..

శ్రీ. మేరుగు నాగార్జున, సాంఘిక సంక్షేమ శాఖామాత్యులు

గమనిక : రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి "వైఎస్సార్ కళ్యాణమస్తు", "వైఎస్సార్ షాదీ తోఫా" ఆర్థిక సాయాన్ని 20 ఫిబ్రవరి, 2024 నాడు ఉదయం 10 గంటలకు సీఎం క్యాంపు కార్యాలయం నుండి బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తారు. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ న్యూస్ ఛానళ్లలో లైవ్ లో వీక్షించవచ్చు...
జారీ చేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



సోమవారం యుపిలోని సంబాల్‌లో కల్కిధామ్ ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ప్రధాని మోడీ

# కౌలు రైతులకు వ్యవసాయ రుణాలిస్తాం



విజయవాడ,ఫిబ్రవరి19,ప్రభాతవార్తప్రతినిధి: రాష్ట్రంలోని కౌలు రైతులకు పెద్దఎత్తున రుణాలను ఇచ్చి ఆదుకోవాలనేది సిఎం జగన్ ప్రభుత్వ లక్ష్యమని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి వెల్లడించారు. ఈ విషయంలో బ్యాంకర్లు సహకరించాలని విజ్ఞప్తి చేసారు.రాష్ట్రంలో 2023-24 ఆర్థిక సంవత్సరంలో వార్షిక రుణ ప్రణాళిక అమలులో 108శాతం లక్ష్యాన్ని సాధించడం ఎంతో అభినందనీయమన్నారు.రాష్ట్ర సచివాలయంలో ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి అధ్యక్షతన 226వ రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశం జరిగింది. బుగ్గన సమావేశంలో మాట్లాడుతూ 2023-24 వార్షిక రుణ ప్రణాళిక కింద రాష్ట్రంలోని వివిధ బ్యాంకుల ద్వారా 4లక్షల 43వేల కోట్ల రుణాలను అందించాలని నిర్ణయించగా డిసెంబరు నెలాఖరు నాటికి 4లక్షల 77వేల 234 కోట్ల రుణాలను అందించి 108శాతం లక్ష్యాలను సాధించామన్నారు,దీనిలో ప్రాధాన్యతారంగానికి రూ.2.88లక్షలు, వ్యవసాయ రుణాలకు కేటాయించినట్లు తెలి పారు. ప్రధానంగా గత సమావేశం కార్యచరణ ప్రణాళిక అమలు నివేదికను, డిసెంబరు 2023 బ్యాంకింగ్‌కు ఇండికేటర్స్ 2023-24 వార్షిక ఋణ ప్రణాళిక సాధించిన ప్రగతి,రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల ప్రాయోజిత పథకాలు,ఫైనాన్షియల్ ఇన్క్యూజన్, డిజిటల్ జిల్లాలు, కేంద్ర ప్రభుత్వాలు. ఆర్బీఐ ఆన్ గోయింగ్ ప్రచార కార్యక్రమాలు తదితరంశాలపై చర్చించామన్నారు. పాడి పరిశ్రమాభివృద్దికి కూడా అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందన్నారు.రాష్ట్రంలో కోళ్ళ పెంపకం,మత్స్య,పరిశ్రమ రంగాలు అభివృద్ధికి ఎక్కువ అవకాశాలు ఉన్నాయన్నారు.. ఈ రెండురంగాల్లోని రైతులకు అన్నివిధాలుగా తగినరుణ సహాయం అందించి ప్రోత్సహిం చేందుకు బ్యాంకులు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ జనరల్ మేనేజర్ రాజీవ్ మిశ్రా, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్ రావత్,రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా ఏపీ ఇన్‌చార్జ్ రాజేష్ కె మహానా, నాబార్డు సీజీఎం ఎంఆర్ గోపాల్,యుబిఐ జీఎం, ఎస్ఎల్బీసీ కన్వీనర్ ఎం.రవీంద్రబాబు, జీఎం గుణనాధ్ గమి,ఆర్థిక శాఖ కార్యదర్శి కెవి సత్యనారాయణ, చేనేత జౌళిశాఖ ముఖ్య కార్యదర్శి సునీత, వివిధ బ్యాంకుల రాష్ట్రస్థాయి సమన్వయకర్తలు పాల్గొన్నారు.

# సాగుకు మరింత చేయూత

>> వెసులుబాటు కల్పించామన్నారు. ఈ సదుపాయానికి సంబంధించిన మార్గదర్శకాలను రైతులకు వివరించే బాధ్యతలను క్షేత్రస్థాయి నుంచి అధికారులు బాధ్యతగా స్వీకరించాలన్నారు. రైతులకు యాంత్రీకరణకు సంబంధించి రైతులకు వ్యవసాయ పరికరాల కోసం కనిష్ఠంగా రూ.12 లక్షల నుంచి రూ.15లక్షలు,గరిష్టంగా రూ.1.20 కోట్ల నుంచి రూ.1.30కోట్లను అప్పొలో రుణంగా మంజూరు చేస్తారు. గ్రూపులకు పరికరాలను సరఫరా చేసిన తరువాతనే,ఉత్పత్తిదారులకు రాయితీ మొత్తాలను ప్రభుత్వం జమచేస్తుంది. తొలిదశలో భాగంగా ఈ ఏడాది ఒక గ్రామంలో ఒక సంఘానికి మాత్రమే రాయితీపై రుణం అందించిన నేపథ్యంలో ఈ విధానాన్ని మరిన్ని సహకార సంఘాలకు విస్తరింపచేయాలన్నారు. యంత్రిక పరికరాలను రాయితీపై పొందిన సంఘాలు,కస్టమ్ హైరింగ్ సెంటరును ఏర్పాటు చేసుకుని అక్కడి ఇతర రైతులకు ఆ పరికరాలను అద్దెకు ఇవ్వటంతో వచ్చు. ఉద్యాన పంటలను సాగు చేసే రైతుల ఉత్పత్తులకు కనీస గిట్టుబాటు ధరలేక ఇబ్బంది పడే పరిస్థితి ఉండకూడదని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అన్నారు. అరటి, చీనీ, టమోటా, ఉల్లి, నిమ్మ, పసుపు,మిర్చి తదితర పంటలకు మార్కెట్ లేక,కనీస గిట్టుబాటు ధరలు లభించక ఆందోళన చెందుతున్నారన్నారు.పంటలు అమ్ముకునేందుకు ఏ రైతు ఇబ్బంది పడకూడదన్నారు.ఆయా పంటల విషయంలో ఫుడ్ ప్రాసెసింగ్‌ను ప్రోత్సహించాలన్నారు. పంటల అమ్మకాల కోసం రైతులు రోడ్డు ఎక్కే పరిస్థితి రావొద్దన్నారు. మళ్లీ అలాంటి పరిస్థితులు ఎక్కడా కన్పించబోదన్నారు. రైతు ప్రయోజనాలు కాపాడాలంటే ఏ పంట,ఎంత వరకు కొనుగోలు చేయాలి,ఎంత ఫుడ్ ప్రాసెసింగ్ తరలించాలన్న దానిపై అధికారులు దృష్టిపెట్టాల న్నారు. ఈ సీజన్‌లో మళ్లీ అలాంటి పరిస్థితులు రాకుండా అధికారులు తగిన జాగ్రత్తలు చేపట్టాల న్నారు. దీని కోసం ఖర్చు ఎంతైనా పర్వాలేద న్నారు. సమస్యకు శాశ్వత పరిష్కారం కావాల న్నారు. రైతులు పండించే పంటలకు గిట్టుబాటు రావడంతో పాటు,వాటి మార్కెటింగ్‌లో ప్రభుత్వం మానవతా దృక్పథంతో వ్యవహరిస్తోందని ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి స్పష్టం చేశారు. అవసరమైతే పంటలకు స్థిరీకరణ నిధి ఉపయోగిస్తా మన్నారు.ఈ ఏడాది దాదాపు రూ.మూడు వేల కోట్ల వ్యయం చేసినట్లు వివరించారు.రైతుల కష్టాలను తీర్చడానికి వ్యవస్థీకృతంగా సిద్ధం కావాల న్నారు. ఫుడ్ ప్రాసెసింగ్‌తో పాటుగా,మిల్లెట్ ప్రాసెసింగ్‌పైన దృష్టి పెట్టాలన్నారు.వ్యవసాయంలో సేంద్రియ విధానాలను ప్రోత్సహిస్తున్న,ఆధునీకంగా వచ్చిన యంత్రాలను వినియోగిస్తామన్నారు. ఇప్పటికే విడతలవారిగా రైతులకు వ్యవసాయ పనిముట్లను అందించామన్నారు,యంత్రాలను రైతు భరోసా కేంద్రాల ద్వారా అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు. పనిముట్ల కోసం సహకార



స్టీరింగ్ కమిటీ సమావేశంలో ప్రసంగిస్తున్న శ్రీలక్ష్మీ

# అంబేద్కర్ స్మృతివనం ప్రాజెక్టు పనులు పూర్తి చేయాలి : శ్రీలక్ష్మి

విజయవాడ(గన్నవరం), ఫిబ్రవరి 19, ప్రభాతవార్త : విజయవాడలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అంబేద్కర్ స్మృతి వనం ప్రాజెక్టు మిగిలిన చిన్నచిన్న పనులు సత్వరమే పూర్తి చేయటంతో పాటు పర్యాటకులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించాలని రాష్ట్రపురపాలక, పట్టణాభివృద్ధిశాఖ ప్రత్యేక కార్యదర్శి వై.శ్రీలక్ష్మీ అధికారులనుఆదేశించారు. స్థానిక పిడబ్ల్యుడి గ్రౌండ్‌లో డాక్టర్ అంబేద్కర్ స్మృతి వనం కార్యలయంలో సోమవారం శ్రీలక్ష్మీ ఆధ్వర్యంలో స్టీరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశం గర్వించతగ్గ రీతిలో విజయవాడ నగరం నడిబొడ్డున 125 అడుగుల అంబేద్కర్ సామాజిక న్యాయ మహాశిల్పం కాంస్య విగ్రహం స్మృతివనం ప్రభుత్వం ఏర్పాటు చేసింద న్నారు. ఆ మహనీయుని విగ్రహాన్ని చూసేం దుకు దేశవ్యాప్తంగా ప్రతిరోజూ వేలాదిమంది పర్యాటకులు తరలివస్తున్నారని తెలిపారు. పర్యాటకులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించామని చెప్పారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి పర్యాటకులకు ఏవిధమైన లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారని, ఈమేరకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ప్రాజెక్టు అధికారులను ఆదేశించారు. పర్యాటకులకు ఫుడ్‌కోర్టు అందుబాటులో ఉండేలా చూడాలని, పచ్చదనం పెంపొందించాలన్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు కలుగకుండా తగు చర్యలు తీసుకో వాలని



సోమవారం ప్రతాప్‌ఘర్ జిల్లాలో భారత్ జోడో న్యాయ్ యాత్రలో పాల్గొన్న రాహుల్ గాంధీ

# ప్రపంచస్థాయి రికార్డు సాధించిన నాలుగు నెలల పాప



విజయవాడ,ఫిబ్రవరి19,ప్రభాతవార్తప్రతినిధి: తల్లిదండ్రులనే సరిగ్గా గుర్తించలేని వయస్సులో 120 చిత్రాలను గుర్తించడం ద్వారా నాలుగునెలల పాప ప్రపంచస్థాయి గుర్తింపును పొందింది. కృష్ణా జిల్లాకు చెందిన కైవల్య (నాలుగునెలలు) పసికూన 120 రకాల చిత్రాలను గుర్తుపడుతుంది.ఇది విచిత్రంగా అన్పించినానిజమే. ఏఫోటోనైనా చూపించి ఇందులో ఫలానా పక్షి, కూరగాయలు, జంతువులు ఏమిటంటే చేయి చూపించి,బోసి నవ్వులు నవ్వుతుంది.చిన్న వయస్సు నుంచే పిల్లలకు కనుచూపు మంచిగా ఉండాలంటే వారిచేత అన్ని వస్తువులు గుర్తుపట్టింప చేయాలని కైవల్య తల్లి హిమకు తెలిసిన వారు సలహా ఇచ్చారు. ఆయా ఛాయా చిత్రాలను చూపించి గుర్తుపట్టించే ప్రయత్నం చేసింది. క్రమంగా కైవల్య వాటిని గుర్తుపట్టడం ప్రారంభించింది. అలా 120 చిత్రాలను, ఛాయా చిత్రాలను చూపించడం ప్రారంభించింది. కైవల్య చాలా చురుగ్గా వాటిని గుర్తించ సాగింది.దాంతో హిమ ఈ విషయాన్ని మిత్రులకు చెప్పగా వరల్డ్ రికార్డు బుక్ సంస్థలకు పంపాలని నిర్ణయించుకుంది. ఒక సంస్థకు ఈ విషయాన్ని వివరించి రాసి పంపిస్తే, వాళ్లు కనీసం స్పందించలేదు.మరో సంస్థ వచ్చి పరిశీలించడం కష్టమని తెలిపింది.నోబుల్ వరల్డ్ రికార్డు బుక్ సంస్థ అతి తక్కువ నిడివిలో సూక్ష్మచిత్రం తీసి పంపాలని సూచనచేసింది. కైవల్య తల్లి అలానే చేసింది,వారు చిత్రాన్ని చూసి ఆశ్చర్యం వ్యక్తం చేసారు.ఆమెకు ప్రపంచ రికార్డు బుక్‌లో స్థానం లభించే విధంగా ప్రత్యేక ప్రశంసా పత్రాన్ని పంపించారు.ఈ పాపను చూసి ఇతర తల్లిదండ్రులు స్ఫూర్తి చెందాలనే భావనతో ఈ ప్రత్యేక ప్రశంసాపత్రాన్ని,ఆ విషయానికి తమ సంస్థ ప్రచురించే ప్రపంచ రికార్డుల బుక్‌లో చోటు కల్పిస్తామని వెల్లడించింది.నోబుల్ వరల్డ్ రికార్డు బుక్ సంస్థ పాపకు ఒక పతకాన్ని, ప్రత్యేక ప్రశంసా పత్రాన్ని ఇతరత్రా పంపించింది.

## శివబాలకృష్ణ గోల్‌మాల్ వ్యవహారంలో
# ముగ్గురు బినామీల విచారణ పూర్తి
## తదుపరి విచారణ ఐఎఎస్ అధికారి అరవింద్?

హైదరాబాద్, ఫిబ్రవరి19, ప్రభాతవార్త: ఆదాయానికి మించి ఆస్తులు కలిగిన కేసులో అరెస్టయిన హెచ్‌ఎండిఎ మాజీఅధికారి శివబాలకృష్ణ ఎపిసోడ్‌లో అతని బినా మీలుగా వున్న ముగ్గురి విచారణను ఎసిపి పూర్తిచేసింది. శివబాలకృష్ణకు బినామీలుగా వ్యవహరించిన అతని మేనల్లుడు భరత్‌తో పాటు సన్నిహితులు సత్యనారాయణ, భరణిలకు ఎసిబి అధికారులు వారం రోజుల క్రితం నోటీసులు జారీ చేయడం తెలిసిందే. శివబాలకృష్ణ గోల్‌మాల్ వ్యవహారంలో వెలుగుచూసిన 250 కోట్ల రూపాయలకు పైగా అక్రమాస్తుల కేసులో బినామీల పాత్ర కీలకంగా వుండడం తెలిసిందే. శివబాలకృష్ణ అక్రమాస్తుల్లో ఎక్కువభాగం కుటుంబసభ్యులు, సన్నిహితులైన బినామీలపేరిట వుండడం విదితమే. ఈ నేపథ్యంలో ఎసిబి అధికారులు మొదటి దఫాగా ముగ్గురిని సుధీర్ఘంగా విచారించారు. శివబాలకృష్ణకుజనగాం, యాదాద్రిలో వంద ఎకరాలకు పైగా విలువైన భూములను శివబాలకృష్ణ ఖరీదు చేసినట్లు ఎసిబి తేల్చింది. కాగా శివబాలకృష్ణ వ్యవహారంలో అతని బినామీ ఆస్తులను ఇతరులకు విక్రయించడం లేదా బదలాయించడానికి సంబంధించిన ఎలాంటి లావాదేవీలు సాగకుండా చూసేందుకు ఎసిబి అధికారులు రిజిస్ట్రేషన్ శాఖతో పాటు యాదాద్రి, జనగాం, కలెక్టర్లకు లేఖలు కూడా రాశారు. ఇక శివబాలకృష్ణ గోల్‌మాల్ వ్యవహారంలో రెండవ దఫాగా హెచ్‌ఎండిఎ అప్పటి కమిషనర్ అరవింద్ కుమార్‌ను ఎసిబి అధికారులు విచారించనున్నారని తెలిసింది. సిఆర్‌పిసి 161 కింద నోటీసులు జారీచేసి విచారణ చేయనున్నట్లు సమాచారం.

### వారం - వర్జ్యం

తేది:20-02-2024, మంగళవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మాఘ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, శుక్లపక్షం
ఏకాదశి ఉ.9.56, ఆరుద్ర మ.12.12
వ.రా.1.14-2.59, దు.ఉ.9.00-9.46
2) రా.10.57-11.43, శతభిష కార్తె
శుభసమయం ఉ.7.30-8.15
రాహుకాలం-మ.3.00-4.30 వరకు

# విచారణకు రాని వైఎస్సార్సీ రెబల్ ఎమ్మెల్యేలు

విజయవాడ,ఫిబ్రవరి19,ప్రభాతవార్తప్రతినిధి: వైఎస్సార్సీ రెబల్ ఎంఎల్‌ఏలపై ఇక చర్య తీసుకునే నిర్ణయం అసెంబ్లీ స్పీకరు తమ్మినేని సీతారామ్‌దే. పార్టీ నిర్ణయానికి వ్యతిరేకంగా వ్యవహరించిన రెబల్ ఎంఎల్‌ఏలు ఆనం రామనారాయణరెడ్డి,ఉండవల్లి శ్రీదేవి,కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి,ఆనం భాస్కరరెడ్డిలపై ప్రభుత్వవిప్ ప్రసాదరాజు స్పీకరుకు ఫిర్యాదు చేసారు.ఈ విషయంపై వారిని పలు మార్లు విచారణకు స్పీకరు తమ్మినేని సీతారామ్ ఆదేశించారు, వారు తగినరీతిలో స్పందించకపోవడంతో తుది విచారణకు నేడు రావాలని ఆదేశించారు స్పీకరు తమ్మినేని. ఇక తుది విచారణ అని ఆయన రెబల్ ఎంఎల్‌ఏలను ఆదేశించారు.దాంతో ఆయనవారిపై తుదినిర్ణయం తీసుకుంటారన్నారు. ఇక శాసనమండలిలో వైఎస్సార్సీ ఎంఎల్సీలు రామచంద్రయ్య, వంశీకృష్ణలు మండలి చైర్మన్ మోషేన్ రాజు విచారాణకు రావాలని ఇచ్చిన ఆదేశాలకు స్పందించలేదు,దాంతో ఆయన కూడా వారిపై తుదినిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

# అక్రమాలపై లోకాయుక్త కొరడా

>> ప్రధాన విధులతో పాటు, అనధికార ఇసుక రీచ్లు, ఆక్రమణలు మరియు అక్రమ ఇసుక మైనింగ్ సహా రాష్ట్రాన్ని ప్రభావితం చేసే క్లిష్టమైన సమస్యలను లోకాయుక్త చురుకుగా పరిష్కరించింది. చట్టవ్యతిరేక కార్యకలాపాలను అరికట్టేందుకు ప్రభుత్వ భూములు నీటి వనరుల రక్షణకు ముందస్తు చర్యలు చేపట్టడం జరిగింది.

కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అనైతిక పద్ధతులను పరిష్కరించడంలో లోకాయుక్త క్రియాశీలక పాత్రను గమనించదగ్గ ఉదాహరణగా చెప్పుకోవచ్చు లోకాయుక్త యొక్క రికమండేషన్స్ ప్రయత్నాల ఫలితంగా స్పష్టమైన చట్టపరమైన సవరణలు జరిగి, విద్యుత్ ప్రమాణాల బాధితులకు చెల్లించబడింది. 2023 సంవత్సరం ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త ఒక ప్రత్యేకతగా నిలుస్తుంది. న్యాయం కోసం అప్రమత్తంగా ఉండటమే కాకుండా, గణనీయమైన ఆర్థిక పునరుద్ధరణకు కూడా, లోకాయుక్త జోక్యాలు దోహదపడి గణనీయమైన మొత్తాలను రికవరీ చేయించడం ద్వారా మొత్తం 41.13 కోట్ల రూపాయలను నేరుగా రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు జను చేయించి, ప్రభుత్వ ఖజానాకి ప్రయోజనం చేకూర్చడం జరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో పారదర్శకత, జవాబుదారీతనం మరియు నైతిక పాలన సూత్రాలను పటిష్టం చేస్తూ, ప్రజా అధికారులను వారి చర్యలకు జవాబుదారీగా ఉంచడం మరియు దుర్వినియోగమైన నిధులను పునరుద్ధరించేలా చేయడంలో లోకాయుక్త తన దృఢ నిబద్ధతకు ఉదాహరణగా నిలిచింది. ఆధునీకరణ దిశగా అడుగులు వేస్తూ, లోకాయుక్త 2023లో యాక్సెసిబిలిటీ, పారదర్శకత మరియు పబ్లిక్ ఎంగేజ్ మెంట్‌ను మెరుగుపరచడానికి కొత్త వెబ్‌సైట్‌ను ప్రారంభించింది. ఈ ప్లాట్ఫారమ్ పౌరులకు ఫిర్యాదులు చేయడానికి, సమాచారాన్ని యాక్సెస్ చేయడానికి మరియు లోకాయుక్త కార్యక్రమాల గురించి తెలియజేయడానికి వినియోగదారులకు స్నేహపూర్వక సంబంధాలకు ఉపకరిస్తుంది.

లోకాయుక్త సంస్థ 2023వ సంవత్సరంలో గణనీయమైన ఫిర్యాదులను ఎదుర్కొంది. మొత్తం 2,813 కేసులు లోకాయుక్త సంస్థ దృష్టికి వచ్చాయి. ఈ ఫిర్యాదులను పరిష్కరించడంలో లోకాయుక్త యొక్క పాత్ర గురించి ప్రజల్లో పెరుగుతున్న అవగాహనను ప్రతిబింబిస్తుంది. లోకాయుక్త కార్యాలయం యొక్క శ్రద్ధతో కూడిన ప్రయత్నాల ఫలితంగా 2023వ సంవత్సరంలో 3,026 ఫిర్యాదుల పరిష్కారానికి దారితీశాయి. వేగంగా మరియు సమర్థవంతమైన పరిష్కారానికి లోకాయుక్త సంస్థ తన నిబద్ధతను ప్రదర్శిస్తున్నది. లోకాయుక్త సంస్థ తన అంకితభావం కలిగిన సిబ్బందికి హృదయపూర్వక అభినందనలను తెలియజేస్తూ వారి అవిశ్రాంత కృషి సంస్థ యొక్క గొప్ప లక్ష్యాలను సాధించడంలో కీలక ప్రాత వహించాయని శ్లాఘించడమైనది. ఫిర్యాదులపై సానుకూలంగా స్పందించడం. ఫిర్యాదుల పరిష్కారానికి సహకరించడం మరియు అవినీతిని నిర్మూలించడం మరియు ఆంధ్రప్రదేశ్‌లలో సుపరిపాలనను పెంపొందించే లక్ష్యంలో భాగంగా లోకాయుక్త అధికారుల పాత్ర బాగా ఉందని ఆ పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

### వార్తాఫలం

**మేషం:** ఆంతరంగిక చర్చలు జరిగేచోట కొత్త వారికి ప్రవేశం కల్పించకండి. వాహన యోగం.

**వృషభం:** వ్యాపారస్తులు మెలకువతో వ్యవహరించడం మంచిది. ధనమును బాగా ఖర్చు చేస్తారు.

**మిథునం:** ధరఖాస్తులను పంపేటప్పుడు ఒకటికి రెండు మార్లు పరిశీలించుకోండి.

**కర్కాటకం:** దూరంగా ఉన్న ఆత్మీయులతో సంభాషణలు సాగిస్తారు. రుణాలు తీరుస్తారు.

**సింహం:** ఆశ్చర్యకరమైన సంఘటనలు చోటు చేసుకుంటాయి. విదేశీ వస్తువులు ఆకర్షిస్తాయి.

**కన్య:** పనులు నిదానంగా సాగినప్పటికీ చెప్పుకోదగిన ఒడిదుడుకులు ఏర్పడవు.

**తుల:** మీ పై వ్యతిరేక ప్రచారం చేస్తున్న వారితో ముఖాముఖి చర్చలు సాగిస్తారు. ధనలాభం.

**వృశ్చికం:** సహోద్యోగులు లేక ఆప్తులు అపార్థం చేసుకునే సూచనలున్నాయి. ధనలాభం.

**ధనుస్సు:** ఆర్థికపరిస్థితి ఆశాజనకంగా ఉంటుంది. కీలకమైన పత్రాలు చేతికందుతాయి.

**మకరం:** వృత్తి, ఉద్యోగ వ్యాపారాలలో మార్పులు గోచరిస్తున్నాయి. వస్తులాభం.

**కుంభం:** ఉన్నతాధికారుల మెప్పును పొందుతారు. జీవితభాగస్వామి సలహాలను పాటిస్తారు.

**మీనం:** మీరు ఆశించిన విధంగా పనులను చక్కబరచుకోగలుగుతారు. శుభకార్యాల ప్రస్తావన.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:19/02/24

DAY - SINGAM SERIES Dr No:227
1st Prize Rs.100000/- 234959
2nd Prize Rs.7000/- 90321
3rd Prize Rs.3500/-
08648 19661 21018 22215 46470
48822 51656 57499 60209 86111
4th Prize Rs.200/-
2393 3094 4360 5380 6001 6616 7432
8377 9301 9828
5th Prize Rs.100/-
1852 2402 3762 4203 5386 6004 6303
6505 6876 9777
6th Prize Rs.50/-
0153 1273 2444 3869 5317 6846 8140
0271 1361 2445 3916 5440 7087 8404
0343 1493 2678 3940 5528 7165 8420
0447 1525 2806 4228 5534 7182 8778
0578 1599 2950 4308 5600 7215 8813
0590 1613 3114 4343 5708 7317 9060
0598 1738 3180 4405 5750 7334 9210
0655 1854 3204 4407 6069 7502 9315
0822 1962 3369 4585 6097 7601 9553
0897 2193 3436 4608 6135 7607 9681
0945 2209 3531 4706 6379 7662
0970 2284 3562 4821 6424 7953
1068 2309 3620 4954 6538 7954
1142 2417 3662 5008 6544 7982
1253 2436 3819 5313 6603 8023

DAY - KUIL SERIES Dr No:227
1st Prize Rs.100000/- 947156
2nd Prize Rs.7000/- 30184
3rd Prize Rs.3500/-
06127 06988 14562 28656 29046
38481 49189 49702 52396 72754
4th Prize Rs.200/-
0044 0114 0402 0852 1754 2655 4069
4654 7338 7974
5th Prize Rs.100/-
1421 1517 2040 3189 4432 4727 5264
5973 7079 8992
6th Prize Rs.50/-
0035 1446 2668 3976 5369 6859 9029
0097 1543 2711 3992 5599 6947 9068
0128 1589 2787 4057 5714 7566 9121
0227 1878 2859 4111 5742 7712 9220
0244 1885 3111 4139 5960 7769 9238
0282 1931 3179 4237 6120 7887 9323
0413 1943 3208 4260 6325 7957 9327
0438 2007 3315 4366 6347 8163 9379
0628 2231 3349 4381 6391 8312 9382
0780 2268 3374 4561 6460 8392 9861
1164 2339 3404 4953 6488 8471
1190 2348 3633 5090 6494 8477
1281 2565 3850 5176 6526 8784
1393 2659 3872 5305 6607 8819
1396 2665 3971 5332 6685 9004

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:19/02/24

DAY - ROSA SERIES Dr No:227
1st Prize Rs.100000/- 324705
2nd Prize Rs.7000/- 64681
3rd Prize Rs.3500/-
01066 17254 23540 26471 35946
40656 45335 55601 67779 88706
4th Prize Rs.200/-
1170 1988 2512 2769 6653 7744 8097
8185 8263 9978
5th Prize Rs.100/-
0077 1706 3284 3834 5228 5435 5739
6985 7407 8607
6th Prize Rs.50/-
0022 1004 2866 4277 6179 7572 8844
0056 1036 3066 4347 6189 7824 8882
0105 1125 3072 4524 6257 7847 8962
0120 1264 3140 5001 6490 8038 8990
0193 1624 3181 5057 6755 8163 9082
0328 1702 3194 5220 6768 8232 9229
0375 1864 3462 5292 6776 8358 9398
0376 2002 3500 5318 6819 8406 9472
0414 2218 3620 5352 6955 8452 9511
0645 2293 3731 5392 7004 8587 9824
0737 2384 3922 5635 7043 8613
0903 2398 4028 5802 7063 8640
0941 2579 4076 5821 7093 8696
0952 2622 4085 5933 7379 8743
1002 2812 4268 6038 7421 8802

DAY - DEAR SERIES Dr No:227
1st Prize Rs.100000/- 155850
2nd Prize Rs.7000/- 04634
3rd Prize Rs.3500/-
14415 19512 27922 37776 57296
62642 66169 78737 78976 87012
4th Prize Rs.200/-
1598 3374 3947 4054 4387 5156 5836
6162 7070 7166
5th Prize Rs.100/-
0094 0097 0594 1035 1269 3049 3739
5794 8187 9558
6th Prize Rs.50/-
0029 1444 2969 4282 5706 7026 8641
0065 1477 3109 4296 5723 7158 8756
0096 1494 3164 4306 5980 7351 8952
0467 1615 3537 4766 6183 7396 9008
0675 1664 3607 4776 6230 7574 9129
0794 2112 3667 5036 6301 7841 9177
0890 2124 3698 5193 6311 7885 9260
1092 2168 3720 5271 6386 7900 9517
1154 2300 3770 5361 6506 7961 9566
1172 2306 3847 5479 6641 8039 9845
1300 2436 3864 5499 6701 8081
1362 2493 4056 5547 6718 8397
1375 2645 4075 5589 6793 8536
1393 2688 4087 5630 6862 8563
1415 2873 4108 5657 6967 8575

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:19/02/24

DAY - THANGAM SERIES Dr No:227
1st Prize Rs.100000/- 519160
2nd Prize Rs.7000/- 11334
3rd Prize Rs.3500/-
02575 03055 23849 30009 38495
54348 66926 79735 80444 85274
4th Prize Rs.200/-
0198 3213 3266 5470 5790 6765 7090
7815 9251 9472
5th Prize Rs.100/-
1447 1449 3066 3462 3622 4343 5362
8160 9105 9682
6th Prize Rs.50/-
0024 0860 2274 4284 5609 7185 8826
0129 0943 2536 4301 5724 7274 8881
0152 1045 2782 4311 5754 7305 8940
0202 1157 2884 4524 5784 7756 8991
0225 1286 2964 4601 5974 7853 9211
0245 1308 3016 4629 6119 7991 9474
0341 1328 3201 4649 6138 8008 9495
0357 1554 3331 5073 6395 8072 9554
0368 1582 3337 5114 6467 8260 9674
0465 1757 3345 5127 6695 8374 9988
0503 1893 3407 5285 6813 8411
0509 1914 3800 5289 6990 8449
0550 2151 3831 5407 7058 8459
0564 2176 3981 5442 7093 8703
0845 2209 4143 5564 7160 8706

DAY - VAIRAM SERIES Dr No:86
1st Prize Rs.50000/- 647466
2nd Prize Rs.7000/- 00508
3rd Prize Rs.3500/-
04370 28754 34232 34952 44417
67825 69716 84102 84365 87823
4th Prize Rs.200/-
0910 1123 1939 2218 3679 5286 6551
6690 7314 8586
5th Prize Rs.100/-
0186 0401 1008 2525 2735 4203 5024
5402 6703 9862
6th Prize Rs.50/-
0090 1129 3104 5457 6528 7772 9111
0205 1282 3629 5514 6542 7880 9119
0213 1483 3638 5539 6723 7939 9262
0267 1580 3698 5587 6851 7958 9271
0346 1629 3717 5667 6998 8096 9317
0388 1940 3770 5695 7076 8272 9726
0391 1981 3964 5731 7081 8422 9730
0554 2192 4046 5740 7142 8504 9824
0635 2241 4572 5913 7198 8623 9902
0639 2242 4630 5932 7392 8633 9913
0683 2355 4713 6115 7512 8734
0691 2431 4743 6181 7652 8845
0856 2462 4851 6277 7730 8872
0874 2747 5283 6378 7734 8886
1023 2825 5308 6512 7753 8909

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:19/02/24

DAY - NALLANERAM SERIES Dr No:227
1st Prize Rs.50000/- 833862
2nd Prize Rs.7000/- 39314
3rd Prize Rs.3500/-
00181 07309 16942 22007 23868
31570 51257 77598 82540 98259
4th Prize Rs.200/-
1170 2654 3115 3283 5160 5332 6191
8531 9874 9930
5th Prize Rs.100/-
2604 2996 4365 4844 6100 6425 6922
7738 7936 9766
6th Prize Rs.50/-
0013 1980 3110 4665 6255 7907 8921
0025 2042 3170 4784 6399 7935 9020
0187 2225 3443 4985 6574 8033 9068
0291 2245 3524 5012 6602 8145 9211
0433 2246 3580 5156 6614 8159 9255
0489 2309 3854 5227 6902 8331 9442
0558 2372 3901 5320 6992 8350 9475
0657 2445 4011 5377 7112 8368 9567
0693 2523 4226 5478 7172 8373 9666
0769 2620 4235 5605 7275 8392 9923
0974 2774 4238 5632 7385 8433
1402 2819 4248 5918 7473 8466
1450 2838 4270 5980 7482 8702
1536 2954 4378 5991 7801 8775
1836 3034 4565 6237 7895 8783

DAY - MANI SERIES Dr No:86
1st Prize Rs.50000/- 782938
2nd Prize Rs.7000/- 54574
3rd Prize Rs.3500/-
02617 02974 21038 33936 56558
57011 71533 81526 98510 99894
4th Prize Rs.200/-
0307 1356 1626 2529 2565 2730 5195
5624 8642 9347
5th Prize Rs.100/-
0356 1761 3124 3477 4771 5392 6829
7890 9158 9215
6th Prize Rs.50/-
0152 1628 2922 4059 5235 7520 8800
0493 2060 3107 4328 5310 7542 8888
0507 2098 3110 4335 5657 7621 8934
0592 2151 3147 4498 5688 7628 9123
0676 2164 3170 4502 5784 7657 9425
0740 2232 3246 4560 5823 7763 9467
0747 2371 3278 4742 6105 7800 9584
0796 2419 3415 4845 6125 7958 9684
0818 2559 3581 4916 6264 8062 9815
0986 2579 3657 4966 6363 8093 9858
1050 2626 3666 4988 6396 8155
1097 2632 3675 4991 6515 8192
1186 2725 3723 5032 6663 8376
1354 2787 3836 5084 7341 8495
1355 2873 3928 5155 7430 8504

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:19/02/24

DAY - KUMARAN SERIES Dr No:227
1st Prize Rs.50000/- 474808
2nd Prize Rs.7000/- 59263
3rd Prize Rs.3500/-
18184 33185 38208 54717 61608
64459 65799 75972 84711 96073
4th Prize Rs.200/-
2274 3392 3959 4756 4784 5139 5157
5290 6480 9732
5th Prize Rs.100/-
0049 1288 3631 4324 4665 5327 6561
6934 8877 9456
6th Prize Rs.50/-
0364 1804 2837 3911 6184 7836 8868
0396 1827 3022 4069 6237 7962 8894
0527 1871 3038 4434 6267 8135 8928
0531 1917 3066 4780 6479 8136 8988
0746 1947 3097 4791 6555 8195 9092
0837 2183 3160 4925 6589 8226 9190
0838 2275 3241 4982 6608 8306 9206
1018 2342 3297 5009 6942 8345 9291
1107 2361 3312 5242 6982 8349 9639
1146 2380 3387 5530 7103 8428 9843
1223 2477 3576 5656 7105 8453
1296 2570 3584 5990 7208 8471
1417 2631 3599 6017 7382 8676
1568 2666 3762 6121 7415 8735
1663 2702 3861 6181 7771 8861

DAY - VISHNU SERIES Dr No:227
1st Prize Rs.50000/- 158985
2nd Prize Rs.7000/- 45545
3rd Prize Rs.3500/-
30150 30467 42527 47482 54130
67790 82836 84153 93345 98923
4th Prize Rs.200/-
0263 1787 2443 2609 5804 7522 8747
9492 9769 9935
5th Prize Rs.100/-
0093 1319 1821 2938 3056 4816 7085
7286 7700 8742
6th Prize Rs.50/-
0020 1508 3046 4523 6432 7464 8847
0362 1510 3152 4642 6467 7519 9238
0452 1572 3206 4648 6562 7535 9402
0587 1721 3251 4714 6601 7862 9416
0916 1724 3399 5016 6697 7929 9593
0956 1891 3447 5093 6779 7990 9658
0974 2124 3500 5202 6859 8004 9725
1058 2140 3637 5382 6882 8011 9825
1084 2262 3790 5407 6913 8028 9915
1121 2392 3833 5608 7010 8092 9925
1241 2512 3975 5775 7068 8270
1292 2655 4085 5789 7070 8299
1293 2758 4298 5790 7197 8365
1317 2827 4321 5955 7203 8424
1422 2991 4348 6025 7260 8710

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:19/02/24

DAY - SWARNALAXMI SERIES Dr No:227
1st Prize Rs.50000/- 948265
2nd Prize Rs.7000/- 72181
3rd Prize Rs.3500/-
15311 15949 26211 37206 48967
59155 61490 72504 83516 94416
4th Prize Rs.200/-
0896 2615 4210 4732 4831 4907 5353
7131 8212 8411
5th Prize Rs.100/-
0780 1332 1535 3357 4553 6575 7523
8959 9161 9281
6th Prize Rs.50/-
0046 1705 3232 4306 5698 7389 9175
0358 1752 3372 4451 5752 7508 9231
0410 1962 3409 4504 5884 7571 9300
0422 2269 3443 4659 6067 7674 9525
0577 2307 3569 4737 6102 7731 9533
0587 2316 3651 5009 6114 7984 9550
0642 2395 3661 5064 6212 8103 9794
0652 2566 3696 5214 6347 8113 9849
0768 2658 3831 5263 6599 8392 9873
0916 2784 4005 5337 6700 8440 9956
1115 2976 4027 5407 6702 8576
1264 2981 4074 5421 6799 8845
1305 3038 4180 5438 6944 8887
1428 3180 4181 5482 7143 8937
1617 3221 4214 5643 7290 9001

DAY - LION SERIES Dr No:86
1st Prize Rs.50000/- 647274
2nd Prize Rs.7000/- 93769
3rd Prize Rs.3500/-
14311 25335 25750 36238 36966
47576 58387 69137 71840 82938
4th Prize Rs.200/-
1349 2460 3727 4321 5204 6361 7642
8347 9384 9995
5th Prize Rs.100/-
0341 1628 1811 2189 2393 4407 4461
6212 7429 9641
6th Prize Rs.50/-
0024 1250 2138 4261 5135 6702 8581
0117 1267 2281 4269 5200 6745 8640
0174 1465 2322 4274 5217 6752 8749
0210 1504 2398 4344 5435 6800 9035
0215 1514 2564 4452 5463 6803 9097
0233 1627 2575 4515 5798 6884 9160
0269 1684 2596 4684 5981 6987 9202
0329 1708 3130 4785 6062 7172 9952
0624 1758 3243 4813 6252 7547 9958
0737 1847 3325 4855 6265 7830 9973
0745 1902 3582 4871 6297 7877
0787 2052 3709 5050 6519 8153
0980 2073 3900 5073 6554 8162
1064 2083 4035 5108 6562 8215
1076 2107 4212 5120 6664 8259

# ప్రజల్లోకి వెళ్లి చంద్రబాబు ధైర్యంగా ఓటు అడగగలరా!

## ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి

**విజయవాడ.ఫిబ్రవరి19,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజల్లోకి వెళ్లి తాను చేసిన మంచిని తెలిపి ఓటు వేయమని అడిగే దమ్ము చంద్రబాబుకు ఉందా? అని వైకాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి వ్యాఖ్యానించారు. అధికారంలోకి ఇక రాలేననే భయంతో ఆయన ప్రభుత్వంపైన, సీఎం జగన్‌పైన సవాళ్ళు చేస్తున్నారన్నారు. సోమవారం వైకాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రజల కోసం ఏం చేసారని చంద్రబాబు ఓటు అడుగుతారని ప్రశ్నించారు. తాము 57నెలలుగా అందించిన సంక్షేమ పథకాలు చూసి ఓటు వేయమని సీఎం జగన్ అడుగుతున్నారు. తాను మంచి చేయలేదన్పిస్తే నిర్ణయం ప్రజలకే వదిలేస్తున్నానని సీఎం జగన్ చెబుతున్నారన్నారు. సీఎం జగన్‌ను తిట్టడం తప్పిస్తే చంద్రబాబు ఏదైనా మాట్లాడుతున్నారా ? అని ప్రశ్నించారు. తన పాలనలో ఇది చేసానని చెప్పుకోలేని దుస్థితిలో చంద్రబాబు ఉన్నాడన్నారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను తాము అమలు చేసామన్నారు. చంద్రబాబు పాలన



చెత్తపాలన అని పవన్ కళ్యాణ్ స్వయంగా అన్నారు. మద్యం విషయంలో దశలవారిగా చేస్తున్నామన్నారు. చంద్రబాబు సవాల్‌కి మేము సిద్ధమే అన్నారు. మా తరపున ఎవరో ఒకరు చర్చకు వస్తారు, అంతకంటే ముందు పాలనలో ప్రజలకు ఏం మేలు చేసారో చెప్పాలన్నారు. జగన్ పాలనలో చెప్పి, చేయనవి ఎంటో చంద్రబాబు చెప్పాలి. కౌంట్‌డౌన్ మొదలైంది. ఇంకో 50 రోజుల్లో ప్రజలు నిర్ణయిస్తారన్నారు. సీఎం జగన్ సంస్కారాన్ని చూసి చంద్రబాబు, నారాలోకేష్‌లు చాలా నేర్చుకోవాలన్నారు. జగన్ తన ప్రసంగాలల్లో రాజకీయపరిధి విమర్శలు చేస్తున్నారన్నారు. చంద్రబాబు, లోకేష్ మీటింగ్‌ల్లో సీఎం జగన్ పట్ల వాళ్ళు ఎంతదారుణంగా మాట్లాడుతున్నారన్నారు. చంద్రబాబుకు సవాల్‌చేసే అర్హత లేదన్నారు.

**చంద్రబాబు సవాల్‌పై చర్చకు మేము రేడీ:** ముఖ్యమంత్రి జగన్‌ను చర్చకు రావాలని ఏ అర్హత ఉందో ముందు చెప్పాలని మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య(నాని) ప్రశ్నించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ 14 ఏళ్ళు రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేసి ఒక్కటంటే ఒక్క మంచి పనిచేయని చంద్రబాబుకు, ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలన్నింటిని అమలు చేసిన సీఎం జగన్‌కు సవాల్ విసరడమంటే ఆశ్చర్యమేస్తోందన్నారు. ఆయనతో తాను చర్చకు సిద్ధమన్నారు. ఎక్కడికి రమ్మంటే అక్కడికి వస్తానన్నారు. విజయవాడ ఎంపీ కేశినేని నానిసైతం మీడియా సమావేశంలో సీఎంజగన్ పేరు ఉచ్చరించే అర్హతలేద న్నారు. తాను చంద్రబాబుతో చర్చకు సిద్ధమన్నారు.

## డీఎస్సీ నోటిఫికేషన్ దాఖలైన పిటిషన్‌పై హైకోర్టు విచారణ

**విజయవాడ,ఫిబ్రవరి19,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన డీఎస్సీ నోటి ఫికేషన్ దాఖలైన పిటిషన్‌పై ఏపీ హైకోర్టు సోమ వారం విచారణ జరిపింది. ఎస్‌జీటీ పోస్టులకు బీఎడ్ అభ్యర్థులను అనుమతించడం నిబంధనలకు వ్యతిరేకమని పిటిషనర్ తరపు న్యాయవాది జడ శ్రవణ్‌కుమార్ వాదనలు విన్పించారు. బీఎడ్ అభ్యర్థులను అనుమతించడం వల్ల 10లక్షల మంది డీఎడ్ అభ్యర్థులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. సుప్రీం కోర్టు నిబం ధనలకు వ్యతిరేకంగా ప్రభుత్వం నియామక ప్రక్రియ చేపట్టిందని పిటిషనర్ తరపు న్యాయ వాది కోర్టుకు తెలిపారు. సుప్రీం తీర్పు దేశ వ్యాప్తంగా అమలు కావాలని కదా అని హైకోర్టు ధర్మాసనం ప్రభుత్వం తరపు న్యాయవాదిని ప్రశ్నించింది. ఈ విషయంలో ప్రభుత్వం అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకునే డీఎస్సీ నోటిఫికేషన్‌కు విధి, విధానాలను రూపొందించిందని ప్రభుత్వం తరపు న్యాయవాదులు హైకోర్టు ధర్మాసనంకు తెలిపినట్లు తెలిపారు.



కుప్పంలో సోమవారం మీడియా సమావేశంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్

# పేద ప్రజలు చంద్రబాబు వెంటే..

## సిఎం జగన్‌ను ప్రతిపక్షంలోకి మార్చుతారు: ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్

**కుప్పం, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని పేద ప్రజలు టిడిపి అధినేత చంద్రబాబునాయుడు వెంటే ఉన్నారని వచ్చే ఎన్నికల్లో ఆ పేద ప్రజలే సిఎం జగన్‌ను ప్రతిపక్షంలోకి మారు చ్తారని ఎమ్మెల్సీ, సమన్వయ కమిటీ ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఎన్టీఆర్ భవన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కుప్పం నుంచి ఇచ్చాపురం దాకా చంద్రబాబు చేసిన అభివృద్ధి ఏమీ లేదని సిఎం జగన్ పేర్కొన్నారని, కుప్పంనుంచే చంద్రబాబు చేసిన అభివృద్ధిని తాను చూపుతానని సవాల్ విసిరారు. వైఎస్సార్సీ పాలనలో అభివృద్ధి చేయక కుప్పంలో గ్రానైట్, ఇసుక కొల్లగొట్టారన్నారు. సిఎం జగన్ పాలనలో 12లక్షల కోట్ల అప్పులు పేరుకుపోయాయన్నారు. ఈరోజు సిఎం జగన్ కూర్చునే సచివాలయం గతంలో చంద్రబాబు పాలనలో నిర్మించిందేనని చంద్రబాబు కట్టిన నీడనుంచే పాలన సాగిస్తున్నారన్నారు. రాజ ధానికి 35వేల ఎకరాల భూములు ఇచ్చిన అమ రావతి రైతుల్ని హింసించారన్నారు. ఒక రాజధానికి దిక్కు లేకున్నా మూడు రాజధానుల జపం చేస్తున్నారని విమర్శించారు. అధికారంలో రాక ముందు ఏటా జాబ్ కేలండర్, 2.50లక్షల ఉద్యోగాలు, సిపిఎస్ రద్దు అని చెప్పి నేడు మాటతప్పిమడమ తిప్పారన్నారు. అమ్మఒడి పథకం అందరు పిల్లలకీ ఇస్తామని చెప్పి నేడు ఆ పథకంలో సైతం కోత విధించారన్నారు. ఉపాధ్యాయుల్ని పోలీస్‌స్టేషన్లలో బైండోవర్ చేసిన ఘనత సిఎం జగ్‌కే దక్కుతుందన్నారు. 18వేల ఉపాధ్యాయుల పోస్టుల స్థానంలో ఎన్నికల వేళ కేవలం 6వేల పోస్టులకు మాత్రమే డిఎస్సీ ప్రకటించారనా న్నరు. రాష్ట్రంలో ఇప్పటికే 77మంది ఎమ్మెల్యేల స్థానాలు మార్చారని అయినా ఎన్నికల్లో ప్రజలు వైఎస్సార్సీని ఇంటికి పంపడం ఖాయమన్నారు. పేదలు, పెత్తందార్ల మధ్య పోటీ అనే సిఎం జగన్‌కు తొమ్మిది నగరాల్లో భవనాలు ఉన్నాయని ఆయన పేదవారా అని ప్రశ్నించారు. అధికారం ఉన్నా లేకున్నా నారా కుటుంబం ప్రజాసేవలోనే ఉంటారన్నారు.

సమావేశంలో కుప్పం ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం, మండల తెదేపా అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్, మైనార్టీ నేతలు సర్దార్, అన్సర్, ఎవి రవి పాల్గొన్నారు.

## జర్నలిస్టుల ఇళ్ల స్థలాల దరఖాస్తులకు గడువు పెంపు

### ఏపీ సమాచార, పౌరసంబంధాల శాఖ కమిషనర్ తుమ్మా విజయకుమార్ రెడ్డి



**విజయవాడ,ఫిబ్రవరి19,ప్రభాతవార్తప్రతినిధి:** జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియకు మరో వారం రోజుల గడువును పెంచుతూ ఏపీ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. నేటి నుంచి ఈ నెల 26వ తేది వరకు జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాల కేటాయింపుకు దరఖాస్తులు చేసుకోవాలని ఏపీ సమాచార, పౌరసంబంధాల శాఖ కమిషనర్ తుమ్మా విజయకుమార్‌రెడ్డి సోమవారం మీడియాకు తెలిపారు. వివిధ కారణాలతో ఇళ్ళ స్థలాలకు దరఖాస్తు చేసుకోని, అర్హులైన జర్నలిస్టులకు ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకునేందుకు మరో వారం రోజుల గడువు పొడిగించామన్నారు. ఇప్పటికే 6 జనవరి వరకు అంటే నిర్ణీత గడువులోగా ఆన్‌లైన్‌లో తమ వివరాలను నమోదు చేసుకొని, నమోదు చేసుకున్నప్పటికి సబ్మిట్ కొట్టని వారికి ఆయా జర్నలిస్టులు, జర్నలిస్టు సంఘాల విజ్ఞప్తి మేరకు ఈ అవకాశం కల్పించినట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలో వివిధ మీడియా సంస్థలో పనిచేస్తూ అక్రిడిటేషన్ కార్డు కలిగిన అర్హులైన జర్నలిస్టులకు హౌసింగ్ స్కీమ్ కింద ఇంటి స్థలాలు అందించేందుకు ఇప్పటికూ ప్రభుత్వం జీవో నెంబర్ 535ను జారీ చేసిందని గుర్తు చేసారు. సంబంధిత జీవోలో పేర్కొన్న నిబంధనలకు అనుగుణంగా వివిధ కారణాలతో దరఖాస్తు చేసుకొని అర్హులైన జర్నలిస్టులు ఇంక ఎవరైనా దరఖాస్తు చేసుకోకుండా ఉంటే డబ్ల్యు డబ్ల్యుడబ్ల్యు. ఐపిఆర్. ఎపి. జీవోవి. ఇఎన్‌లో అప్లై చేసుకోవాలన్నారు.

## గుంతకల్లు రైల్వే స్టేషన్ అభివృద్ధిలో

# భాగస్వాములు కావడం గొప్ప అనుభూతి

### ఆనందోత్సాహాల మధ్య స్టేషన్ 158వ వార్షికోత్సవం, సీనియర్ సిటిజన్‌లకు సత్కారం

**గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు రైల్వే డివిజన్ అభివృద్ధిలో తాము భాగస్వాములు కావడం గొప్ప మధురానుభూతి కలిగిస్తుందని పలువురు రైల్వే సీనియర్ కార్మికులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. రైల్వే గుంతకల్లు స్టేషన్ 158వ మహోత్సవ వేడుకలు ఆదివారం ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్థానిక రైల్వే స్టేషన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సీనియర్ డిఇఒ శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ.. భారతీయ రైల్వే అభివృద్ధిలో గుంతకల్లు డివిజన్ ప్రధాన భూమికను పోషిస్తుందన్నారు. విజయవాడ-మర్మగోవా రైలు మార్గాన్ని 180-90 మధ్య కాలంలో అంతర్భాగంగా చేపట్టిన మీటర్ గేజ్ రైలు మార్గంలో గుంతకల్లు రైల్వే స్టేషన్‌ను 1886లో నాటి ది మద్రాసు సదరన్ మరాఠా రైల్వే (ఎంఎస్‌ఎంఆర్) కంపెనీ ఏర్పాటు చేసిందన్నారు. అలాగే గుంతకల్లు-బెంగుళూరు మధ్య మరో మీటర్ గేజ్ రైలు మార్గాన్ని మైసూరు సరిహద్దు రైల్వే కంపెనీ 1893లో రైలు మార్గాన్ని నిర్మించిందని తెలిపారు. గుంతకల్లు నుంచి నాడు రెండు మార్గాలుండగా, నేడు గుంతకల్లు నుంచి వివిధ ప్రాంతాలకు మొత్తం కలిపి ఐదు మార్గాలకు విస్తరించి వినియోగదారులకు సేవలు అందిస్తున్నామన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన స్టేషన్ మేనేజర్ జార్జ్ డానియల్ మాట్లాడుతూ.. తాను ఉప్పై ఆరు సంవత్సరాలుగా గుంతకల్లు స్టేషన్‌లో సేవలు అందించానని తెలిపారు. మజ్దూర్ యూనియన్ మహిళ విభాగం నాయకురాలు వరలక్ష్మి మాట్లాడుతూ ప్రస్తుం గుంతకల్లులో ఉత్తర-దక్షిణ రైల్వే కాలనీలకు వారధిగా ఉన్న పాదచారులకు వంతెన (ఎఫ్‌ఒబి)ని మూసివేయడం ద్వారా రైల్వే ప్రయాణికులు, వినియోగదారులు, కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నందున, వినియోగదారు సౌకర్యార్థం నార్త్ కాలనీ వైపు అదనంగా బుకింగ్ కౌంటర్‌ను ఏర్పాటు చేయడంతోపాటు, ఆయా ప్లాట్‌ఫాంలకు వెళ్లే ప్రయాణికులు, వినియోగదారులు, కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నందున, వినియోగదారుల సౌకర్యార్థం నర్త్ కాలనీ వైపు అదనంగా బుకింగ్ కౌంటర్‌ను ఏర్పాటు చేయడంతోపాటు, ఆయా ప్లాట్ ఫాంలకు వెళ్లే ప్రయాణికులు ఇబ్బందులు పడకుండా ప్రస్తుతం మూసి వేసిన మార్గాలను తెరిచి ప్రయాణికుల ఇబ్బందులు పడకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ సీనియర్ సబార్డినేట్స్ ఎన్ఎస్ఎండి హుస్సేన్ (సిసిఐ), సాయిశేఖర్ (మెయిల్ ఎక్స్‌ప్రెస్ గార్డు), సత్యనారాయణ ( డిప్యూటీ స్టేషన్ సూపరింటెండెంట్) తదితరులను సీనియర్ డిఓఎం శ్రావణ్ కుమార్ ఘనంగా సత్కరించారు. సమావేశంలో సీనియర్ డిసిఎం కార్యాలయం చీఫ్ ఆఫీసు సూపరింటెండెంట్ రాజేంద్ర, చీఫ్ కమర్షియల్ ఇన్స్‌పెక్టర్ జీఎం బాషా, స్టేషన్ మేనేజర్ ఎంఎల్. మీనా, సిఆర్ఐ పాల్ నాయక్, సయ్యద్‌ఖాదర్ వలీ ప్రసంగించగా, అధిక సంఖ్యలో రైల్వే సిబ్బంది పాల్గొన్నారు.



గుంతకల్లు రైల్వే స్టేషన్ 158వ వార్షికోత్సవం సందర్భంగా రైల్వేకు సేవలందించిన సీనియర్లను సన్మానిస్తున్న సీనియర్ డిఓఎం శ్రావణ్‌కుమార్

# వేదోక్తంగా శాంతికల్యాణం

## దుర్గమ్మ సేవలో ద్విసహస్రావధాని మాడుగుల నాగఫణిశర్మ

### బంగారు మట్టుగిన్నె కానుక





దుర్గమ్మకు బంగారు మెట్టుగిన్నె సమర్పించిన దాతలు, దర్శనానంతరం రాజగోపురం వద్ద మాడుగుల నాగఫణిశర్మ

**ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :** బెజవాడ దుర్గమ్మ సన్నిధిలో వేదోక్తంగా శాంతికళ్యాణాన్ని అర్చకులు సోమవారం నిర్వహించారు. కళ్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులకు స్వామివారి ప్రసాదం వితరణ చేశారు.

**-దుర్గమ్మకు బంగారు మట్టుగిన్నె కానుక:** దుర్గమ్మకు సోమవారం రావులపాలెంకు చెందిన లూమిరైజ్ ప్రై లిమిటెడ్‌సంస్థ వారు 113 గ్రాముల బరువైన మెట్టుగిన్నెను కానుకగా అందజేశారు. అలాగే 6 గ్రాముల బరువైన నవరత్నాలున్న సత్తును కూడా కానుకగా అందించారు. అలాగే నిత్యాన్నదాన పథకానికి విజయవాడకు చెందిన వెలగలేటి వెంకట ఆదిలక్ష్మి, వారికుటుంబ సభ్యులు కలిపి రు.1,01,116ల విరాళాన్ని సోమవారం అందజేశారు. ఆ దాతలకు దుర్గమ్మ దర్శనం కలిగించిన తరువారత ప్రసాదం శేషవస్త్రం, మెమొంటోలను అందజేశారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**దుర్గమ్మ సేవలో ద్విసహస్రావధాని మాడుగుల నాగఫణిశర్మ:** దుర్గమ్మను సోమవారం ద్విసహస్రావధాని మాడుగుల నాగఫణిశర్మ దర్శించుకున్నారు. ఆయనకు దుర్గమ్మ దర్శనం ఏర్పాటు చేసిన అధికారులు తదుపరి ఆయనకు ప్రసాదం శేషవస్త్రం, మెమొంటోలను అందజేశారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

# నేడు తిరుపతి ఐఐటిని జాతికి అంకితమివ్వనున్న ప్రధాని





ఏర్పేడులో ఉన్న ఐఐటి భవనాల దృశ్యం

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** తిరుపతి ఐఐటిని నేడు భారత ప్రధాని నరేంద్రమోదీ జాతికి అంకితమివ్వనున్నట్లు ఐఐటి డైరెక్టర్ సత్యనారాయణ సోమవారం తెలిపారు. మంగళవారం ఉదయం 11 గంటలకు వర్చువల్ విధానం ద్వారా ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ప్రారంభించి జాతికి అంకితమివ్వటానికి నిర్ణయించారు. ఈ మేరకు డైరెక్టర్‌సత్యనారాయణ మాట్లాడుతూ భారత దేశంలోనే నెంబర్ 1 ఐఐటిగా తీర్చి దిద్దుటకు ప్రయత్నిస్తున్నామన్నారు. పుణ్యక్షేత్రం తిరుపతి పేరుతో 2016లో అప్పటి మంత్రి శృతి ఈరాని, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగా ఉన్న వెంకయ్య నాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు, మంత్రి గోపాలకృష్ణారెడ్డి సారధ్యంలో శంకుస్థాపన చేసారు. నాలుగేళ్ళపాటు ప్రైవేటు పంచన నిర్వహించిన ఐఐటిని తరువాత సొంత భవనాలకు మారారు.

**ఐఐటికి 540 ఎకరాల స్థలం కేటాయింపు:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రానికి సుమారు 15 కిలోమీటర్ల దూరంలోని ఏర్పేడు మండల కేంద్రానికి సమీపంలో రెండు ప్రతిష్టాత్మక విద్యాసంస్థలను మంజూరు చేయగా అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్థానిక మంత్రి గోపాల కృష్ణారెడ్డితో చర్చించి ఐఐటికి 540 ఎకరాల స్థలాన్ని కేటాయించారు. నిర్మాణానికి రూ. 850కోట్లు నిధులు మంజూరు చేసారు. ఇక్కడ విద్యాలయంతో పాటు విద్యార్థులకు హాస్టల్ సదుపాయంతో పాటు చక్కటి గ్రంథాలయం, గ్రౌండ్ ఏర్పాటు చేసారు. ఇక్కడి డైరెక్టర్ సత్యనారాయణ విద్యార్థులకు సదుపాయాలతో పాటు విద్యాప్రమాణాల్లో దేశంలోనే మొదటి స్థానంలో నిలబెట్టడానికి కృషి చేస్తున్నారు. ఈ నేపథ్యంలో 2019 నుంచి తరగతులను ఏర్పేడు వద్ద ఉన్న సొంత భవనాల్లో దశల వారిగా భవన నిర్మాణాలు పూర్తి చేసారు.

**నేడు జాతికి అంకితం:** ఈ విద్యాసంస్థను ప్రధాని జాతికి అంకితమిచ్చే కార్యక్రమాలను ఐఐటి ఆవరణలో భారీ ఎత్తున ఏర్పాటు చేసినట్లు డైరెక్టర్ సత్యనారాయణ వివరించారు. అంతేకాక కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో 10.45కు అతిథులకు స్వాగతం, 11.05కు సత్కారం, అలాగే కళాశాలకు సంబందించిన అంశాలకు సంబంధించి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణ స్వామి ఉపన్యాసం, 11.30గంటలకు తిరుపతి పార్లమెంటు సభ్యుడు మద్దెల గురుమూర్తి ప్రసంగం, 11.35కి స్థానిక శాసన సభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ప్రసంగం, 11.45కి ప్రధాని వర్చువల్ విధానంలో విద్యార్థుల నుద్దేశించి సందేశాన్ని ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ మేరకు విస్తృత ఏర్పాటు చేస్తున్నట్లు డైరెక్టర్ సత్యనారాయణ వివరించారు.

# రాప్తాడు సిద్ధం సభ విజయవంతం

## సీమలో జన సముద్రం: ఎంపీ విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** రాష్ట్ర చరిత్రలోనే అతిపెద్ద ప్రజా సభగా రాప్తాడు సిద్ధం సభ నిలిచిందని రాజ్యసభ భ్యులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి అన్నారు. సోమవారం ఆయన సోషల్ మీడియా వేదికగా ఒక ప్రకటనను విడుదల చేశారు సీఎం జగన్మోహన్‌రెడ్డి బయటకు వస్తే జన ప్రభంజనమేనని ప్రజలకు మరోసారి చాటి చెప్పారని అన్నారు. ఆదివారం అనంతపురం జిల్లా రాప్తాడు లో నిర్వహించిన సిద్ధం సభకు వెళ్లిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కి లక్షలాది మంది జనం బ్రహ్మరథం పట్టి సభను విజయవంతం చేశారని చెప్పారు. 250 ఎకరాల ప్రాంగణంలో గతంలో ఎన్నడూ లేని విధంగా జనసందోహం ఈ సభకు వచ్చారని తెలిపారు.

**విజయసాయిరెడ్డికి రాష్ట్ర పతి అభినందనలు:** సంసద్ మహా రత్న అవార్డును పొందిన రాజ్యసభ సభ్యులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయి ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అభినందనలు తెలిపిన ఫోటో ను ఆయన సోషల్ మీడియాలో పోస్టు చేశారు. పార్లమెంటులో అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన పార్లమెంటరీ స్థాయీ సంఘం చైర్మన్ గా ఆయనకు సంసద్ మహా రత్న ఆవార్డు లభించిన విషయం తెలిసిందే ఈసంసద్ రత్న అవార్డులను పొందిన పార్లమెంటు సభ్యులును రాష్ట్రపతి అభినందనలు తెలియజేశారు.





సోమవారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మాజీమంత్రి నెట్టెం రఘురామ్

# సామాజిక ద్రోహి సిఎం జగన్

## ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షుడు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :** సామాజిక న్యాయం అనే పదాన్ని పలికేందుకు కూడా అర్హత లేని వైఎస్ జగన్మోహనరెడ్డి సామాజి ద్రోహిగా ప్రజల గుర్తింపు పొందిన ఘనుడని, ఇప్పటి వరకు చేసిన తప్పులకు తల్లకిందులుగా తపస్సు చేసినా ఆంధ్రప్రదేశ్ ప్రజలు బుద్ధి చెప్పటం తప్పదని ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్ అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని తన నివాసంలో సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఫ్యాన్ రెక్కలు విరిచేందుకు జనం కసితో ఉన్నారని, ఎవరిది అభివృద్ధి పాలనో ఎవరిది విధ్వంస పాలనో ప్రజలకు తెలుసునని అన్నారు. బూటకపు ప్రసంగాలు పక్కనపెట్టి దమ్ముంటే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బహిరంగ చర్చకు రావాలని సవాల్‌చేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత తాడేపల్లిలోని తన ఇంట్లో నీవు, నీ భార్య కూర్చుని రోజూ ఎన్ని డబ్బులొచ్చాయి అని లెక్కపెట్టుకోవటం తప్ప ప్రజల గురించి పట్టించుకున్న పాపానపోలేదని విమర్శించారు. ఓటమి భయంపట్టుకోవటంతో 77 మందిని జగన్ మడతపెట్టాడన్నారు. మిగిలిన వారిని ఎన్నికల్లో మడత పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. పది రూపాయలిచ్చి వంద రూపాయలు దోచిన జగన్ సంక్షేమం గురించి చెప్పటం హాస్యాస్పదమన్నారు. రాష్ట్రంలో ఏఊరుకెళ్ళినా ఐదేండ్ల విధ్వంసం కన్పిస్తుందన్నారు. అధికార దుర్వినియోగానికి ప్రత్యక్ష తార్కాణం జగన్ పరిపాలన అన్నారు. దేశంలో అత్యంత ధనిక ముఖ్యమంత్రి అయిన జగన్ అన్ని వర్గాలను మోసంచేసి సామాజిక ద్రోహిగా ముద్రవేసుకున్నారన్నారు. రాయలసీమలో 52 నియోజకవర్గాలలో ప్రయాణికులను ఇబ్బంది పెట్టి ఆర్‌టిసి, స్కూలు బస్సులు లాక్కొని జనాన్ని బలవంతంగా సభకు తరలించుకు పోయిన వారిని ఏమని సంభోదించాలని ప్రశ్నించారు. సభ నిజంగా విజయవంతం అయివుంటే రౌడీగ్యాంగ్ మీడియాపై ఎందుకు దాడికి తెగబడ్డారన్నారు. టిడిపి తెచ్చిన 120 సంక్షేమ పథకాలను రద్దుచేసిన జగన్ ఎస్‌టి, ఎస్‌సి, బిసి మైనార్టీ సబ్‌ప్లాన్ నిధులు లక్ష కోట్ల రూపాయలు దారి మళ్ళించారని ఆరోపించారు. చంద్రబాబు పేరు చెపితే అభివృద్ధి సంక్షేమం గుర్తుకు వస్తాయని, అదే జగన్ పేరు ప్రస్తావిస్తే అధిక ధరలు, పన్నులు, ఛార్జీల పెంపు, అప్పులు, బాదుడే బాదుడు, మోసాలు, దొంగ ఓట్లు, హింసా రాజకీయాలు, గొడ్డలి వేటు, కోడికత్తి శ్రీను, ప్రభుత్వ టెర్రర్ క్విడ్ ప్రోకో, ల్యాండ్, శాండ్, వైన్, మైన్ మాఫియా గుర్తుకు వస్తాయన్నారు. కాగా సమావేశంలో టిడిపి రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ కో-కన్వీనర్ ముల్లంగి రామకృష్ణారెడ్డి, జిల్లా బిసి మహిళానేత, నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు, కౌన్సిలర్ కన్నెబోయిన రామలక్ష్మి, పట్టణ టిడిపి అధ్యక్షులు మేకా వెంకటేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు, ఎన్‌టిఆర్ జిల్లా ఎస్‌టి సెల్ అధ్యక్షుడు సిమ్మసర్తి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# 10రోజుల లోపల వరదరాజస్వామి ఆలయ పనులు ప్రారంభించాలి!

## పనుల్లో జాప్యం సహించేది లేదు: ఇఒ నాగేశ్వరరావు

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న ఆలయాల అభివృద్ధికి సంబంధించి జాప్యాన్ని సహించేది లేదని ఆలయ కార్యనిర్వహాణాధికారి ఎస్‌వి నాగేశ్వరరావు అన్నారు. సోమవారం ఇఒ ఇంజనీరింగ్ అధికారులతో కలసి పలు దేవాలయాలలో జరిగిన పనులకు సంబంధించి ఆకస్మికంగా పరిశీలించారు. శ్రీకాళహస్తీశ్వరాలయం అనుబంధ ఆలయమైన ప్రసన్న వరదరాజస్వామి ఆలయం పునర్నిర్మాణాన్ని రూ.7 కోట్లతో చేపట్టారు. అయితే పనుల నిర్వహణలో జాప్యం ఎందుకు జరుగుతుందని ప్రశ్నించారు. ఈ మేరకు ఆలయ పనుల నిర్వహణ, ప్లాన్‌ను గురించి పరిశీలించారు. ఇక్కడ కాంట్రాక్టర్‌కు కుప్పం నుంచి రాయి రావటంలో జాప్యం ఎందుకు జరుగుతుందని ప్రశ్నించారు. కాంట్రాక్టర్‌తో చర్చించారు. ఆధ్మాత్మికతకు నిదర్శనంగా ఉన్న ఆలయాల నిర్మాణంలో పనులను ఎందుకు జాప్యం చేస్తున్నారని ప్రశ్నించారు. ఈ అంశానికి సంబందించి ఇఇ మూకారత్నం, డిఇఇ శ్రీనివాసులురెడ్డిలు వివరించారు. పలుమార్లు కాంట్రాక్టర్‌ను పిలిచి పనులు త్వరగా చేయాలని ఆదేశించినట్లు వివరించారు. దాంతో ఇఒ వెంటనే చరవాణిలో




వరదరాజస్వామి ఆలయ పనులను పరిశీలిస్తున్న ఇఒ ఎస్‌వి నాగేశ్వరరావు

కాంట్రాక్టర్‌తో చర్చిస్తూ నిధులు అందుబాటులో ఉండి కూడా ఎందుకు పనులు చేయటం లేదని ప్రశ్నించారు. ఆలాగే ఆలయానికి అనుబంధంగా ఉన్నఆలయాలను పరిశీలిస్తున్నారు. బొక్క సంపాళెంలోని శివాలయంలో అక్కడి వాతావరణ పరిస్థితి అలాగే అభివృద్ధికి సంబంధించి అడిగి తెలుసుకున్నారు. ప్రజలతో మాట్లాడుతూ భక్తులకు ఎం సదుపాయాలు కల్పించాలని ప్రశ్నించారు.

**శివరాత్రి బ్రహ్మోత్సవాలకు సంబంధించి బాధ్యతలు అప్పగింత:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే ఉత్సవాల్లో శివయ్య పండగగా శివరాత్రిని నిర్వహిస్తారని ఈ ఏడాది గతంలో కన్నా భిన్నంగా నిర్వహించుటకు చర్యలు తీసుకుంటు న్నట్లు ఇఒ నాగేశ్వరరావు వివరించారు. ఏ ఉత్స వానికి అ ఉత్సవం నిర్వహణకు ఆలయ ఉద్యో గులకు బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. కైలాసగిరి ప్రదక్షిణకు సంబంధించి బాధ్యతలను డెప్యూటీ ఇఒ, ఎఇఒలకు బాధ్యతలు అప్పగిం చామన్నారు. ఉత్సవాలను ఎప్పటికప్పుడు సమర్థవంతంగా నిర్వహించుటకు అలంకారాలను ఎప్పటికప్పుడు సకాలంలో నిర్వహించుటకు అర్చకులకు బాధ్యతలు అప్పగించామన్నారు. కళ్యాణోత్సవం, వేద సభకు బాధ్యతలను అప్పగించినట్లు ఇఒ నాగేశ్వరరావు వివరించారు.

## జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌కు ఘనస్వాగతం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ విశాఖపట్నం నుంచి రాజమండ్రి ఎయిర్పోర్ట్‌కు ప్రత్యేక విమానంలో సోమవారం రాత్రి 7.40 నిమిషాలకు చేరుకున్నారు. రాజమండ్రి ఎయి ర్పోర్టులో జనసేన నాయకులు, సైనికులు పెద్ద సంఖ్యలో చేరుకుని జనసేనాని పవన్‌కు ఘన స్వాగతం పలికారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలు నుంచి వచ్చిన నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జిలు పవన్‌కు స్వాగతం పలికిన వారిలో



ఉన్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జనసేన అధ్యక్షులు కందుల దుర్గేష్, రాజానగరం జనసేన ఇంచార్జి బత్తుల బల రామకృష్ణ, రాజమండ్రి సిటీ ఇంచార్జ్ అత్తి సత్యనారాయణ, రాజమండ్రి నగర జనసేన అధ్యక్షులు వై. శ్రీను తదితరులు పవన్‌కు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

డబ్బుపోతే కొద్దిగా పోగొట్టుకున్నట్లు, కాలం, సమయం కోల్పోతే పూర్తిగా పోగొట్టుకున్నట్లు.

-టిమిలే

# ప్రశ్నపత్రాల వ్యాపారం ఇంకెన్నాళ్లు?

విద్యాసంవత్సరానికి సంబంధించి పరీక్షల తేదీలను ప్రభుత్వం ప్రకటించడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు టెన్షన్ ప్రారంభమైంది. ఈ ఏడాది అయినా పరీక్షలు పకడ్బందీగా, పటిష్టమైన ఏర్పాట్లతో నిర్వహించగలరా? లేదా?అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. పరీక్షల నిర్వహణ ఎందుకోఏమో కానీ లీక్‌లు, కాపీయింగ్, చివరకు ప్రశ్నపత్రాలు రూపొందించడంలో కూడా విఫలమౌతున్నరనే విమర్శలను తోసిపుచ్చలేం. తప్పులేని ప్రశ్నపత్రాలు ఇవ్వడంలో విఫలం, లీకులు సర్వసాధారణంగా జరుగుతుండడం, న్యాయస్థానాలకు ఎక్కడం అందరికి తెలిసిందే. పదోతరగతి నుండి మొదలుపెడితె ఎంసెట్, ఇలా ఒక పరీక్షలు ఏమిటి చివరకు ఉద్యోగాల నిమాయకాలకు సంబంధించిన పరీక్షలు సమర్థవంతంగా నిర్వహించలేకపోతున్నారు. కీలకమైన ఎంసెట్ పరీక్షల ప్రశ్నపత్రాలు గత రెండు దశాబ్దాలుగా తప్పులు లేకుండా ఇవ్వలేకపోయారంటే అధికారుల అసమర్థత ఊహించుకోవచ్చు. ఏ పార్టీ అధికారంలోఉన్నా పరీక్షల నిర్వహణ అంతా సంబంధిత అధికారుల పర్యవేక్షణలోనే జరుగుతుంది. అందుకే ఈ ఏడాది పరిస్థితి ఎలా ఉంటుందోనని ముఖ్యంగా విద్యార్థుల తల్లితండ్రులుఆందోళన చెందడం సహజమే. ఎలాంటి తప్పులు లేకుండాప్రశ్నపత్రాలు రూపొందించి, పటిష్ట నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నట్లు పాలకులు పాతపాటే పాడుతున్నా గత అనుభవాల దృష్ట్యా విద్యార్థుల్లో నమ్మకం కలగడం లేదు. ఒక పక్క తప్పులు, మరొకపక్క లీకులు ఎంతోమంది మెరికల్లాంటి విద్యార్థుల భవిష్యత్ అయోమయంలో పడుతున్నది. ప్రశ్నపత్రాలు లీక్ అయిన విషయం కొన్నిసందర్భాల్లో బయటపడుతున్నది. ఇలా బయటపడినప్పుడు విధిలేని పరిస్థితుల్లో వాయిదా వేయడం, లేదంటే జరిగినపరీక్షలు రద్దుచేసి మళ్లీ పరీక్షలు నిర్వహిస్తున్నారు. మళ్లీ రెండోసారి పరీక్షలు పెడితే ఆ విద్యార్థుల పరిస్థితి ఎలా ఉంటుందో వూహించుకోవచ్చు. పరీక్షలు రాయడం అంటే విద్యార్థులకు ఒక యజ్ఞం లాంటిదే. ఏడాదిపాటు రాత్రింబవళ్లు కష్టపడి చదివి పరీక్షలురాసి హమ్మయ్య అనుకొని బంధుమిత్రులతో సరదాగా గడుపుతున్న వారికి మళ్లీవచ్చి రాసిన పరీక్షలే మళ్లీరాయమంటే వారి మానసిక పరిస్థితి ఎలా ఉంటుందో ఆలోచించాలి. తెలుగు రాష్టాల్లో రాసిన పరీక్షలే ఎన్నో మళ్లీమళ్లీ రాసిన సంఘటనలున్నాయి. ఇక ప్రశ్నపత్రాలు లీక్ అయ్యి బయటపడకుండా ఉంటే ఈ ప్రశ్నపత్రాలు కొన్నవారు అందలమెక్కిపోతున్నారు. ప్రశ్నపత్రాల జవాబులు కంఠస్థం చేసిన ప్రబుద్ధులు ఎలాంటి కష్టం లేకుండా మేధావులుగా పైకి వెళ్లిపోతుంటే ఏడాది పొడువునా శ్రద్ధాసక్తులతో కష్టపడి చదివిన మెరికల్లాంటి విద్యార్థులు వెనుకబడిపోతున్నారు. పాలకులు ఇప్పటికైనా పరిస్థితిని క్షుణ్ణంగా పరిశీలించాల్సిన అవసరముంది.

అసలు ఇవి ఏ దశలో లీక్ అవుతున్నాయి? దీనికి బాధ్యులు ఎవరు? ప్రశ్నపత్రాలు తయారు చేసే వారా?వాటిని పరిశీలించి సరిచేసి సక్రమంగా ఉన్నాయాలేదా అని నిర్ధారించే వారా?లేక ఈ పత్రాలు రహస్యంగా ముద్రించేందుకు లక్షలాది రూపాయలు అదనంగా పొందుతున్న ప్రెస్ యజమానులా?లేక రెట్టింపు మొత్తంలో ప్రభుత్వంనుండి డబ్బు తీసుకొంటున్న, రవాణా చేస్తున్న ట్రాన్స్‌పోర్టర్లా? లేక పరీక్షాకేంద్రాలకు చేరినతరువాత నిర్వహిస్తున్న అధికారులా? తదితర అంశాలన్నీ పరిశీలించాల్సిన అవసరం ఉంది. గతంలో ఒకసారి మెడికల్ ప్రశ్నపత్రాలు రూపొందించిన ప్రొఫెసర్‌లీక్‌కు బాధ్యుడుకాగా మరొకసారిఎంసెట్ పరీక్షాపత్రాలు ముద్రించిన ప్రింటింగ్ ప్రెస్ యజమాని కారకుడైనట్లు దర్యాప్తులో వెల్లడైంది. ముద్రణ కాంట్రాక్టు విషయంలో తనకు సహాయపడిన కొందరు అధికారులకు ఏమేరకు డబ్బులు అందించాడో కూడా అప్పట్లో దర్యాప్తు అధికారులు కూపి లాగ గలిగారు. ఆ తరువాత కూడా లీకులు ఏమాత్రం ఆగలేదు. బాధ్యులైన అధికారులపై పటిష్టమైన చర్యలుతీసుకొన్న దాఖలాలు లేవనే చెప్పచ్చు. వారు ఎలాంటిఇబ్బందులు లేకుండా హాయిగా ఉండగల్గుతున్నారు. గతఏడాది తెలంగాణా పబ్లిక్‌సర్వీసు కమీషన్‌లో జరిగిన ప్రశ్నపత్రాల వ్యాపారం పరాకాష్టగాచెప్పచ్చు. తెలుగురాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా రానురాను విద్యావ్యవస్థ ఎంతటి పతనావస్థకు దిగజారిపోతున్నదో పరిశీలిస్తే అర్థమవుతుంది. చదువులతల్లి సరస్వతీ దేవిని నడిబజారులో విక్రయించే ఘోరపరిస్థితికి చేరుకోవడంతో, చదువే జీవన్మరణ సమస్యగా రాత్రింబవళ్లు కృషి చేస్తున్న విద్యార్థుల గూర్చిఆలోచిస్తే హృదయం ద్రవించకమానదు. నిత్యం అధ్యయనంతో విజ్ఞానమార్జించి పరిశోధనలతో మేధా సంపత్తిని పెంచుకోవాల్సిన విద్యావిధానండబ్బుతో కొనుక్కునే స్థాయికి దిగజారడం అత్యంత దురదృష్టకరం. ఇందుకు కోచింగ్ సెంటర్లను కానీ, మరికొన్ని రెసిడెన్షియల్ కాలేజీలను కానీ నిందించి ప్రయోజనం లేదు. విద్యను వ్యాపార వస్తువుగా మార్చిస్వేచ్ఛగా అమ్ముకునే అవకాశం ప్రభుత్వమేవారికి కల్పించినట్లుగా పరిస్థితులు చెబుతున్నాయి. వారిలో కూడా కొందరుఇప్పటికీ విద్యాబోధనే పరమావధిగా భావించేవారు కూడాఉన్నారు. కానీ తమకళ్లముందే వెలిసిన కోచింగ్ సెంటర్లు అతి స్వల్పకాలంలోనే కోట్లకు పడగెత్తడం చూసిన వారికి ఆ 'ఉన్నతి' తాము కూడా సాధించాలనే ఆశ పెరగడం సహజం. ఆ ఆశే దురాశగా రూపాంతరం చెందినట్లు అక్రమాలకు అదుపు ఉండదు. అందుకే వారిని విమర్శించడానికి ముందు ఈ పరీక్షల నిర్వహణకు వేలాదిరూపాయలు జీతంతీసుకుంటూ బాధ్యతవహిస్తున్న సంబంధిత అధికారులను నిలదీయాలి. వారిపై పటిష్టమైన చర్యలు తీసుకుంటే తప్ప మళ్లీమళ్లీ ఇవి పునరావృతం కావు.

ఏ రాయిని విసిరాం అని కాదు చూడాల్సింది. యుద్ధానికి అది తనవంతు సాయం చేసిందా లేదా అనేది చూడాలి.



విండర్స్

దేశభక్తులెప్పుడూ దేశం కోసం తాము మరణిస్తామంటారు. కాని ఎవరినైనా చంపుతామని మాత్రం అనరు.



బర్ట్రండ్ రస్సెల్

# ప్రజావాక్కు



## రైల్వే రిజర్వేషన్ టికెట్ల వలన ఇబ్బందులు

**గతవారం** రైల్వే రిజర్వేషన్ టికెట్ తీసుకున్న ప్రయాణికులు తాము రిజర్వేషన్ చేసుకున్న స్టేషన్ నుంచి మాత్రమే తమకు కేటాయించిన సీట్లను 10 నిమిషాల్లో ఆక్రమించుకోవాలని నిబంధన మైట్రోనగరాల్లో నివసిస్తున్న వారికి చాలా కష్టంగా మారింది. హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, ముంబాయి, న్యూఢిల్లీ, కోల్‌కతా లాంటి నగరాల్లో రైల్వేస్టేషన్‌నుంచిదూరప్రాంతాల్లో నివసించేవారు ట్రాఫిక్ వలనసకాలంలో ఎన్నుకున్న స్టేషన్‌కుచేరలేరు. వృద్ధులు, దివ్యాంగులు, పసిపిల్లలతో స్టేషన్‌చేరుకొని బోగీలు చూసుకోవడం చాలా కష్టంతో కూడుకున్న పని. పెద్ద నగరాల్లో దగ్గర్లోని స్టేషన్‌లో రిజర్వేషన్ చేసుకున్న ప్రయాణికులకు బోర్డింగ్ పాయింట్ నుంచి కాక 20కిలోమీటర్ల దూరంలో ఉన్నస్టేషన్లో ఎక్కే అవకాశం కల్పించాలి.

-ఆళవందార్ వేణుమాధవ్, హైదరాబాద్

## అవినీతి అధికారులపై చర్యలు

**రాష్ట్రంలో** మళ్లీ అవినీతి అధికారుల ఆగడాలు శృతిమించి పోతున్నాయి. డబ్బులు ఇవ్వనిదే ఏ పని అయ్యేలా లేదు. తాజాగా శామీర్‌పేట తహశీల్దార్ సుమారు ముప్పయి లక్షల లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ అధికారులకు పట్టుబడ్డ ఉదంతం మరవక ముందే నల్గొండ కేంద్ర ప్రభుత్వం దవాఖానా సూపరింటెండెంట్ పది లక్షల లంచం తీసుకుంటూ అవినీతి నిరోధకశాఖ అధికారులకు దొరకడం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించాయి. కొత్త ప్రభుత్వం అధికారులు అవినీతికి పాల్పడే అధికారులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించవద్దు. గ్రామాలు, పట్టణాల్లో అవినీతికి వ్యతిరేకంగా విస్తృత ప్రచారం నిర్వహించాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

## ఇదే మానవ ధర్మం

**ఒక మతాన్ని** ఎక్కువగాను మరోమతాన్నితక్కువగా చూడకూడదు. అన్ని మతాల్ని సమానంగా చూడాలి. ఎవరి మతాల్ని వారు గౌరవించుకుంటూ ఇతర కులాల్ని కూడా గౌరవించాలి. సర్వమానవ సమానత్వాన్నిపాటించాలి. అంతేకాని మతం పేరుతో ప్రజలను విడగొట్టడం, సమాజంలో హింసను రగల్చడం, జననష్టానికి కారకులవడం సరికాదు. అపకారికి కూడా ఉపకారం చేయాలి.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

## రాజకీయాల్లోకి యువత రావాలి

**ప్రస్తుతం** దేశవ్యాప్తంగా ఎన్నికల హడావిడి కొనసాగుతోంది. తెలంగాణ రాష్ట్రంలో ఇటీవలే అసెంబ్లీ ఎన్నికలు ముగిశాయి. త్వరలోలోక్‌సభ ఎన్నికలతోపాటు వెంటనే స్థానికసంస్థల ఎన్నికలు పురపాలక సంఘాల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ప్రధాన పార్టీలు తమ బలాలను ప్రదర్శించేందుకు దీటైన అభ్యర్థులను బరిలోకి దింపనున్నారు. కాని కొత్తగా రాజకీయాల్లోకి రావాలనుకునే సామాన్య యువతకు అవకాశం ఇచ్చే దాఖలాలు ఏ పార్టీలోనూ కనపడడం లేదు. ప్రస్తుతం మాజీ నేతల వారసులు లేదా బంధువర్గమే ఆయా పదవులకు అర్హులుగా అవకాశాలు కల్పిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువతకు ఆసక్తి ఉన్నప్పటికి అవకాశాలు లేక ధన ప్రవాహం తట్టుకోలేక ఆ వైపు మొగ్గుచూపడం లేదు. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థపై విశ్వాసం కోల్పోవడానికి కారణం కావచ్చు. కావున రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు ఇంకా ఇతర ఎన్నికల్లో కొత్త వారికి ముఖ్యంగా యువతకు అవకాశం కల్పించడానికి అన్ని పార్టీలుకృషిచేసి పాలనలో భాగస్వాములుగాఉండేలా చూడాలి.

-బేగరి రాజేందర్, పరిగి, వికారాబాద్ జిల్లా

## ఎన్నికల కోసమే

**బిజెపి** పాలకులు హడావిడిగా శ్రీరామ విగ్రహ ప్రాణప్రతిష్ట చేశారు. ఆ వెంటనే ఒకేసారి నలుగురు ప్రముఖులకి భారత రత్న ఇచ్చారు. ఇవికాక కొన్ని రాష్ట్రాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ప్రధాన సమస్యల నుంచి ప్రజల దృష్టి మరల్చడానికి ఇవన్నీ చేస్తున్నారని స్పష్టంగా తెలుస్తోంది. ప్రతిపక్ష పార్టీలనుబలహీనపరిచే ప్రయత్నాలు యధేచ్ఛగా జరుగుతున్నాయి. ప్రజలు వారికి ఓటు ఆయుధంతో సమాధానం చెప్పాలి.

-మిథునం, హైదరాబాద

## నిపుణుల్ని నియమించాలి

**నిత్యం** వేలాది మంది ప్రజలు ప్రభుత్వ ఆస్పత్రులకు వస్తున్నా, ఉచిత వైద్యం అరకొరగానే అందుతుంది. ప్రభుత్వ ఆస్పత్రుల్లో పలుచోట్ల అత్యాధునిక వైద్య పరికరాలు ఉన్నా, పూర్తిస్థాయిలో వినియోగించడం లేదు. లక్షలు వ్యయం చేసి, కొనుగోలు చేసినా, పరికరాలనుఉపయోగించే నిపుణులు లేక నిరుపయోగంగా మారుతున్నాయి. కొన్నింటికి నెలలైనా మరమ్మతులు జరగడం లేదు. ఉచితవైద్యం లక్ష్యం నెరవేరడానికి మరమ్మతులు జరిపించాలి. నిపుణుల్ని నియమించాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# రాజకీయ సంక్షోభంలో నలుగుతున్న బడుగులు

గ్రామీణ పేదల కడుపులు నింపుతూనే నాణ్యమైన సామాజిక ఆస్తుల సృష్టికి బాటలు పరవాలన్నదే ఉపాధిహామీ వెనుక ఉన్న ప్రధానఉద్దేశ్యం. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాపనుల కార్యక్రమంగా ఇది గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై గణనీయమైన ప్రభావం చూపుతుంది. దీనివల్ల పేద కూలీలు తమ జీవన ప్రమాణాలను మెరుగుపరచుకోగలరు. ఉపాధి దొరకడం వల్ల కొందరు కూలీలు తమ పిల్లలను బడికి పంపే అవకాశం లభిస్తుంది. ప్రజల కొనుగోలుశక్తి పెరిగినప్పుడు వస్తుసేవలకు డిమాండ్ ఎగబాకుతుంది. తద్వారా వాటిఉత్పత్తి కార్యకలాపాలు పుంజుకుంటాయి. దాంతో మరికొందరికి ఉపాధి అవకాశాలు అందివస్తాయి. ఇది ఒక కాలచక్రంగా కొనసాగి, కొన్నాళ్లకు దేశంలో పేదరిక నిర్మూలన సాధ్యపడుతుంది. అందుకే ఉపాధి హామీకి గ్రామీణ పేదరిక నిర్మూలన పథకం అని పేరువచ్చింది.



డాక్టర్ కత్తి పద్మారావు

భారత రాజకీయాల్లో నేడు అనూహ్యమైన మార్పులు జరుగుతున్నాయి. ముఖ్యంగా ఇండియా కూటమి నుండి బీహార్ సిఎం నితీష్‌కుమార్ వైదొలగి, ఎన్డీయే కూటమిలో చేరడం నేటి రాజకీయాల్లో పెద్ద కుదుపుగా చెప్పవచ్చు. ముఖ్యంగా నితీష్ కుమార్ ఎన్డీయే రూపకల్పనకు కృషి చేసిన వారిలో ముఖ్యుడు. బిసి కుల గణన కూడా ఆయనే ప్రతిపాదించాడు. ఇది ఇప్పుడు భారతదేశం అన్ని రాష్ట్రాల్లో అమలు జరిపే ప్రయత్నంలో ఉంది. మండల్ కమిషన్‌ను ఎదిరించడం ద్వారా ఏర్పడిన బిజెపితో కూటమిలోకి 'బీహార్' ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ వెళ్లడం, ఆయన రాజకీయ అవకాశ వాదానికి ఒక పెద్ద ఉదాహరణగా నిలిచిపోతుంది. నిజానికి మోడీగారు మళ్లీ రాజ్యానికి వస్తే ఎస్సీ, ఎస్టీ, బిసిలను రిజర్వేషన్ తొలగిస్తారనేది ఒక ముఖ్యమైన డిమాండ్‌గా ముందుకొస్తుంది. ఆస్తిహక్కు, భూమి హక్కు సంపద మీద హక్కు, కలిగినటువంటి అగ్రవర్ణాలు, సామాజికంగా, ఆర్థికంగా అణచివేయబడిన దళిత, ఆదివాసి బహుజనుల, హక్కులను కాలరాస్తున్నారన్నది నిష్ఠూరసత్యం. అంతేకాదు ఆర్థిక రాజకీయ అంశాలే పునాదికి సంబంధించినవని కులం ఉపరితలం అంశం అని భావించిన కమ్యూనిస్టులు కూడా భారతీయ సమాజాన్ని గురించి పునరాలలోచించడం ప్రారంభించారు. కులాధిపత్యానికి వ్యతిరేకంగా పోరాటం నుండే కులనిర్మాలన సాధ్యమని గమనిస్తున్నారు. బడుగు వర్గాల సాంఘిక పోరాటంలో చిత్తశుద్ధితో కొందరు భాగస్వామ్యం కాగలుగుతున్నారు. కులవ్యతిరేక పోరాటానికి నాయకత్వం వహించవలసింది కుల అణచివేతకు గురైన దళితులే అనే అంశాన్ని కూడా వారు గుర్తించడానికి ఇంకా కొంత సమయం పట్టవచ్చు. ఎందుకంటే దళిత బలహీన వర్గాల పోరాటాలను కమ్యూనిస్టులు కుల పోరాటాలుగా కొట్టిపారవేశారు. అవి కులాధిపత్యానికి వ్యతిరేకంగా పోరాడుతున్న సాంఘిక ఉద్యమాలుగా గుర్తించలేకపోయారు. కులాధిపత్యానికి వ్యతిరేకంగా జరిగే పోరాటం కుల నిర్మూలనకు దారి తీస్తుందని వారు అవగాహన చేసుకోలేదు. అందుకే చాలాకాలం దళిత ఉద్యమాలను వారు వ్యతిరేకిస్తూ వచ్చారు. ఇకపోతే మోడీ పాలనలో బిసిలు, దళితులు, ఆదివాసీ, తమ వృత్తులను కోల్పోయి రోడ్డునపడుతున్నారు. భారత్‌లో చివరి జనగణన 2011లో జరిగింది. తదుపరి జనగణను 2024-25లో చేపడతామనిప్రభుత్వం ప్రకటించింది. అంటే 2011 తరువాత పేదరికంపై ఖచ్చితమైన గణాంకాలు అందుబాటులో లేవు. అసమగ్ర సమాచారం ఆధారంగానే రకరకాల లెక్కలు వెలువరిస్తున్నాయి. పూర్తిస్థాయిలో మళ్లీ జనగణన జరిపితే ప్రజల ఆర్థిక సామాజిక స్థితిగతులు వెల్లడవుతాయి. 2017-18లో జాతీయ నమూనా సర్వే సంస్థ జరిపిన వినియోగ వ్యయ సర్వే ఫలితాలను ప్రభుత్వం విడుదల చేయలేదు. దాంతో ప్రజల కొనుగోలు శక్తి పెరిగిందా తగ్గిందా అనేది తేలడం లేదు. అరకొర సమాచారం ఆధారంగా పేదరికం తగ్గిందని నిర్ధారించలేమని దారిద్ర్య నిర్మూలనకు పటిష్ఠ పథకాలను రూపొందించలేమని 2018లో ఆర్థికశాస్త్ర నోబుల్ సాధించిన అభిజిత్ బెనర్జీ, ఎస్తర్ డఫ్లో విశ్లేషించారు. రోజువారీ సంపాదన కనీసం రూ.180అయినా లేని వారిని పేదలుగా పరిగణిస్తున్నారు. భారత్‌లో ఇంతకాన్న ఎక్కువ సంపాదన ఉన్నవారి సంఖ్య పెరిగిందని ఐక్యరాజ్యసమితి అభివృద్ధి సంస్థ తెలిపింది. దేశ జనాభాలో కేవలం ఐదుశాతం ప్రజల వద్ద 60శాతంపైగా దేశ సంపద పోగుపడిందని ఆక్స్‌ఫామ్



ఇండియా నివేదిక వెల్లడించింది. దిగువశ్రేణిలోని 50 శాతం భారతీయుల వద్ద కేవలం మూడుశాతం సంపదే ఉంది. 2022లో పదివేల డాలర్ల కన్నా ఎక్కువ వార్షికాదాయం ఉన్న భారతీయుల సంఖ్య కేవలం ఆరు కోట్లేనని గోల్డ్‌మాన్ శాక్స్ సంస్థ వెల్లడించింది. 72కోట్ల మంది కేవలం 1500 డాలర్ల వార్షికాదాయంతోనే సరిపెట్టుకోవాల్సివస్తుంది. ఆదాయాలో ఉంటున్న తీవ్ర వ్యత్యాసాలు భారతదేశ సామాజిక, ఆర్థిక అభివృద్ధిని దారుణంగా దెబ్బతీస్తాయి. యాభై శాతం ప్రజల దగ్గర మూడుశాతం ధనముంది అంటే ఎంత పేదరికంలో ప్రజలున్నారో మనకర్థమవుతుంది. భారతదేశంలో 81 కోట్ల మందికి 'ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన కింద' ఉచితంగా ఆహార ధాన్యాలు సరఫరా చేస్తున్నారంటే భూమి లేని పేదలు, ఉపాధిలేని పేదలు, ఇంకా దుర్భర దారిద్ర్యంలో ఉన్నారని అర్థమవుతుంది. 2020-21 కొవిడ్ కాలానికి ఈపథకం కోసంబడ్జెట్‌లో సుమారు రూ. 1,11,170 కోట్లు కేటాయించారు. 2023-24 యేడాదికి విదిల్చింది మాత్రం రూ.60వేల కోట్లు. ఉపాధి పనులకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొంటే ఈ నిధులు ఏమాత్రం సరిపోవని అర్థమవుతోంది. పైగా 2022-23లో చెల్లించాల్సిన బకాయిలు పోను ఇందులో మిగిలేది చాలా తక్కువ. కాబట్టి ప్రభుత్వం వాస్తవిక అవసరాలను, వ్యయాన్ని, దృష్టిలో పెట్టుకొని వచ్చే బడ్జెట్‌లోనైనా ఉపాధిహామీ కోసం పెద్ద మొత్తంలో నిధులు కేటాయించాలి. చాలా చోట్ల ఉపాధి కూలీలకు సరైన సమయానికి వేతనాలు చెల్లించడం లేదు. నిబంధనల ప్రకారం పనిచేసిన తర్వాత 15రోజుల్లో కూలీలకు వేతనాలు చెల్లించాలి. లేకపోతే దాన్ని జాప్యంగా పరిగణిస్తారు. 2022-23 నవంబర్ 17వరకు వేతనాల చెల్లింపులో అత్యధిక జాప్యం తెలంగాణలో చోటు చేసుకొంది. ఛత్తీస్‌గఢ్ 23.3 శాతంస్థానంలో నిలిచింది. పది రాష్ట్రాల్లో మాత్రం ఈ జాప్యం సుమారు ఒకశాతానికి పరిమితమైనది. వాటిలో తమిళనాడు మొదటిస్థానంలో నిలిచింది. జార్ఖండ్, ఉత్తరాఖండ్, ఒడిశా, యూపి, త్రిపుర, గుజరాత్, కేరళ, అసాం, ఆ తరువాతి స్థానాలను ఆక్రమించాయి. దేశవ్యాప్తంగా చూస్తే 2022 నవంబర్ నాటికి ఉపాధిహామీ వేతనాల్లో సగటున 4.77శాతం జాప్యం చోటుచేసుకుంది. అయినప్పటికీ అది అంతకు ముందు కాలంతోపోలిస్తే చాలా మెరుగనే చెప్పాలి. 2014-15లోనైతే ఉపాధిహామీ వేతనాల్లో ఏకంగా 71.6శాతం, 201-16లో 63.1శాతం ఆలస్యమయ్యాయి. ఆంధ్రప్రదేశ్ విషయానికి వస్తే 2022లో ఉపాధి హామీ క్షేత్ర సహాయకులకు జీతాల చెల్లింపు, కొత్త నియామకాల విషయంలో సాంకేతిక సమస్యలు వెంటాడాయి. సాఫ్ట్‌వేర్ మార్పుతో విజయనగరం, పార్వతీపురం, మన్యం జిల్లాల్లో ఈ పరిస్థితి తీవ్రస్థాయిలో కనిపించింది. పథకం కొత్తలో పలు అవకతవకలు, అవినీతి వెలుగు చూశాయి. దీని కింద ఏళ్లతరబడి పని దొరకని కుటుంబాలెన్నో ఉన్నాయి. దేశవ్యాప్తంగా గత 21 నెలల్లో 7.6 కోట్ల మందిని అనర్హులుగా గుర్తించి ఉపాధి కూలీల జాబితా నుంచి తొలగించినట్లు చెబుతున్నారు. గ్రామీణ పేదల కడుపులు నింపుతూనే నాణ్యమైన సామాజిక ఆస్తుల సృష్టికి బాటలు పరవాలన్నదే ఉపాధిహామీ వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశ్యం. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాపనుల కార్యక్రమంగా ఇది గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై గణనీయమైన ప్రభావం చూపుతుంది. దీనివల్ల పేద కూలీలు తమ జీవన ప్రమాణాలను మెరుగుపరచుకోగలరు. ఉపాధి దొరకడం వల్ల కొందరు కూలీలు తమ పిల్లలను బడికి పంపే అవకాశం లభిస్తుంది. ప్రజల కొనుగోలుశక్తి పెరిగినప్పుడు వస్తుసేవలకు డిమాండ్ ఎగబాకుతుంది. తద్వారా వాటిఉత్పత్తి కార్యకలాపాలు పుంజుకుంటాయి. దాంతో మరికొందరికి ఉపాధి అవకాశాలు అందివస్తాయి. ఇది ఒక కాలచక్రంగా కొనసాగి, కొన్నాళ్లకు దేశంలో పేదరికనిర్మూలన సాధ్యపడుతుంది. అందుకే ఉపాధి హామీకి గ్రామీణ పేదరిక నిర్మూలన పథకం అని పేరువచ్చింది. ఇకపోతే దక్షిణ భారతదేశంలో రైతుల జీవన సంక్షోభం మిన్నుముట్టుతుంది. ఎటుచూసినా ఆర్థిక సంక్షోభంఉంది. నేడు ప్రజాస్వామ్యవాదులు, లౌకికవాదులు, ఆర్థిక దోపిడీకి గురవుతున్న ఆదివాసీలు, దళితులు, మైనార్టీలు, బహుజనులు అందరూ కలిసి రాజ్యాంగం కల్పించిన హక్కుల కోసం పోరాడాల్సిన చారిత్రక సందర్భం ఆసన్నమైంది.

# పేదరిక నిర్మూలన అంకెల గారడీయేనా?

ఐ.పి.రావు

ఇటీవల కాలంలో కేంద్ర ప్రభుత్వం మనదేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించింది అని, త్వరలో 3వ ఆర్థిక వ్యవస్థగా రూపాంతరంచెందుతుంది అనితెలుపుతూ త్వరలో మూడోసారి అధికారం చేపట్టేందుకు వీలుగా ప్రణాళికలు సిద్ధం చేసుకుంటూ ముందుకు సాగుతోంది. తాజాగా ఢిల్లీలో జరిగిన బిజెపి జాతీయ సమావేశాల్లో ప్రధాని 25కోట్ల మంది ప్రజలను పేదరికం నుంచి బయటపడేశాం అని తెలిపారు. ఇది వాస్తవమేనా? అటువంటి సందర్భాల్లో మరెన్నో ఉచిత, సంక్షేమ పథకాలు ఎందుకు పెంచుతున్నారో ఏలుతున్నవారే తెలపాలి. దేశంలో రైతులు ఉద్యమాలతో దేశ రాజధాని దద్దరిల్లుతుంది. మరోవైపు ఉద్యోగ, కార్మికులు, నిరసనలు, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, అధిక ధరలు, హద్దుఅదుపు లేకుండా పెరుగుతున్నాయి. ఉపాధి లేక అనేక మంది విదేశీబాట పడుతున్నారు. యువత, విద్యార్థులు, పారిశ్రామికవేత్తలు వలసలు వెళుతున్నారు. దేశంలో కుల, మత జాతి, లింగ వివక్షతలు పెరుగుతుంది. గత పదినెలలుగా మణిపూర్‌లో అల్లర్లు తాజా ఉదాహరణ. బడ్జెట్లో ఉత్తరాది, రాష్ట్రాల కంటే దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని అనేక మంది గళమెత్తుతున్నారు. ఒక మతాన్నే భుజాన వేసుకుని వెళుతున్న పరిస్థితి. తినే తిండి, కట్టుకునే దుస్తులు మీద ఆంక్షలు. రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా పాలన చేస్తున్నారని తరచూ న్యాయస్థానాల్లో వాజ్యయాలు, మహిళలు బాలికలపై అఘాయిత్యాలు రోజురోజుకి పెచ్చరిల్లిపోతున్నాయి. ఇక కేంద్ర ప్రభుత్వంచే నియమించబడిన గవర్నర్లలో చాలామంది బిజెపియేతర రాష్ట్రాల్లో, ఆయా రాష్ట్రాలను ఇబ్బందిపెడుతున్నారు. తాజాగా కేరళ, ఢిల్లీ, తమిళనాడు రాష్ట్రాలు నిరసనలు. ఇక వివిధ విశ్వవిద్యాలయాల్లో గవర్నర్లు ఛాన్సలర్‌గా విచిత్ర ధోరణులు పురికొల్పడం దీంతో విద్యార్థులు నిరసనలు, దేశ సంపద కొందరి చేతుల్లో పెట్టే విధానాలు, కార్పొరేట్ వ్యక్తులకు బడా పారిశ్రామిక వేత్తలకు పెద్దపీట వేయడంపై ప్రజలు గరంగరంగా ఉంటున్నారు. పేదలకు దూరంగా విద్యావైద్య సేవలు, సెన్సెక్స్, నిఫ్టీ సూచీలు రికార్డుస్థాయిలో రాణించడం, దేశం అభివృద్ధి చెందుతున్నది అని తెలుపుతున్నారు. వాస్తవానికి ప్రజలకు కనీస అవసరాలు తీర్చుకోవడానికి కనీస వేతనాలు అందటం లేదు. పోషకాహారం లోపంతో బాధపడుతున్నవారి సంఖ్య మరింత పెరిగింది. నైపుణ్యాలు లేమితో యువత బాధపడుతున్నారు. రైతులు, విద్యార్థులు ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయి. వ్యవసాయ, పారిశ్రామిక రంగాలు అనుకున్నంత స్థాయిలో రాణించడం లేదు. కనీస మద్దతుధర చట్టరూపం ధరించ లేదు. కౌలు రైతులకు భరోసా లేదు. దేశీయ అంతర్జాతీయ స్థాయిలో వివిధ సంస్థలు మన దేశానికి ఇస్తున్న అనేక అంశాల్లో ర్యాంకులు దాదాపు అధ్వానంగా ఉంటున్నాయి. అయినప్పటికీ దేశం అభివృద్ధి చెందుతున్నది అని చెబుతూ, విగ్రహాలు ఏర్పాటు చేస్తూ ఇదే అభివృద్ధి అని నమ్మపలుకు తూ దేశ భవిష్యత్తును ప్రశ్నార్థకంగా చేస్తున్నారు. ఇకనైనా పౌర సమాజం వాస్తవాలు గ్రహించాలి. త్వరలో జరగబోయే ఎన్నికల్లో అప్రమత్తంగా ఉండాలి. విద్య, వైద్యరంగానికి, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు అందరూ కలిసి కృషి చేయాలి. కార్మిక కర్షకలోకం మేలు కోరే పార్టీలకు అండదండలు అందించాలి. అంకెల గారడీ చూసి మోసపోరాదు. కార్పొరేటీకరణ కాషా యీకరణ వ్యాపారీకరణకు వ్యతిరేకంగా నిలబడాలి. రాబోయే ఐదుసం వత్సరాలు కీలకం అంటూ ప్రస్తుతం పాలిస్తున్న పాలకులు తరచూ ప్రతి సందర్భంలోనూ మాట్లాడుతూ, మరొకసారి అవకాశం ఇవ్వండి అంటూ ప్రస్తావన చేస్తున్నారు. ఇక్కడే ప్రజలు, ఓటర్లు జాగరూకతతో మెలగాలి. అందుకే కాళోజీ నారాయణరావు ఓటు వేసే ముందు 'అభ్యర్థి ఏ పార్టీ వాడని కాదు, ఏ పాటివాడో చూడు, ఎన్నికంటే వెలగ బెట్టడం కాదు. ఇప్పటివరకూ ఏం చేసాడో చూడు. పెట్టుకునే టోపీ కాదు, మనకు పెట్టిన టోపీ చూడు. అని తెలిపారు. నిజమేకదా. వాస్తవాన్ని గుర్తించి ఓటు ద్వారా భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలి.

# అవయవ దానంపై అవగాహన పెంచండి

డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్

జమ నిషి చనిపోయిన తర్వాత మన భౌతిక శరీరానికి వీలున్నంత త్వరగా అంత్యక్రియలు చేయాలి. లేకపోతే బ్యాక్టీరియా వ్యాప్తి జరుగుతుంది. ఆ భౌతిక శరీర పరిసరాలలో ఉన్నవారికి ఇన్ఫెక్షన్ వచ్చే ప్రమాదం ఉంటుంది. మరణం తరువాత అప్పటి వరకు పిలువబడిన అతను, ఆమె, సర్, మేడం మొదలైన పదాలు స్థానంలో ఆ బాడీని తీసేయండి, ఆ శవసంస్కారం ఎప్పుడు అంటూ ఉంటారు. కనుక మరణానంతరం మన భౌతిక శరీరంపై బంధుమిత్రులకు ఎంత మమకారం ఉన్నా ఆ శవానికి తమ కుల, మత ధర్మాలను అనుసరించి అంత్యక్రియలు నిర్వహించక తప్పదు. అయితే ఇప్పుడు వైద్యశాస్త్రం బాగా అభివృద్ధి చెందింది. మొన్నటి వరకు మనకు బాగా పాపులర్‌అయింది 'రక్తదానం', (ప్లాస్ మా) దానం కూడా. ఈ రక్తాన్ని ఆరోగ్యవంతుల నుండి సేకరిస్తారు. బ్లడ్ బ్యాంకుల్లో సురక్షిత పద్ధతుల్లో బ్లడ్ గ్రూపులవారీగా నిలువచేసి సకాలంలో అవసరమైన రోగులకు అందించడం వల్ల లక్షలాది మంది బతికిబట్టకట్టగలిగారు. ముఖ్యంగా రక్తక్షీణత (హెమరోహజిక్), రక్తలేమి (ఎనిమియా) తలసేమియా, లుకేమియా, మొదలైన వ్యాధులతో బాధపడేవారికి యాక్సిడెంట్లు జరిగినప్పుడు, ఇతర సర్జరీల సమయంలో ఎంతో రక్తస్రావం జరుగుతుంది. అటువంటి వారికి ఈ రక్తదానంతో మళ్లీ జీవం పోయడంతో రక్తదాన పాత్ర చరిత్ర సృష్టించింది. ఈ విషయాన్ని ఛాలంజ్‌గా తీసుకొని కొన్ని బ్లడ్‌బ్యాంకులు, ఇతర అనేక స్వచ్ఛంద సంస్థలు విశేషకృషిచేసి లక్షలాది మంది ప్రాణాలు కాపాడారు. ఆ సేవ ఇప్పటికీ నిరంతరంగా కొనసాగుతుంది. అనేక మంది ప్రముఖుల, సంస్థల జన్మదినోత్సవం సందర్భంగా ప్రత్యేకంగా రక్తదాన శిబిరాలను నిర్వహిస్తున్నారు. ఈ క్యాంపుల్లో యువతీయువకులు, విద్యార్థులు, ఎన్‌సీసీ, యన్ఎస్ఎస్ మొదలైన వారు ఉత్సాహంగా పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేస్తున్నారు. ఇది శుభసూచకం. ఇటీవల, రక్తదానంతోపాటు 'అవయవ దానం' మొదలైనవి కూడా ఇప్పుడు బాగా ప్రచారంలోకి వస్తున్నాయి. వైద్య శాస్త్రంలో నూతన ప్రయోగాల ఫలితంగా మొక్కలకు అంటు కట్టినంత లాఘవంతో డాక్టర్లు సర్జరీలుచేస్తున్నారు. బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తుల నుంచి లేదా యాక్సిడెంట్ అయి మరణించిన వ్యక్తుల నుండి కీలకమైన శరీర అవయవాలను, వారికుటుంబ సభ్యుల అనుమతితో సేకరిస్తున్నారు. ఈ అవయాలను అవసరమైన వారికి సర్జరీ ద్వారా 'ట్రాన్స్‌ప్లాంట్ చేసి' ఆ రోగుల ప్రాణాలను కాపాడుతున్నారు. ముఖ్యంగా కళ్లు, గుండె, ఊపిరితిత్తులు, మూత్రపిండాలు మొదలైన కీలక అంగాల ట్రాన్స్‌ప్లాంటేషన్ సర్జరీలు బాగా ఊపందుకున్నాయి. ఈ అవయవాలను వీలైనంత వేగంగా సురక్షిత పద్ధతుల్లో భద్రపరచి, సుదూర ప్రాంతం



నుండి వివిధ రవాణా సాధనాల ద్వారా ట్రాఫిక్ జామ్ లేకుండా 'గ్రీన్ ఛానల్' ఏర్పరచి, అంబులెన్స్ ద్వారా, డ్రోన్ల ద్వారా తరలించి సకాలంలో హాస్పిటల్స్‌లో సర్జరీచేసి రోగులకు పునర్జీవితం ఇస్తున్నారు. అలాగే వైద్య విద్యార్థులకు ప్రయోగాల కోసం 'శవ దానం' అనే భావన కూడా ప్రజలలో బాగా పాపులర్ అవుతుంది. ప్రముఖ ప్రజాకవి కాళోజి తన పార్థివ దేహాన్ని కాకతీయ మెడికల్ కళాశాలకు ఇవ్వాలని ముందుగా నిర్ణయించారు. అలాగే వారి అభిమానులు వారి మాటను నిలబెట్టారు. అలాగే కమ్యూనిస్టు నాయకులు, ఇతర ప్రముఖులు కూడా ఇదే మార్గాన్ని అనుసరించారు. 'మానవ సేవే మాధవ సేవ' కనుక మన శరీరంలోని (రక్తం ప్లాస్మా, ఇతర శరీర అవయవాల దానం అవసరంలో ఉన్న వారికి సకాలంలో అందించడం ద్వారా ఎంతో మందిని బతికించటమే కాకుండా వారి శరీరంతో కలిసి దాతలు కూడా మరికొంత కాలం జీవించే అవకాశం ఉంటుంది. నిజానికి మరణానంతరం భౌతిక శరీరాన్నిదహనం చేసినా?సమాధి చేసినా? ప్రయోజనం లేదు. మనదేశంలో కుల, మత సంప్రదాయాల ప్రకారం తరతరాలుగా ఈ తంతు మన కుటుంబాలలో జరుగుతూనే ఉంది. ఒకప్పుడు సైన్స్ ప్రయోగాలు అంతగా అభివృద్ధి చెందలేదు. కానీ ఇప్పుడు సైన్స్ బాగా అభివృద్ధి చెందింది. కీలక అవయవాల ట్రాన్స్‌ప్లాంటేషన్ ఆపరేషన్లు విదేశాలలో ముందుగా ప్రాచుర్యంలోకి వచ్చింది. ఇప్పుడు అవయవ మార్పిడిని మనదేశంలో కూడా అనేక ముఖ్య నగరాలలో చేస్తున్నారు. మన హైదరాబాద్‌లో కొన్ని కార్పొరేట్ హాస్పిటల్స్, కొన్ని ప్రభుత్వ హాస్పిటల్స్‌లో కూడా తరచుగా జరుగుతున్నాయి. కానీ ఈ మరణం తరువాత 'భౌతిక శరీర దానాన్ని' గురించి శరీర అవయవ దానాల గురించి కానీ ఇంకా మన సంప్రదాయ సమాజంలో ప్రజలకు సరైన అవగాహన కల్పించవలసి ఉంది. 'అవయవ దానాల గురించి', శవదానాల గురించి చాలా మంది ప్రజలకు తెలియదు. కొద్ది మంది విద్యావంతులకే తెలుసు. కొంతమంది చదువుకున్న వారు కూడా కుటుంబ ఆచారాలు, మత ఆచారాల ప్రభావాలకు లోనై అవయవ దానాలకు, శవదానాలకు ముందుకు రావడం లేదు. అన్ని దానాల కన్నా ఈ 'అవయవ' దానాలు అవసరమైన వారికి ప్రాణం దానం చేస్తాయనే అవగాహన లేదు. ఇలా కుటుంబ సభ్యుని శరీరాన్ని హాస్పిటల్స్‌కు, మెడికల్ కాలేజీలకుఇస్తే దహనం చేస్తే ఖర్చు అవుతుందని ఇలా చేశారని బంధువులు, స్నేహితులు, లోకం ఏమనుకుంటుందోననే అపోహలో చాలా మంది ఉన్నారు. నిజానికి అవయవ దానం పట్ల విస్తృతంగా ప్రజలకు అవగాహన కల్పించాలి. యువతీ యువకుల విద్యా సిలబస్‌లో చేర్చాలి. వీటికి సంబంధించిన ప్రోసీజర్‌లో కూడా సరళత తీసుకురావాలి. ఈ విషయంలో మన రక్తసంబంధికులు, ఇతర బంధువుల సహకారం తప్పనిసరి. అప్పుడే ఇలాంటి కార్యక్రమాలు విజయవంతం అవుతాయి. ఈప్రచార కార్యక్రమాన్ని ఇంకా ఉధృతం చేయాలి. విద్యావంతులు, మేధావులు, రాజకీయ నాయకులు, సినిమా, నటీనటులు, క్రీడాకారులు, వైద్యులు, స్వచ్ఛంద సంస్థలు తరచుగా బహిరంగ సభలు పెట్టి ప్రజలకు ఈవిషయంలో అవగాహన పెంచాల్సిన బాధ్యత ఉంది. ఇందులో ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా పాత్ర చాలా శక్తివంతమైనది. ఈ ప్రచార, ప్రసార మాధ్యమాల ద్వారా ప్రజలకు ఎంత ఎక్కువ అవగాహన కల్పిస్తే అంత ప్రయోజనం ఈ సమాజానికి కలుగుతుంది.

# 'ఎయిమ్స్'లు 25న జాతికి అంకితం



## నేడు జమ్ము-కాశ్మీర్‌లో పర్యటించనున్న ప్రధాని మోడీ

### తర్వాత వరుస టూర్లు, ఎన్నికల సమరానికి సై

**హైదరాబాద్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :** దేశవ్యాప్తంగా విద్యను ప్రోత్సహించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం పలు ఆల్ ఇండియా మెడికల్ సైన్సెస్‌లకు అంకురార్పణ చేస్తోంది. ఈనెల 20న ప్రధాని మోడీ చేతుల మీదుగా పలు విద్యాసంస్థలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. దేశవ్యాప్తంగా జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు ఆయన సమర శంఖం పూరించేందుకు జమ్మూ పర్యటన కీలకం కానుంది. లోక్‌సభ ఎన్నికలతోపాటు, పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ దగ్గర పడుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం వేగం పెంచింది. ఎన్నికల షెడ్యూల్ రానుందనే అంచనాల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం వేగంగా పనులకు ప్రారంభోత్సవాలకు ముహూర్తం రెడీ చేసుకున్నది. ఎన్నికల కోడ్‌కు ముందే పలు ప్రాజెక్టులు, శంకుస్థాపనలకు రూ. 30,500 కోట్లతో ప్రధాని చేతుల మీదుగా జాతికి అంకితం చేసేందుకు ఈ నెల 20జమ్మూలో ప్రధాని పర్యటన కొనసాగించనున్నారు. జమ్మూకాశ్మీర్ కేంద్ర పాలిత ప్రాంతంగా ప్రకటించిన అనంతరం ప్రధాని మోడీ అక్కడ రెండోసారి పర్యటిస్తున్నారు. దేశంలో మూడు కొత్త ఐఐఎంలలో ఐఐఎం జమ్మూ, ఐఐఎం బోధ్‌గయా, ఐఐఎం విశాఖపట్నంలను జమ్మూనుంచి ప్రారంభించనున్నారు.

కేంద్రీయ విద్యాలయాలకు సంబంధించి 20 కొత్త భవనాలు, దేశవ్యాప్తంగా 13 నవోదయ విద్యాలయ భవనాలను కూడా ఆయన ప్రారంభించనున్నారు. ఇవే కాకుండా ఇతర సంస్థలనూ ప్రారంభిస్తారు. ఈ నెల 25న ప్రధాని మోడీ జమ్మూలో పర్యటించనున్నారు. అక్కడ పూర్తయిన ఎయిమ్స్‌ను ప్రారంభించనుండగా, దేశవ్యాప్తంగా అనేక విద్యా సంస్థలను అక్కడి నుంచే జాతికి అంకితం చేయనున్నారు. జమ్మూలో ఎయిమ్స్‌కు 2019 ఫిబ్రవరిలో మోడీ పునాదిరాయి వేయగా, ఇప్పటికి పూర్తయింది. దీని ప్రారంభంతో కాశ్మీర్, లేహ్ లడక్, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్ ప్రజలకు మెరుగైన వైద్య చికిత్స అందుబాటులోకి రానుంది. 48.1 కిలోమీటర్ పొడవైన బనిహాల్ సంగల్దాన్ రైల్వే సెక్షన్‌ను కూడా ఆయన ప్రారంభిస్తారు.

జమ్మూ విమానాశ్రయంలో కొత్త టెర్మినల్ భవనానికి కూడా ప్రధాని మోడీ శంకుస్థాపన చేయనున్నారు. ఈ కొత్త టెర్మినల్ 40వేల చదరపు మీటర్లలో విస్తరించి ఉన్నట్లు కేంద్రం ఇప్పటికే ప్రకటించింది. ఇందులో 2వేల మంది ప్రయాణీకులకు సేవలందనున్నాయి. జమ్మూ కత్రా నడుమ నిర్మించిన ఢిల్లీ అమృత్‌సర్, కత్రా ఎక్స్‌ప్రెస్ వే రెండు ప్యాకేజీలను, ఇతర ముఖ్య రహదారుల పనులకు ఆయన శంఖుస్థాపన చేస్తారు. జమ్మూలో కామన్ యూజర్ ఫెసిలిటీ పెట్రోలియం డిపోను అభివృద్ధి చేసే ప్రాజెక్టుకు రూ 677కోట్లతో ప్రారంభిస్తారు.

మార్చి రెండో వారంలో 2024 సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ విడుదల కానుందన్న అంచనా నేపథ్యంలో రాజకీయ పార్టీలు, ప్రభుత్వాలు అందుకు అనుగుణంగా అభివృద్ధి పనులకు క్యూ కడుతున్నారు. ఈ నేపథ్యంలో ఈ నెలనుంచి మార్చి 7 వరకు ప్రధాని మోడీ దేశవ్యాప్తంగా పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు.

25న ఎయిమ్స్‌లను జాతికి అంకితం చేసిన తర్వాత 28న విశాఖలో హెచ్‌పీసీఎల్ కార్యక్రమంలో పాల్గొనున్నారు. మంగళగిరి ఎయిమ్స్‌తో పాటు విశాఖలో నిర్మించిన మైక్రో బయోలజీ ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్, మొబైల్ ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్, పీఎం అభిజమ్ పథకంకింద నిర్మించిన 9 క్రిటికల్ కేర్ బ్లాకులను జాతికి అంకితం చేయనున్నారు.



## ఆదివాసీ మహిళ కావడం
# ముర్ముకు అనర్హతా?

### అందుకే రామాలయ ప్రారంభానికి ఆహ్వానించలేదు: రాహుల్ ఆరోపణ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19:** అయోధ్యలో రామాలయ ప్రారంభోత్సవ కార్యక్రమనికి ఆదివాసీ మహిళ, రాష్ట్రపతి ద్రౌపతి ముర్మును మోడీ సర్కార్ అనుమతించలేదని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ఆరోపించారు. యూపిలో ఆమెథి భారత్ జోడో నాయ్ యాత్రలో భాగంగా రాహుల్ గాంధీ పర్యటించారు. ద్రౌపపతి ముర్మని ఆదివాసి మహిళ అయినందునే ఈ కార్యాక్రమానిక ఆహ్వానించలేదని, అంత ఆర్బాటంగా నిర్వహించినా.. అక్కడ ఎవరైన దళితులు కనిపించారా అని ప్రజలను ప్రశ్నించారు. ఆ కార్యక్రమంలో ఎవరైనా రైతు, కార్మికులు చూశారని ఎక్కడ ఒబిసి ప్రజలు కనిపించలేదని అన్నారు. వ్యాపారవేత్తలంతా అక్కడే ఉన్నారు. అమితాబ్బన్, ఐశ్వర్యరాయ్, నరేంద్ర అక్కడే అక్కడే ఉన్నారని గుర్తు చేశారు. భారత్ అణగారిన వర్గాల వారితే మీది కాదు. మీరు పైకి మాత్రం భారత్‌మాతాకి జై అంటూ హెలికాప్టర్లలో తిరుగుతూ సొమ్ము చేసుకుంటారని కాషాయ పాలకులను ఉద్దేశించి రాహుల్ ఆరోపణలు గుప్పించారు. తాము అధికారంలోకి రాగనే కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పిస్తామని పునరుద్ఘాటించారు. రైతులను దేశ రాజధాని కిరాకుండా అడ్డుకుంటున్నారని వారేం గొంతెమ్మ కోరికలు కోరడంలేదు. కేవలం మద్దతు ధరకు భరోసా ఇవ్వాలని కోరుతున్నారు. అదేమి విషయంకాదని రాహుల్ పేర్కొన్నారు. తాము అధికారం చేపడితే కుల గణన నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. దేశవ్యాప్తంగా ఓబీసీ, దళితులు, గిరిజనుల శాతాన్ని నిర్ధారిస్తామని స్పష్టం చేశారు.



## ఎవరితో పొత్తు లేదు

### ఒంటరిగానే పోరు: మాయావతి

**లక్నో, ఫిబ్రవరి19:** బిఎస్పీనేత మాయావతి క్లారిటీ ఇచ్చారు. లోక్‌సభ ఎన్నికల్లో ఒంటరిగా పోరు చేయనున్నట్లు వెల్లడించారు. ఏ పార్టీతోను పొత్తు ఉండబోదన్నారు. తమ పార్టీ స్వంతంగానే ఎన్నికల బరిలో దిగుతుందన్నారు. ఎన్నికల వేళ వస్తున్న ఊహాగానాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆమె తమ పార్టీ కార్యకర్తలను హెచ్చరించారు. తన ఎక్స్ అకౌంట్‌లో ఆమె దీనిపై ఓ పోస్టు చేశారు. తమ పార్టీపై కొందరు పొత్తు గురించి రూమర్లు చేస్తున్నారని, అంటే తమ ప్రమేయం లేకుండా ఎవరు గెలువరన్న విషయం స్పష్టం అవుతోందని ఆమె అన్నారు. ప్రజల ప్రయోజనం, సంక్షేమం కోసం రాబోయే ఎన్నికల్లో ఒంటరిగానో పోటీ చేయనున్నట్లు మాయావతి తెలిపారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో సమాజ్‌వాది పార్టీతో బిఎస్పీ పొత్తు పెట్టుకున్న విషయం తెలిసిందే.

## ఇడి విచారణకు కేజ్రీవాల్ మళ్లీ గైర్హాజర్

**హైదరాబాద్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా సంచలనంరేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంకు సంబంధించి కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఇడి) విచారణకు ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ వరుసగా ఆరవసారి కూడా దుమ్మా కొట్టారు. మూడు రోజుల క్రితం ఇడి అధికారులు కేజ్రీవాల్‌కు తాఖీదులు జారీచేసి సోమవారం నాడు తమ కార్యాలయానికి విచారణకు రావాలని కోరడం తెలిసిందే. ఇంతకు ముందు ఐదుసార్లు ఇడి అధికారులు ఇలాగే నోటీసులు ఇవ్వగా ఒక్కసారి కూడా కేజ్రీవాల్ హాజరుకాని విషయం విదితమే. అయితే ఆరవసారి తాఖీదులకు తప్పకుండా రావాలని ఇడి కోరగా దీనిపై ఆ సమయంలో స్పందించని కేజ్రీవాల్ సోమవారం ఉదయం తాను విచారణకు రావడంలేదని ఇడికి సమాచారం పంపారు. ఐదవసారి విచారణకు కేజ్రీవాల్ హాజరు కాకపోవడంతో వారం రోజుల క్రితం ఇడి అధికారులు రౌస్ అవెన్యూ కోర్టులో ఢిల్లీ సిఎంకు వ్యతిరేకంగా పిటిషన్ దాఖలు చేయగా దీనిపై న్యాయస్థానం కేజ్రీవాల్‌కు సమన్లు జారీ చేసింది. కోర్టు సమన్లతో కేజ్రీవాల్ వర్చువల్‌గా విచారణలో పాల్గొన్నారు. దీనిపై రౌస్ అవెన్యూ కోర్టు తదుపరి విచారణను మార్చి 16వ తేదీకి వాయిదా వేసింది. ఇదే సమయంలో ఈడీ అధికారులు కేజ్రీవాల్‌కు సమన్లు జారీ చేయగా దీనిపై ఆయన మండిపడ్డారు.

ఇదే విషయమై విచారణ కోర్టులో వుండగా అధికారులు తనకు ఎలా సమన్లు జారీ చేస్తారని ప్రశ్నించారు. తన హాజరీకి సంబంధించి కోర్టులో ఏ విషయం తేలేవరకు తాను ఇడి విచారణకు హాజరుకాబోనని ఢిల్లీలో జరిగిన మీడియా సమావేశంలో తెలిపారు. కోర్టుకు వెళ్లింది ఇడి అధికారులేనని, తాను వెళ్లలేదని ఆయన స్పష్టం



చేశారు. కాగా ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఇడి అధికారులు గత ఏడాది ఏప్రిల్ నెలలో తొమ్మిది గంటల పాటు మొదటిసారి విచారించారు. ఆ తరువాత ఆయన విచారణకు రావడం లేదు. ఇదే కేసులో ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాతో పాటు ఆప్ ఎంపి సంజయ్ సింగ్‌లు ఏడాదికి పైగా జైల్లో వున్నారు.

## కర్ణాటక సిఎం సిద్ధరామయ్యకు ఊరట

### రాష్ట్ర హైకోర్టు ఆదేశాలపై స్టే ఇచ్చిన సుప్రీంకోర్టు

**హైదరాబాద్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :** రహదారులను దిగ్భంధించి ప్రజలకు అసౌకర్యం కల్పించారని కర్ణాటక సిఎం సిద్ధరామయ్యపై నమోదైన కేసులో సుప్రీంకోర్టు స్టే విధించింది, దీంతో ఆయనకు భారీ ఊటర లభించనట్లయింది. ఈ కేసులో ఆయనతోపాటు ఇతరులపై హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను సుప్రీంకోర్టు నిలుదల చేస్తూ స్టే ఇచ్చింది.

గత బిజెపి ప్రభుత్వ హయాంలో గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి కేఎస్ ఈశ్వరప్ప సొంత గ్రామంలో చేసిన పనులకు 40శాతం కమిషన్ డిమాండ్ చేశారని ఆరోపిస్తూ సంతోష్ పాటిల్ అనే కాంట్రాక్టర్ ఆత్మహత్య చేసుకున్న ఘటన సంచలనం సృష్టించింది. దీంతో సిఎం రాజీ నామా చేయాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. ఇందులో భాగంగా అప్పటి సిఎం బసవరాజ్ బొమ్మై నివాసాన్ని ముట్టడించేందుకు సిద్ధ రామయ్యతోపాటు ఆ పార్టీకి చెందిన సీనియర్ నేతలు మార్చ్‌చేశారు. రహదారులను దిగ్బం ధించి ప్రయాణీకులకు అసౌకర్యం కల్పించారని పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసును కొట్టివేయాలని సిఎం చేసిన అభ్యర్ధనను ఆ రాష్ట్ర హైకోర్టు త్రోసిపుచ్చింది. నిబంధనలు అందరికీ సమానమేనని సూచించింది.

కీలక వ్యాఖ్యలు చేసి ప్రజాప్రతినిధులు మినహాయింపు ఏమీ కాదని వ్యాఖ్యానించింది. రూ. 10వేల జరిమానా విధించింది. ఈ క్రమంలోనే హైకోర్టు ఆదేశాలనుంచి ఆయనకు సుప్రీంకోర్టు ఊటర కల్పించేలా స్టేను ఇచ్చింది.

## గిరిజన తెగల మధ్య చెలరేగిన హింస



### పపువా న్యూగునియాలో 64 మంది మృతి

**పోర్ట్ మోర్సీబీ, ఫిబ్రవరి 19:** పపువా న్యూగునియా దేశంలో జరిగిన హింసలో 64 మంది మృతి చెందారు. ఆ దేశంలోని పర్వత శ్రేణుల్లో ఉండే రెండు గిరిజన తెగల మధ్య ఘర్షణ జరిగింది. ఓ దళం తమ వద్ద ఉన్న ఆయుధాలతో.. మరో తెగపై కాల్పులు జరిపింది. ఎంగ్వా ప్రావిన్సులో ఈ రక్తపాతం చోటుచేసుకున్నది. పర్వత ప్రాంతాల్లో చాలాకాలం నుంచి వర్గపోరు నడుస్తోంది. అయితే గత వారం చివరలో జరిగిన హింస మరీ దారుణమని అధికారులు చెబుతున్నారు. అక్రమంగా ఆ దీవిలో ఆయుధాలు వచ్చినట్లు అనుమానాలు వ్యక్తం అవుతు న్నాయి. దీంతో స్థానిక గిరిజన తెగల మధ్య ఘర్షణ మొదలైంది. రాజధాని పోర్ట్‌మోర్స్‌బీకి 600 కిలో మీటర్ల దూరంలో ఉన్న వాబాగ్ పట్టణంలో ఎక్కడ చూసినా మృతదేహాలు ఉన్నాయి. ఆ మృతదేహాలను పోలీసులు సేకరిస్తున్నారు. హైల్యాండ్స్ ప్రాంతంలో జరిగిన హింసలో ఇదే అతిపెద్ద ఘటన అని అధికారి జార్జ్‌కాకస్ తెలిపారు. హింసాత్మక ఘటనకు చెందిన గ్రాఫిక్ విడియోలు పోలీసులకు చేరాయి. కాల్పులు జరిగిన ప్రాంతానికి చెందిన ఫోటోలు కూడా రిలీజ్ అయ్యాయి. ట్రక్కుల్లో మృతదేహాలను లోడ్ చేస్తున్న దృశ్యాలు కలిచివేస్తున్నట్లు అధికారులు చెప్పారు.

భూమి, సంపద కోసం గిరిజనుల మధ్య గొడవ జరుగుతోంది. అయితే గత యేడాది మూడు నెలలపాటు ఆ ప్రాంతంలో లాక్‌డౌన్ కూడా విధించారు. హింస నేపథ్యంలో అక్కడ కర్ఫ్యూ, ప్రయాణ ఆంక్షలు విధించారు. గత యేడాది ఆగస్టులో కూడా అక్కడ భారీ హింస చోటుచేసుకున్నది. ఇటీవల జరిగిన కొట్లాటలో సుమారు 17 గిరిజన తెగలకు ప్రమేయం ఉన్నట్లు తెలుస్తోంది. పపువా న్యూ గునియాలో జరిగిన ఊచకోతపై పొరుగు దేశం ఆస్ట్రేలియా విచారం వ్యక్తంచేసింది. ఆ మారణహోమం చాలా కలవరపెడుతున్నట్లు తెలిపింది.

## కాంగ్రెస్‌కు 15 ఎంపి సీట్లు కేటాయిస్తాం

### సీట్ల సర్ధుబాటు కుదిరితే రాహుల్ న్యాయయాత్రలో పాల్గొంటాం: అఖిలేష్ యాదవ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** భారతీయ జనతాపార్టీ కేంద్రంలో అధికారంలోకి రాకుండా అడ్డుకుంటామని, అందుకోసం తమ పార్టీ కాంగ్రెస్‌కు 15 లోక్‌సభ స్థానాలు కేటాయించేందుకు సిద్ధంగా ఉన్నట్లు సమాజ్‌వాద్ పార్టీ ప్రకటించింది. తమ రెండు పార్టీల మధ్య పొత్తు కుదిరితే, మిగతా స్థానాల్లో పోటీ చేసేందుకు కాంగ్రెస్ వీలుండదని ఆ పార్టీ స్పష్టంచేసింది. తమ షరతును అంగీకరిస్తేనే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో న్యాయ యాత్రలో పాల్గొంటామని సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్ వాదీ పార్టీ సోమవారం స్పష్టం చేశారు. కాంగ్రెస్‌తో సీట్ల పంపకంపై పలుమార్లు చర్చలు జరిపామని, అనేక జాబితాలను కూడా మార్చుకున్నామని ఆయన తెలిపారు. ఇదిలా ఉండగా, ఆదివారం రాహుల్ యాత్ర ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్‌రాజ్ నుంచి ప్రారంభమైంది.

యాత్రలో ఎఐసిసి చీఫ్ మల్లికార్జున ఖర్గే బాబు గంజ్ యాత్రలో జరిగే బహిరంగ సభలో పాల్గొంటారని కాంగ్రెస్ పార్టీ కమ్యూనికేషన్స్ ఇంచార్జ్, ఎఐసిసి ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ వెల్లడించారు. రాహుల్ యాత్రలో అఖిలేష్‌యాదవ్ పాల్గొంటారన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తంచేశారు.

ఇదిలా ఉండగా, బిజెపిని నిలువరించడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ సారథ్యంలో ఇండియా కూటమి ఏర్పడింది. అయితే, సీట్ల సర్దుబాట్లు జరగక పోవడంతో పశ్చిమబెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ సొంతంగా పోటి చేస్తుందని పార్టీ అధ్యక్షురాలు, సిఎం మమతా బెనర్జీ ప్రకటించిన విషయం తెలిసిందే.

## అమెరికాలో కాల్పులు

### ఒకరు మృతి, ఐదుగురికి గాయాలు




**వాషింగ్టన్, ఫిబ్రవరి 19:** ఇండియానా పోలీస్ నగరంలో వాఫెల్ హౌజ్ రెస్టారెంట్‌లో ఫైరింగ్ జరిగింది. ఆగంతకుడు జరిపిన కాల్పుల్లో ఒకరు మృతిచెందగా మరో అయిదుగురు గాయపడ్డారు. ఆరుగురికి తూటా గాయాలుండగా ఏరియా ఆస్పత్రిలో ఓ మహిళ మృతిచెందినట్లు అధికారులు చెప్పారు.మరో మహిళ పరిస్థితి విషమంగా ఉందన్నారు.రెండు గ్రూపుల మధ్య జరిగిన గొడవల వల్లేఈ కాల్పులు చోటు చేసుకున్నాయని సాక్షులు చెపుతున్నారు. ఇప్పటివరకు పోలీసులు ఎవర్ని అరెస్టు చేయలేదు.

## 77 యేళ్లకు ఎగిరిన మువ్వన్నెల జెండా

### సంబరాలు చేసుకొంటున్న గ్రామస్థులు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19:** స్వాతంత్ర్యం వచ్చి 77 యేళ్ల పూర్తయినా ఇంకా దేశంలో కొన్ని ప్రాంతాలు జనజీవన స్రవంతిలో కలవకుండా ఉన్నాయి. అందులో కొన్ని గిరిజన, ఆదివాసీ గూడాలు ఉండగా మరికొన్ని నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలు కూడా ఉన్నాయి. ఈ క్రమంలోనే స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి జాతీయ జెండా ఎగరని ఒక ఊరిలో తాజాగా మువ్వన్నెల పతాకం ఎగిరింది. దీంతో ఆ గ్రామస్తులు ఆనందంతో సంబరాలు చేసుకుంటున్నారు. అయితే అది మావోయిస్టుల చెరలో ఉన్న గ్రామం కావడం గమనార్హం. చత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలోని పువర్తి గ్రామం ఇప్పుడు వార్తల్లో నిలిచింది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మొట్టమొదటిసారి ఆ పువర్తి గ్రామంలో జెండా ఎగిరింది. ఇది మావోయిస్ట్ ప్రభావిత ప్రాంతమైన ఈ పువర్తి మావోయిస్ట్ అగ్రనేత హిడ్మా స్వగ్రామం కావడం గమనార్హం. ఇక ఆ గ్రామంలో ప్రభుత్వానికి సమాంతరంగా మావోయిస్టులు ప్రభుత్వాన్ని నడిపేవారు. దీంతో ఆ ప్రాంతంలోకి వెళ్లాలంటేనే పోలీసులు వెనక్కి తగ్గేవారు. ఇక హిడ్మా కోసం పోలీసులు ఎన్నో ఆపరేషన్లు చేపట్టినా వాటి నుంచి తప్పించుకుని పోలీసులకు సవాల్ విసిరేవారు. ఈ క్రమంలోనే పువర్తి చుట్టుపక్కల పోలీస్ చెక్‌పోస్టులు ఏర్పాటు చేస్తూ క్రమంగా ముందుకెళ్లిన భద్రతా బలగాలు చివరికి ఆ గ్రామలోకి వెళ్లి అక్కడ జెండా ఎగురవేశాయి.

## శక్తిమంతమైన పాస్‌పోర్టుల జాబితాలో తగ్గిన భారత్ ర్యాంక్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19:** ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన పాస్‌పోర్టుల జాబితాలో భారత్ ర్యాంకు పతనమైంది. గతేడాదితో పోలిస్తే ఒక్క స్థానం పతనమై 84వ ర్యాంకు నుంచి 85వ ర్యాంకుకు పడిపోయింది. ప్రఖ్యాత హెన్లీ పాసపోర్టు ఇండెక్స్ 2024 నేడు విడుదలైంది. ఈ సూచీలో భారత్ ర్యాంకు పడిపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. ఎందుకంటే గతేడాది భారత్ పాస్‌పోర్టుతో 60 దేశాలకు వీసాతో పని లేకుండా వెళ్లే వీలుండేది. ఈ యేడాది ఆ సంఖ్య 62 దేశాలకు పెరిగినప్పటికీ, ర్యాంకింగ్స్‌లో భారత స్థానం పతనమైంది. భారత పర్యాటకులు వీసా లేకుండానే రావచ్చంటూ గత కొన్ని నెలల వ్యవధిలోనే ఇరాన్, మలేసియా, థాయ్‌లాండ్ దేశాలు కూడా ప్రకటించాయి. ఇక, హెన్లీ పాస్‌పోర్ట్ ఇండెక్స్ 2024 జాబితాలో ఫ్రాన్స్ నెంబర్‌వన్‌గా నిలిచింది. ఫ్రాన్స్ పాస్‌పోర్టు ఉంటే 194 దేశాలకు వీసా లేకుండానే వెళ్లొచ్చు. ఈ జాబితాలో జర్మనీ, ఇటలీ, జపాన్, సింగపూర్, స్పెయిన్ కూడా పైవరుసలో ఉన్నాయి.

అదే సమయంలో హెన్లీ పాస్ పోర్ట్ ఇండెక్స్ జాబితాలో పాకిస్తాన్ స్థానంలో ఎలాంటి మార్పు లేదు. గతేడాది పాకిస్తాన్ 106వ స్థానంలో ఉండగా, ఇప్పుడు అదే స్థానంలో ఉంది. మరో పొరుగుదేశం బంగ్లాదేశ్ 101 నుంచి 102వ ర్యాంకుకు పడిపోయింది. ఆశ్చర్యకరమైన అంశం ఏమిటంటే ఇటీవల భారత్‌తో సై అంటే సై అంటున్న మాల్దీవులు హెన్లీ పాస్‌పోర్టు జాబితాలో 58వ ర్యాంకులో కొనసాగుతోంది. మాల్దీవుల పాస్‌పోర్టుతో 96 దేశాలకు వీసా లేకుండా నిరభ్యంతరంగా వెళ్లి రావచ్చు.

## యుపి శరవేగంగా అభివృద్ధి చెందుతోంది: మోడీ

**లక్నోఫిబ్రవరి 19:** ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలో శరవేగంగా అభివృద్ధి చెందుతోందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్‌తో యూపీలో పరిస్థితులు మారిపోయాయని పేర్కొన్నారు. ప్రధాని మోడీ యూపీ పర్యటనలో భాగంగా .. లక్నోలోని ఉత్తరప్రదేశ్ ఇన్వెస్టర్ సదస్సులో మోడీ పాల్గొన్నారు.గ్రౌండ్ బ్రేకింగ్ 4వ ఎడిషన్‌ను ప్రధాని మోడీ ప్రారంభించారు. ఈ సందర్భంగా పీఎం మోడీ మాట్లాడారు. గడిచిన 7 ఏళ్లలో యూపీలో అద్భుతమైన అభివృద్ధి జరిగిందని అన్నారు.రెడ్ టేప్ సంస్కృతి పోయి.. రెడ్ కార్పెట్ సంస్కృతి వచ్చిందని చెప్పారు. యూపీలో పెట్టుబడులు పెట్టడానికి పలు కంపెనీలు ముందుకొస్తున్నాయని మోడీ తెలిపారు. భారత్‌లో అభివృద్ధిపై విదేశాల్లో చర్చ జరుగుతోందని అన్నారు. అన్ని వర్గాలు అభివృద్ధిచెందుతాయి. ఇది తమ గ్యారెంటీ అని మోడీ స్పష్టంచేశారు. అంతకు ముందు ఉత్తర ప్రదేశ్‌లోని సంభాల్ పరిధిలోని ఐంచోడ కాంబోహ్‌లోని శ్రీకల్కి ధామ్ ఆలయానికి ప్రధాని నరేంద్ర మోడీ శంకుస్థాపన చేశారు.

## దేశంలో కరోనా తాజా కేసులు-110

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి19:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 110 కేసులు నమోదయ్యాయి. కరోనా కారణంగా మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,28,163కు చేరింది.

## చండీగఢ్ మేయర్ ఎన్నికపై 'సుప్రీం' సీరియస్!

**న్యూఢిల్లీ, పిబ్రవరి 19:** చండీగఢ్ మేయర్ ఎన్నికల్లో బ్యాలెట్ పత్రాలను తారుమారు చేశారన్న కేసులో సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది.ఎన్నికల ప్రక్రియలో జోక్యం చేసుకున్నందుకు చండీగఢ్ రిటర్నింగ్ అధికారి అనిల్ మసీహ్‌ను ప్రాసిక్యూట్ చేయాలని పేర్కొంది. ఆయన్ను రేపు విచారణకు రావాలని తెలిపింది. అంతేకాక మేయర్ ఎన్నికలకు సంబంధించిన పత్రాలను రేపు సుప్రీంకోర్టుకు తీసుకురావాలని ఆదేశించింది.అందుకోసం ఒక జ్యుడిషియల్ అధికారిని నియమించాలని పంజాబ్, హరియాణా హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్‌ను ఆదేశించింది. జ్యుడిషియల్ అధికారి, రికార్డులకు భద్రత కల్పించాలని తెలిపింది. రేపు మధ్యాహ్నం 2గంటలకు బ్యాలెట్ పేపర్లు, ఓట్ల లెక్కింపు మొత్తం వీడియో రికార్డింగ్‌ను పరిశీలిస్తామని పేర్కొంది. చండీగఢ్ మేయర్ ఎన్నికల్లో అవకతవకలు జరిగాయయిన దాఖలైన పిటిషన్‌పై సోమవారం విచారణ జరిపింది. అయితే రిటర్నింగ్ అధికారిని సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి క్రాస్ ఎగ్జామినేషన్ చేయడం స్వతంత్ర భారత చరిత్రలో ఇదే తొలిసారి కావడం విశేషం.చండీగఢ్ మేయర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి అనిల్ మసీహ్ అత్యన్నత న్యాయస్థానం ఎదుట హాజరయ్యారు. విచారణ సందర్భంగా సిజెఐ డివై చంద్రచూడ్, జేబీ పార్దివాలా, మనోజ్ మిశ్రాతో కూడిన ధర్మాసనం అనిల్ మసీహ్‌ను పలు ప్రశ్నలు సంధించింది. నిజాయితీ సమాధానాలు చెప్పకుంటే తనపై విచారణ చేయిస్తామని హెచ్చరించింది. మేము వీడియో చూశాము, బ్యాలెట్ పేపర్లపై క్రాస్‌మార్కులు వేస్తూ కెమెరాను చూసి ఏం చేస్తున్నారు. ఎందుకు వేశారనని ప్రశ్నించింది.ఎనిమిది బ్యాలెట్ పత్రాలపై క్రాస్ మార్కులు వేసినట్లు అంగీకరించిన రిటర్నింగ్ అధికారి.. చెడిపోయిన బ్యాలెట్ పత్రాలను వేరుచేయవలసి ఉన్నందున అలా చేశానన్నారు. మీరు ఎందుకు బ్యాలెట్ పత్రాలు పాడు చేశారని సంతకం మాత్రమే చేయడమే మీబాధ్యత ఇతర గుర్తులు వేయవచ్చని నిబంధన ఎక్కడ ఉన్నదని ప్రశ్నించారు? అనంతరం చండీగఢ్ అడ్మినిస్టేషన్ తరఫున వాదిస్తున్న సొలిసియేటర్ జనరల్ ఆఫ్ ఇండియా తుషార్ మెహతావైపు తిరిగి రిటర్నింగ్ అధికారి



నిల్ మసీహ్‌ను రేపు మళ్లీ ప్రాసిక్యూట్ చేయాలనఇన ఉంది. ఎన్నికల ప్రక్రియలో ఆయన జోక్యం కల్గింగించుకుంటున్నాడని సీజేఐ పేరొకన్నారు. తాజా ఎన్నికకలు నిర్వహించే బదులు కొత్త రిటర్నింగ్ అధికారితో ఓట్లను లెక్కించాలని తొలుత ప్రతిపాదించారు. బ్యాలెట్ పత్రాలను పరిశీలించిన తర్వాత ఈ అంశంపై నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు.

## సందేశ్ ఖాలీ కేసులో పార్లమెంటరీ కమిటీ దర్యాప్తుపై సుప్రీం స్టే

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 19:** సందేశ్ ఖాలీ కేసులో పశ్చిమ బెంగాల్ ఉన్నతాధికారులకు లోక్‌సభ సెక్రటేరియట్ ఇచ్చిన నోటీసులను సుప్రీం కోర్టు నిలిపివేసింది. బెంగాల్ ప్రభుత్వం చేసిన అభ్యర్థన మేరకు కోర్టు దీనిపై స్టే ఇచ్చింది. పశ్చిమ బెంగాల్‌లో రాజకీయ దుమారం రేపుతున్న సందేశ్‌ఖాలీ వ్యవహారంలో కీలక పరిణామం చోటు చేసుకుంది.ఈ కేసు పార్లమెంటరీ కమిటీ చేపట్టిన దర్యాప్తుపై సుప్రీం కోర్టు స్టే ఇచ్చింది.దీనిపై లోక్‌సభ సెక్రటేరియట్, కేంద్ర హోంశాఖకు సర్వోన్నత న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది.మహిళలపై రాజకీయ నాయకులు, గూండాలు లైంగిక వేదింపులకు పాల్పడుతున్నారని ఆరోపణలతో సందేశ్‌ఖలీలో గత కొద్దిరోజులుగా ఆందోళనలు జరుగుతున్న విషయం తెలిసిందే. ఇటీవల బాధితులను కలిసేందుకు వెళ్తుండగా చోటు చేసుకున్న ఘర్షణల్లో బెంగాల్ బిజెపి అధ్యక్షుడు. ఎంపి సుకాంత మంజుందార్ గాయపడ్డారు. దీంతో ఆయన లోక్‌సభ సచివాలయానికి ఫిర్యాదు చేశారు.ఈ



ఫిర్యాదు ఆధారంగా దర్యాప్తు చేపట్టిన లోక్‌సభ సెక్రటేరియట్ ప్రివిలేజెస్ కమిటీ..పశ్చిమ బెంగాల్ చీఫ్ సెక్రటరీ, రాష్ట్ర డిజిపి ఇతర ఉన్నతాధికారులకు నోటీసులు జారీచేసింది. సోమ వారం కమిటి ఎదుట హాజరుకావాలని ఆదేశించించింది.ఈ పిటిషన్‌పై నేడు దర్యాప్తు చేపట్టిన అత్యుత్తమ న్యాయస్థానం.. నాలుగు వారాల్లోగా స్పందన తెలియజేయాలంటూ లోక్‌సభ సెక్రటేరియట్, బిజెపి ఎంపి సుకాంత, కేంద్ర హోంశాఖకు నోటీసులు జారీ చేసింది.





# జగనన్నకు చెబుదాం-స్పందనకు 383 అర్జీలు

**ఉమ్మడితూర్పుగోదావరిజిల్లా బ్యూరో ఫిబ్రవరి 19, ప్రభాతవార్త**

ప్రతి సోమవారం నిర్వహిస్తున్నా జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమంలో అందిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ డా కృతికాశుక్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ స్పందన సమావేశ మందిరంలో జిల్లాస్థాయి జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా.. డీఆర్వో డి.తిప్పే నాయక్, హౌసింగ్ పీడీ ఎన్వీవీ సత్యనారాయణ, డీఆర్డీఏ పీడీ కె.శ్రీరమణిబీ సీపీవో పీ.త్రీనాథ్, కాకినాడ డీఎల్డీవో పి నారాయణ మూర్తిలతో కలిసి హాజరై జిల్లాల నలుమూలల నుంచి వచ్చిన ప్రజల వినతులను స్వీకరించారు. ఈ అర్జీలను సత్వరం పరిష్కారించ వలసిందిగా ఆయా శాఖల అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేసారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అమలుచేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, రెవెన్యూ, పౌర సరఫరాల సేవలు, నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు పథకం కింద పట్టాల పంపిణీ, ఇళ్ల మంజూరు, పెన్షన్లు, సర్వే, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, భూ వివాదాలు తదితరాలకు సంబంధించి మొత్తం-383 అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో అందిన ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీలించి నాణ్యమైన పరిష్కారం ఇవ్వాలన్నారు. ముఖ్యంగా ఒకే అంశంపై మళ్ళీ మళ్ళీ అర్జీలు నమోదు కాకుండా అర్జీలపై అధికారులు దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ వివిధ సెక్షన్ల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఖోఖో బాలికల జుట్టుకు 3వ స్థానం

- క్రీడాకారులను అభినందించిన జిల్లా కలెక్టర్ డా కృతికాశుక్లా.

**ఉమ్మడితూర్పుగోదావరిజిల్లా బ్యూరో ఫిబ్రవరి 19,ప్రభాతవార్త**


రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఆడుదాం ఆంధ్రా క్రీడ పోటీల్లో భాగంగా ఈనెల 09 నుంచి13 వరకు విశాఖపట్నంలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో కాకినాడ జిల్లాకు సంబంధించి కాకినాడ పట్టణం జయప్రకాష్ నగర్, సచివాలయం-3కి చెందిన ఖోఖో బాలికల జుట్టు మూడో స్థానం సాధించారు. ఈ నేపథ్యంలో సోమవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో జరుగుతున్న స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా.. జిల్లా అధికారులతో కలిసి ఖోఖో క్రీడాకారులు, కోచ్ లను ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యతో పాటు క్రీడలను ఎంతగానో ప్రోత్సహిస్తోందని ఇదే స్ఫూర్తి, పట్టుదలతో ఉన్నత స్థానానికి చేరుకునేందుకు ప్రయత్నించాలని కలెక్టర్.. క్రీడాకారులకి సూచించారు. కార్యక్రమంలో ఆడుదాం ఆంధ్రా కాకినాడ జిల్లా ఇన్చార్జి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి జీవీవీవీ.ప్రసాద్ రావు, ఆడుదాం ఆంధ్రా జిల్లా సమన్వయకర్త పీ.అప్పలనాయుడు, ఇన్చార్జి జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారి వీ.సతీశ్ కుమార్, ఖోఖో శిక్షకుడు ఎం.వాసు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# అమ్మవారి నూతన ఆలయ ప్రతిష్టా మహోత్సవం.

**మామిడికుదురు.ఫిబ్రవరి 19 ప్రభాతవార్త.**


మామిడికుదురు మండలం లూటుకుర్రు గ్రామం ధనమ్మపేటలో నూతనంగా నిర్మించిన ఆలయం నందు శ్రీధనమ్మతల్లి అమ్మవారి విగ్రహ పునఃప్రతిష్టా మహోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా గణపతి పూజ, పుణ్యాహవచనం, పంచగవ్యప్రాశన, ప్రాతఃకాల పూజలు, ఆలయ ప్రదక్షిణ, శుద్ధి, ఆలయ ప్రవేశము, గర్తన్యాస,రత్నన్యాస, ధాతున్యాస, బీజన్యాసములు, ఆవాహిత దేవతా హెూమములు అనంతరం అమ్మవారి దివ్య మంగళ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలు బ్రహ్మశ్రీ వారణాసి హనుమత్ శర్మ బ్రహ్మత్వంలో వేదపండితులచే శాస్త్రోక్తంగా జరిగాయి. గాడి సత్తిబాబు,సరోజిని దంపతులతో పాటు గ్రామస్తులు,మహిళలు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.విగ్రహ ప్రతిష్ట సందర్భంగా ఆలయం వద్ద భారీ స్థాయిలో అన్నసమారాధన జరిగింది.



# జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కు ఘన స్వాగతం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ విశాఖపట్నం నుంచి రాజమండ్రి ఎయిర్పోర్ట్ కు ప్రత్యేక విమానంలో సోమవారం రాత్రి 7 గంటల40 నిమిషాలకు చేరుకున్నారు. రాజమండ్రి ఎయిర్పోర్ట్ లో జనసేన నాయకులు జనసైనికులు పెద్ద సంఖ్యలో చేరుకుని జనసేనని పవన్ కు ఘన స్వాగతం పలికారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలు నుంచి వచ్చిన నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జిలు పవనకు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జనసేన అధ్యక్షులు కందుల దుర్గేష్, రాజనగరం జనసేన ఇంచార్జ్ బత్తుల బలరామకృష్ణ, రాజమండ్రి సిటీ ఇంచార్జ్ అత్తి సత్యనారాయణ, రాజమండ్రి నగర జనసేన అధ్యక్షులు వై శ్రీను తదితరులు పవన్ కు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.



# ప్రజా సమస్యలు తెలుసుకొని పరిష్కరిస్తా...

- అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ల పట్టాలను అందించేలా కృషి చేస్తా ..

- మంత్రి వేణుగోపాలకృష్ణ

**ఉమ్మడితూర్పుగోదావరిజిల్లా బ్యూరో ఫిబ్రవరి 19, ప్రభాతవార్త**

రాజమండ్రి రూరల్ నియోజక వర్గంలో సుదీర్ఘ కాలంగా అపరిష్కృతంగా ఉన్న పారిశుద్ధ్య పనులు కారణంగా ప్రజల సమస్యను పరిష్కరించే దిశగా స్వచ్ఛత మన బాధ్యత ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామని జిల్లా ఇన్చార్జి మంత్రి రాష్ట్ర బీసీ సంక్షేమ సమాచార పౌర సంబంధాలు సినిమా ఆటోగ్రఫీ శాఖ మంత్రి, రాజమండ్రి నియోజకవర్గం సమన్వయ కర్త చెల్లు బోయిన శ్రీనివాస వేణుగోపాల్ కృష్ణ పేర్కొన్నారు. సోమవారం ఉదయం మంత్రి వేణుగోపాలకృష్ణ స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులతో కలిసి పిడింగొయ్యి పంచాయతీ లో పరిధిలో "స్వచ్ఛత మన బాధ్యత" కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వేణు గోపాలకృష్ణ మాట్లాడుతూ రాజమండ్రి రూరల్ నియోజక వర్గంలో గ్రామీణ ప్రజల ఆరోగ్య దృష్ట్యా పరిసరాలు పరిశుభ్రతే లక్ష్యంగా ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ అమలు చేస్తున్నామన్నారు. ప్రజల సహకారం, అధికారులు, ప్రభుత్వం కలిసి గ్రామాల్లో పరి శుభ్రత మన బాధ్యత కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఇందులో భాగంగా పంచాయతీల పర్యటిస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా రూరల్ నియోజకవర్గం లో స్థానిక సంస్థల ఎన్నికలు జరుగనందున గ్రామ పంచాయతీ లకి 15 వ ఆర్థిక సంఘ నిధులు రాకపోవడంతో కొన్ని ఇబ్బందులు ఏర్పడ్డాయని అన్నారు. గత కొన్ని దశాబ్దాలుగా పేదరికంలో ఉన్న పేదవాడు పడుతున్న ఆర్థిక ఇబ్బందులకు స్వస్తి పలికి నేనున్నా నంటూ సీఎం జగన్మోహన్ రెడ్డి వారికి అండగా నిలిచి ఆర్థిక భరోసాను కల్పించారని స్పష్టం చేశారు. జన చైతన్యానికి సీఎం జగన్మోహన్ రెడ్డి ఏ విధంగా సిద్ధం చేశారో నిన్న జరిగిన సిద్ధం సభ అందుకు నిదర్శమని పేర్కొన్నారు. రాజమండ్రి రూరల్ నియోజక వర్గంలో రెండు పర్యాయాలు ఇక్కడ అభివృద్ధి జరగలేదని, నియోజక వర్గ అభివృద్ధిని కాంక్షిస్తూ సీఎం జగన్మోహన్ రెడ్డి రూరల్ నియోజక వర్గ అభ్యర్థిగా నన్ను నియమించడం జరిగిందని మంత్రి పేర్కొన్నారు. పారిశుద్ధ్య మెరుగుదల, ఇళ్ల పట్టాలు పంపిణీ వంటి ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకొని అన్ని సంక్షేమ పథకాల ప్రయోజనాన్ని అర్హులైన అందరికీ అందించే విధంగా నియోజక వర్గంలో 24/7 అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి పూర్తిస్థాయిలో నా సహకారం అందిస్తానని, స్థానిక ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రతిపక్ష పార్టీలు రాజకీయం చేస్తారు తప్ప ప్రజా అవసరాలు తీర్చలేదని అన్నారు. అభివృద్ధి చేసే ప్రభుత్వం పైనే ప్రజలు దృష్టి సారించాలని మద్దతు ఇవ్వాలని మంత్రి వేణుగోపాల కృష్ణ కోరారు. ఈ సందర్భంగా మంత్రి వేణుగోపాలకృష్ణ పిడింగొయ్యి గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకుని, ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి అర్హులైన లబ్ధిదారులకు అందించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి వేణుగోపాలకృష్ణ అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న కాకి భీమేశ్వరరావు ఇంటికి వెళ్లి ఆయన పరామర్శించి అవసరమైన వైద్య సేవలు అందించే దిశగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. మంత్రి వెంట ఎంపీడీవో డి శ్రీనివాసరావు, స్థానిక నాయకులు చీర వీర్రాజు, పడాల వీరరాఘవారెడ్డి,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# జనం కోసం జనసేన మహాపాదయాత్ర

-శ్రీకృష్ణపట్నంలో రెపరెపలాడిన జనసేన జెండా

-భారీగా తరలివచ్చిన జనసేన తెలుగుదేశం పార్టీ శ్రేణులు

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 19 (ప్రభాతవార్త):**



రాజానగరం మండలం శ్రీకృష్ణపట్నం గ్రామంలో ప్రతీ ఇంటికీ తిరుగుతూ ప్రతీ ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ప్రజల కష్టాలు తెలుసుకుంటూ రాబోయే ఎన్నికలలో జనసేన పార్టీ కి ఒక్క అవకాశం ఇచ్చి బత్తుల బలరామకృష్ణని గెలిపించి నియోజకవర్గం అభివృద్ధికి బాటలు వేద్దాం అని తెలియజేస్తూ జనసేన పార్టీ కరపత్రం, కీ చైన్, బ్యాడ్జ్ అందజేసిన జనసేన పార్టీ మహిళా సాధికార కమిటీ కో-ఆర్డినేటర్, నా సేన కోసం నా వంతు కమిటీ సభ్యురాలు బత్తుల వెంకటలక్ష్మి కుమార్తెలు వీరమహిళా సాధికార కమిటీ కో ఆర్డినేటర్ బత్తుల ప్రత్యూష దేవి,వందనాంబిక ప్రచారం నిర్వహించారు.అనంతరం శ్రీకృష్ణపట్నంలో జనసేన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని జనసేన తెలుగుదేశం నాయకులతో కలిసి జనసేన పార్టీ ఇంచార్జ్ బత్తుల బలరామకృష్ణ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, జనశ్రేణులు, వీరమహిళలు, జనసైనికులు భారీగా పాల్గొన్నారు.



# ఎన్నికలు ప్రశాంతంగా జరగాలి

**గండేపల్లి ఫిబ్రవరి 19 (ప్రభాతవార్త):**

రాబోవు అసెంబ్లీ ఎలక్షన్ సందర్భంగా గండేపల్లి ఎస్సై రామకృష్ణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రామయ్యపాలెం గ్రామంలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించి సంబంధిత గ్రామ పెద్దలకు సంబంధిత పార్టీ కార్యకర్తలకు రాబోవు ఎలక్షన్స్ సంబంధించి తగు సూచనలు సలహాలు ఇచ్చి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని ఎలక్షన్ అంతా ప్రశాంత వాతావరణంలో జరగాలని అవగాహన సదస్సు నిర్వహించినారు.



# జగనన్న సంక్షేమ సారథులు వాలంటీర్లు

-మాజీ మంత్రి, మాజీ పార్లమెంటు సభ్యుడు తోట నరసింహం

**జగ్గంపేట/గండేపల్లి ఫిబ్రవరి 19 (ప్రభాతవార్త):**




ముఖ్యమంత్రి వై యస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన పేదలకు అవినీతి రహితంగా సేవా దృక్పథంతో పనిచేస్తూ జగనన్న సంక్షేమ సారథులుగా వాలంటీర్లు కీర్తి కెక్కారని జగ్గంపేట సమన్వయ కర్త మాజీ మంత్రి తోట నరసింహం అన్నారు.జగ్గంపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అత్తులూరి నాగబాబు అధ్యక్షతన జరిగిన వాలంటీర్ల అభినందన వేడుకకు ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కాకినాడ జిల్లా జె సి యస్ కో ఆర్డినేటర్ ఒమ్మి రఘురామ్ మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థ జగనన్న మానస పుత్రిక అని,వాలంటీర్లు జగనన్న సంక్షేమ పథకాల అమలులో కీలక భూమిక పోషిస్తున్నారు అన్నారు. ఈరోజు జగ్గంపేట మండలంలో మల్లిసాల, రాజపూడి, వెంగయ్యమ్మపురం, జె. కొత్తూరు. రామవరం గ్రామాల పరిధిలో 8 గ్రామ సచివాలయాల వాలంటీర్ల ను అభినందించే కార్యక్రమంలో ముగ్గురు సేవా రత్న అవార్డులు, 135 మంది సేవా మిత్ర అవార్డులు ప్రధానం చేశారు. శాలువాలతో సత్కరించారు. సుమారు 22 లక్షలు వారి ఖాతాలకు ప్రోత్సాహకం గా వాలంటీర్ల ఖాతాలకు జమ కానుందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వసంత కుమార్, అత్తులూరి సాయిబాబు, సర్పంచులు చల్లా సత్తిబాబు, జగతం ఆనందరావు,రావుల గణేష్ రాజా, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అగ్నికుల క్షత్రియుల ఆధ్వర్యంలో గజమాల యాత్ర.

**మామిడికుదురు.ఫిబ్రవరి19 ప్రభాతవార్త.**

అంతర్వేది శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ నిర్మాత కొపనాతి కృష్ణమ్మ విగ్రహానికి వేసి ఆవిష్కరించే గజమాల యాత్ర ఊరేగింపు డా.బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అగ్నికుల క్షత్రియుల ఆధ్వర్యంలో సోమవారం అత్యంత వైభవంగా జరిగింది.అల్లవరం మండలం ఓడలరేవు కొపనాతి శ్రీనివాసవర్మ స్వగృహం నుండి బయలు దేరిన గజమాల యాత్ర పాశర్లపూడి వైనతేయ వారధిని దాటి మామిడికుదురు, నగరం, తాటిపాక సెంటర్,రాజోలు, మలికిపురం మీదుగా అంతర్వేది ఆలయం వరకు కొనసాగింది. బాణాసంచా కాల్పులతో యువకుల నినాదాలతో సాగిన మోటార్ సైకిళ్ళ ర్యాలీ చూపరులను ఆకట్టుకుంది.



# బాలిక అనుమానాస్పద మృతి.

**సీతానగరం ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**



మండలంలో పెదకొండేపూడి గ్రామానికి చెందిన ఈరేటి వసంత (10) అనుమానాస్పద మృతి చెందింది. వసంత ఇంటికి సమీపంలో వున్న పాఠశాలలో ఐదవ తరగతి చదువుతుంది. ప్రతీ రోజూ లాగే పాఠశాలలో భోజనం చేసిన తరువాత ఇంటికి వెళ్ళి వస్తానని వెళ్లిన వసంత ఇంటిలో ఉరి వేసుకుని చనిపోయినట్టు గుర్తించారు. బాలికను సీతానగరం ఆసుపత్రికి తీసుకుని రాగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. పదేళ్ల చిన్నారి ఉరి వేసుకుని మృతి చెందడంతో గ్రామంలో సంచలనంగా మారింది. పదేళ్ల పాప ఆత్మహత్య చేసుకునే అవకాశం ఉందా లేక వేరే కారణాలు ఏమైనా ఉన్నాయా అనేది విచారణలో తెలాల్సిఉంది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాజమహేంద్రవరం ఆసుపత్రికి తరలించారు. ఎస్సై టి రామకృష్ణ కేసునమోదు చేసి విచారణ చేపట్టారు.

# రూఫ్ సోలార్ పథకం ద్వారా విద్యుత్ ఆదా

## .. ఏఈ కృష్ణారావు

**యానాం ఫిబ్రవరి 19,ప్రభాత వార్త:**

యానాం నియోజకవర్గం యానాం మధ్యతరగతి వర్గానికి ఊరట కల్గించే విధంగా 300 యూనిట్ల ఫ్రీ కరెంట్ కై కేంద్రప్రభుత్వం తీసుకువచ్చిన ప్రధానమంత్రి సూర్యోదయయోజన పథకం కోటి ఇండ్ల రూఫ్లపై సోలార్ ప్యానల్స్ ని నెలకొల్పి తద్వారా విద్యుత్ను ఉత్పత్తిచేసేలా చేసే కార్యక్రమం గూర్చి సోమవారం విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ లంక కృష్ణారావు తెలిపారు. ఈ సందర్భంగా ఈ పథకంలో భాగమవ్వాలనుకునేవారు ముందుగా 'పిఎం సూర్యఘర్.జిఒవి.ఇన్' వెబ్సైట్లో రిజిష్టర్ చేసుకోవాలన్నారు. అనంతరం రాష్ట్రం, విద్యుత్ సరఫరాచేసే కంపెనీ, కన్స్యూమర్ నెంబర్, మొబైల్ నెంబర్, ఇ-మెయిల్ ఐడి తదితరమైన వాటిని పూర్తి చేయాల్సివుంటుందన్నారు. నిబంధనలకు అనుగుణంగా రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలన్నారు. విద్యుత్ బిల్లుల భారం తగ్గిండమే లక్ష్యంగా సౌరవిద్యుత్ను అందరికీ చేరువ చేయాలన్నది ఈ పథకం ఉద్దేశ్యమన్నారు.ఈ పథకం ద్వారా ఏటా రూ.15 వేల నుంచి 18వేల వరకు ఆదా అవుతుందన్నారు. ఉత్పత్తి అయిన విద్యుత్ ఇంటిఅవసరాలకు పోనూ మిగతా కరెంట్ ని డిస్కంలకు అమ్ముకోవచ్చన్నారు.



# ఆదివాసీ ప్రాంతాల్లో ఉద్యోగాలు ఆదివాసీలతో భర్తీ

## ..26వ తేదీ లోపు సమస్యలను పరిష్కరించాలి:

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త.**

ఆదివాసి ప్రాంతాల్లో ఉద్యోగాలన్నీ ఆదివాసీలతోనే భర్తీ చేయాలంటూ సోమవారం అల్లూరి జిల్లా, రాజవొమ్మంగి మండల కేంద్రంలో ఆదివాసి జేఏసీ డివిజన్ చైర్మన్ బాలకృష్ణ ఆధ్వర్యంలో భారీ ర్యాలీని నిర్వహించారు. ర్యాలీగా తహసీల్దారు కార్యాలయం వరకూ వెళ్లి తహసీల్దారు డి.వి సత్యనారాయణకు మెమొరాండంను ఇచ్చారు. ఈ సందర్భంగా బాలకృష్ణ తహసీల్దారుతో మాట్లాడుతూ జీవో. నెం 3 ప్రకారం ఏపీ డీఎస్సీలో గిరిజన ప్రాంతంలో పోస్టుల ఖాళీలు గిరిజన యువతతో భర్తీ చేయాలన్నారు. జీసిసి కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, అటవీ ఫలసాయ లాభాలను గిరిజనులకు పంచాలని, అర్హులైన వారికి కొండపోడు పట్టాలు ఇవ్వాలన్నారు. ఏజెన్సీ డీఎస్సీ ప్రకటించాలన్నారు. బోయ, బెంతులను ఎస్టీల్లో చేర్చడాన్ని ఖండిస్తున్నట్లు ఆదివాసి జేఏసీ చైర్మన్ బి. రామకృష్ణ అన్నారు. గిరిజనుల భూముల పంపిణీలో గ్రామాల వారీగా పట్టాలు ఇచ్చిన వివరాలను వెల్లడించాలన్నారు. ఈనెల 26వ తేదీ లోపు సమస్యలను పరిష్కరించాలన్నారు. ఆర్జీని ఉన్నత స్థాయి అధికారుల దృష్టికి తీసుకొని వెళ్తానని తహసీల్దారు ఆదివాసీ నేతలకు వివరించారు. ఈ కార్యక్రమంలో వంతు బాలకృష్ణ, బి.రామకృష్ణ, వజ్రపు అప్పారావు, ఈకా పెంటయ్య, లోసుల వినోద్ కుమార్, ఈకా తేజస్ దొర, ఈకా శ్రీనుబాబు, తూపురి రాజ్ కుమార్, గంప నాగరాజు, భారీఎత్తున గిరిజన యువకులు పాల్గొన్నారు.



# ఈనెల 20వ తేదీ నుంచి మందపల్లి వేణుగోపాల స్వామి కళ్యాణోత్సవాలు

**కొత్తపేట ఫిబ్రవరి 19 (ప్రభాతవార్త)**



కొత్తపేట మండలం మందపల్లిలో వేంచేసియున్న శ్రీ మందేశ్వర (శనీశ్వర) స్వామి దేవస్థానం క్షేత్రపాలకుడు శ్రీ వేణుగోపాల స్వామి వారి దివ్య కల్యాణ మహోత్సవాలు ఈనెల 20వ తేదీ నుంచి 25వ తేదీ వరకు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు సహాయ కమిషనర్, దేవస్థానం కార్యనిర్వహణాధికారి కే. విజయలక్ష్మి తెలిపారు. ఇందులో భాగంగా ఈనెల 20వ తేదీ మంగళవారం రాత్రి ఆలయ అర్చక స్వాములచే గ్రామెత్సవం, అనంతరం 9 గంటల నుంచి స్వామి వారి కళ్యాణం జరుగుతాయని చెప్పారు. అలాగే 24వ తేదీన చక్రస్నానం, 25వ తేదీ రాత్రి పుష్పోత్సవం నిర్వహిస్తామని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి దివ్య కళ్యాణం తిలకించి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

# శెట్టి బలిజలకు ప్రాధాన్యత ఇచ్చింది వైయస్

## ...మంత్రి విశ్వరూప్

**అమలాపురం,ఫిబ్రవరి19,ప్రభాతవార్త.**



శెట్టి బలిజ సామాజిక వర్గానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చింది దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి, ఆయన తనయుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి లేనని రాష్ట్ర రవాణా శాఖమంత్రి పినిపే విశ్వరూప్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక హై స్కూల్ సెంటర్ నందు శెట్టిబలిజి నాయకులు స్వర్గీయ దొమ్మేటి వెంకటరెడ్డి నిలువెత్తు కాంస్య విగ్రహాన్ని మంత్రి, శాసనమండలి సభ్యులు కుడుపూడి సూర్యనారాయణరావు, బొమ్మి. ఇజ్రాయిల్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో ఎన్నడూ గుర్తించని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి శెట్టిబలిజి సామాజిక వర్గానికి ప్రాధాన్యతనిచ్చి ప్రజాస్వామ్య వ్యవస్థలలో భాగస్వామ్యం కల్పిస్తున్నారని స్పష్టం చేశారు. ఇటీవల ప్రకటించిన రెండు లోక్ సభ స్థానాలకు ఇద్దరు శెట్టిబలిజిలైన వారికి అవకాశం కల్పించారని వీరిలో రాజమహేంద్రవరం లోక్ సభ స్థానానికి డాక్టర్ గూడూరి శ్రీనివాస్, నరసాపురం లోక్ సభ స్థానానికి గూడూరి ఉమా బాల లకు అవకాశం కల్పించారని తెలిపారు. నేడు మాజీ మంత్రి కుడిపూడి ప్రభాకర్ రావు జన్మదిన, ప్రముఖ శెట్టిబలిజి నాయకులు స్వర్గీయ దొమ్మేటి వెంకటరెడ్డి విగ్రహావిష్కరణలను నిర్వహించు కోవడం యాదృచ్ఛికంగా జరుగు తోందన్నారు. అదేవిధంగా రాజ్యసభకు కూడా వైయస్ జగన్మోహన్ రెడ్డి శెట్టిబలిజ సామా జిక వర్గాల నుండి ఒకరిని ఎంపిక చేయడం జరిగిందన్నారు.అలాగే వెంకటరెడ్డి చేసిన సేవలను పలువురు ఈ సందర్భంగా పలువురు కొనియాడారు. అదర్శనీయుల ఆశయాలు ఆచరణకు అందరూ కృషి చేయాలని ఉద్బోదించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దంగేటి డోలమణి రుద్ర,పురపాలక సంఘ చైర్పర్సన్ రెడ్డి సత్య నాగేంద్ర మణి,పట్టణ వైఎస్సార్ సీపీ అధ్యక్షులు సంసాని నాని,ఎంపీపీలు యిళ్ళ శేషారావు, కుడిపూడి భాగ్యలక్ష్మి,దృశ్యకళ అకాడమీ చైర్మన్ కుడపూడి సత్య శైలజ,శెట్టిబలిజి సామాజిక వర్గ నాయకులు చెల్లుబోయిన శ్రీనివాస్,చిట్టూరి పెదబాబు,కూడుపూడి త్రినాథ్,విత్తనాల మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి జనసేన సంకీర్ణ ప్రభుత్వంలో మళ్లీ అన్న క్యాంటీన్ లు

## -రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ

**జగ్గంపేట/గండేపల్లి ఫిబ్రవరి 19 (ప్రభాతవార్త):**

స్థానిక ఎన్టీఆర్ కాంస్య విగ్రహం వద్ద ప్రతి సోమవారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో అన్నా క్యాంటీన్ ఏర్పాటుచేసి పేదలకు ఉచితంగా అన్నదానం నిర్వహిస్తున్నారు.కాకినాడ జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు కోర్పు సాయి తేజ సోదరుడు స్వర్గీయ కొంగర రఘువీర్ జ్ఞాపకార్థం సాయి తేజ ఆర్థిక సహాయంతో ఈ వారం అన్న క్యాంటీన్ లో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ హాజరై పేదలకు అన్నం వడ్డించారు.ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు కోర్పు సాయి తేజ, జగ్గంపేట గండేపల్లి మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు కొత్త కొండబాబు, జాస్తి వసంత్, సుంకవిల్లి రాజు, కురుకూరి రమేష్, ఎండి కాజా, కోడూరి రమేష్, తుమ్మల కిషోర్, తదితరులు పాల్గొన్నారు.



# జగనన్న మ్యానిఫేస్టోను ఇంటింటికి చేర్చండి

## వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో

## మంత్రి విశ్వరూప్

**అల్లవరం, ఫిబ్రవరి 19 (ప్రభాతవార్త) :**



మరో వారం రోజుల్లో ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి మ్యానిఫేస్టో విడుదలచేస్తారు. జగన్ మాట ఇచ్చి మ్యానిఫేస్టోలో ఉంచితే అది అమలుచేసి తీరుతారు వాలంటీర్లు అందరూ జగన్మోహనరెడ్డి మ్యానిఫేస్టోను ప్రతీ ఇంటికి చేర్చాలన్నారు రవాణా శాఖా మంత్రి పినిపే విశ్వరూప్. అల్లవరంలోని సత్యకస్తూరి ఫంక్షన్ హాలులో మండలాధ్యక్షుడు యిళ్ల శేషారావు అధ్యక్షతన జరిగిన వాలంటీర్లకు అవార్డుల ప్రధానోత్సవంలో ఎంపీ చింతా అనురాధ, ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ లతో కలసి మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో వాలంటీర్ల చేసిన సేవలు రాష్ట్ర ఎల్లలుదాటి ప్రపంచమంతా గుర్తించిందని దేశ ప్రధాని సైతం వారి సేవలను తెలుసుకుని మెచ్చుకున్నారన్నారు. వాలంటీర్లు అంటే జగన్మోహనరెడ్డి మానస పుత్రికలు వంటివారని మళ్లీ ప్రభుత్వం ఏర్పాటుచేసిన తర్వాత మీ గౌరవవేతనాలు రెట్టింపు అయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు. ప్రతీపక్షాలు వాలంటీర్ వ్యవస్థ ఔన్నత్యాన్ని దిగజార్చేలా వ్యవహారిస్తున్నారన్నారు. సంక్షేమ ఫలాలు ప్రతీ ఇంటికి మధ్యవర్తులు లేకుండా ఒక్కరూపాయికూడా ఎవ్వరికి ఇవ్వకుండా గడపగడపకు చేరుతున్నాయంటే అది వాలంటీర్ల కృషేనన్నారు. అమలాపురం ఎంపీ చింతా అనురాధ మాట్లాడుతూ నవరత్నాలు పథకాలు ప్రతీ గ్రామంలోనూ ప్రతీ అర్హత ఉన్న వారికి చేరాయంటే అది వాలంటీర్ల వ్యవస్థ ద్వారానే అన్నారు. వాలంటీర్ల వ్యవస్థపై ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ముచేయవద్దన్నారు. ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ మాట్లాడుతూ సంక్షేమం ఈ ఐదేళ్లు ద్విగ్విజయంగా నడిచాయంటే అది వాలంటీర్ల వల్లేనన్నారు. మీ సేవలను గుర్తించి మిమ్మల్ని ప్రోత్సహించాలనే జగన్మోహనరెడ్డి అవార్డులు ఇస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెటింగ్ కమిటి ఛైర్మన్ డి.డోలామణి, పినిపే శ్రీకాంత్, జెడ్పీటీసీ సభ్యురాలు కొనుకు గౌతమి మహేష్, ఎంపీడీవో కృష్ణమోహన్, సర్పంచుల సమాఖ్య అధ్యక్షుడు సాధనాల వెంకట్రావు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

# తణుకులో తిరుమల విద్యాసంస్థల నూతన శాఖ

## -తిరుమల విద్యాసంస్థల చైర్మన్ నున్న తిరుమలరావు

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 19 (ప్రభాతవార్త):**



రాజమహేంద్రవరం తిరుమల విద్యాసంస్థల నూతన శాఖను తణుకు మెయిన్ రోడ్ లోగల హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ పైన అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసును తిరుమల విద్యాసంస్థల చైర్మన్ నున్న తిరుమలరావు చేతుల మీదుగా సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా తిరుమలరావు మాట్లాడుతూ రాష్ట్రంలో మొదటిగా రాజమహేంద్రవరంలో తిరుమల విద్యాసంస్థ స్థాపించామని ఆ తర్వాత విశాఖపట్నం, భీమవరం, పాయకరావుపేటలోని నెలకొల్పి ఇప్పుడు తణుకులో నూతన శాఖను ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విలువలతో కూడిన విద్యను అందరికీ అందించాలనే సదుద్దేశంతో తిరుమల స్థాపించమని తాడేపల్లిగూడెం, తణుకు,రావులపాలెం లోని పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రులు,శ్రేయోభిలాషుల కోరిక మేరకు తణుకు ఇరగవరం రోడ్డు లోని కొమరవరం వద్ద మా క్యాంపస్ ను ప్రారంభిస్తున్నామని అన్నారు. ఈ క్యాంపస్ నందు ఎల్ కేజీ నుండి తొమ్మిదవ తరగతి వరకు జూనియర్ ఇంటర్ డే స్కాలర్ ప్రారంభించామని తాడేపల్లిగూడెం, తణుకు, రావులపాలెం చుట్టుపక్కల గల అన్ని ప్రాంతాల నుండి బస్సు సౌకర్యం కలదని అడ్మిషన్లు జరుగుచున్నవని ఈ అవకాశాన్ని తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. అడ్మిషన్ల ఇతర వివరములు కొరకు 7386620777, 7396626777 నెంబర్లలో మా సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుమల డైరెక్టర్ నున్న సరోజినీ దేవి, అకడమిక్ డైరెక్టర్ జి సతీష్ బాబు, ప్రిన్సిపాల్ యు శ్రీహరి విద్యార్థులు, తల్లిదండ్రులు తిరుమల సిబ్బంది పాల్గొన్నారు.



# రాష్ట్రంలో అభివృద్ధి శూన్యం అవినీతిలో ప్రథమం

## టిడిపి ఇన్చార్జ్ సత్యప్రభ

**శంఖవరం ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**

జగన్ పాలనలో రాష్ట్రం అభివృద్ధిలో శూన్యం అవినీతిలో ప్రథమం గా నిలుస్తుందని ప్రతిపాడు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ వరుపుల సత్యప్రభ విమర్శించారు. శంకవరం మండలం నెల్లిపూడి లో నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ వరుపుల సత్య ప్రభ రాజా మండల టీడీపీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు..ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్ రెడ్డి వైస్సార్సీపీ మ్యానిఫెస్టో భగవద్గీత, బైబిల్,ఖురాన్ అని చెప్పిన వ్యక్తి మ్యానిఫెస్టో లో హామీలు గాలికి వదిలి ఎలా ఓట్లు అడుగుతాన్నారని ప్రశ్నించారు.మద్యపాన నిషేధం చేయకుండా ఓట్లు అడగను అన్న నేత నేడు ఓట్లు ఏ విధంగా అడుగుతున్నారని..జాబ్ క్యాలెండరు లేదు , ప్రత్యేక హోదా తేలేదు, రాజధాని , పోలవరం నిర్మాణం ఊసే లేదు ఏ విధంగా ఈ సీఎం ఓట్లు అడుగుతున్నారని, కాపులకి వేల కోట్లు అన్నారు. .. వెనుక బడిన వర్గాల వారికి సామాజిక న్యాయం అని చెప్పి ..బీసీ లను, దళితులను అనేక విధాలుగా మోసం చేసారని,..గత ప్రభుత్వం అమలు చేసిన అనేక సంక్షేమ పథకాలు వైస్సార్సీపీ ప్రభుత్వం రద్దు చేసిందని, చంద్రన్న భీమా, అన్నా క్యాంటిన్ వంటి పథకాలు పేదవాడికి ఎంతో ఉపయోగ పడేవని, వాటిని రాష్ట్ర ప్రభుత్వం రద్దుచేసి పేదవాడి ఆకలి తీర్చలేక పోయిందన్నారు. ఎస్సీ కార్పొరేషన్ , బీసీ కార్పొరేషన్ నిధులు లేవని, గ్రామాల్లో అభివృద్ధి ఊసే లేదని, గ్రామాల ఆర్థిక అభివృద్ధికి ప్రధానమైన రోడ్ల విషయం చెప్పక్కర్లేదన్నారు..నిరుద్యోగులకు ఉద్యోగాలు లేవు అని విమర్శించారు....సభలలో మీ పాలన స్వర్ణ యుగం అని మీరే చెప్పుకొంటున్నారు.. ఎలా స్వర్ణ యుగమో చెప్పాలి అని ఆమె డిమాండ్ చేసారు....నిజం చెప్పాలి అంటే రాతి యుగం లో కూడా ఇలాంటి పాలన చూసి ఉండరన్నారు జగన్ ఒక్క ఛాన్స్ అని అడిగి అధికారం లోకి వచ్చాక అదే చివరి ఛాన్స్ చేసుకొన్నారు అన్నారు..రాబోయే ఎన్నికలలో ప్రజలు ఫ్యాన్ రెక్కలు విరిచేయడం ఖాయం అన్నారు......చొక్కా స్లీవ్స్ మడత పెట్టండి అని జగన్ అంటున్నారు .. పెట్టే బేడా సర్దుకో జగన్ మీ కుర్చీ మడత బెట్టబోతున్నాము అని ప్రజలు అంటున్నారు అని ఆమె విమర్శలు చేసారు...శ్యాండ్, ల్యాండ్ దోచుకొన్నారు....మైన్, వైన్ పేరిట పేదల రక్తం పిండేసారని..జగన్ పెట్టే ప్రతీ స్కీమ్ లో స్కాం తప్ప మీ పాలన అభివృద్ధి లేదని..అప్పులు, పన్నులు, ధరలు పెరుగుదల తప్ప అభివృద్ధి మాటే లేదు అన్నారు..... ప్రజలు అందరూ టీడీపీ, జనసేన లకు ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నారు అని ఆమె అన్నారు....కార్యక్రమం లో రాష్ట్ర టిఎన్టియుసి ఉపాధ్యక్షులు వెన్న శివ పర్వత సురేష్ , ఉల్లి వీరభద్రరావు బచ్చల గంగ, యాళ్ల జగదీష్ అంబటి రాంబాబు బద్ది రమణ ఓలేటి లక్ష్మీనారాయణ బుర్రా వాసు టిడిపి శ్రేణులు పాల్గొన్నారు



# జాతీయ స్థాయి టెక్నికల్ పోటీలో ఆదిత్య విద్యార్థిని ప్రతిభ

**గండేపల్లి ఫిబ్రవరి 19 (ప్రభాతవార్త):**

గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగములో రెండవ సంవత్సరం చదువుతున్న యం. ప్రీతీ శ్రీ ఆర్ . వి. ఆర్ కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, గుంటూరు లో జరిగిన నేషనల్ లెవెల్ స్టూడెంట్ టెక్నికల్ సాంస్కృతిక పోటీ "కలరెడో " లో పోస్టర్ ప్రెసెంటేషన్ కాంటెస్ట్ లోతన ప్రతిభని కనబరిచి ద్వితీయ స్థానం లో విజేతగా నిలిచి రెండు వేల రూపాయల కాష్ ప్రైజ్ ని సొంతం చేసుకుంది . ఈ సందర్బంగా ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా. యం శ్రీనివాసరెడ్డి, డీన్ అకాడమిక్స్ డా. ఎస్. రామశ్రీ విభాగాధిపతి డా. ఏ. వానతి ఇతర అధ్యాపక బృందం ప్రీతి శ్రీ ని అభినందించి ఇలాంటి కార్యక్రమాలలో పాల్గొనడం ద్వారా విద్యార్థులలో మనోవికాశం టెక్నాలజీ పట్ల ఆసక్తి పెరుగుతాయాన్నారు.



Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# జిప్మెర్ డైరెక్టర్ రాకేష్ అగర్వాల్ ప్రారంభోత్సవ ఏర్పాట్లపై సమీక్ష

**యానాం ఫిబ్రవరి19, ప్రభాతవార్త:**

యానాం నియోజకవర్గం యానాం లో కేంద్రప్రభుత్వ నిధులతో నిర్మాణం చేసిన జిప్మెర్ ఆసుపత్రి ఈనెల 25న ప్రధాని మోడీచే వర్చువల్ పద్ధతిలో గుజరాత్లోని రాజ్ కోట్ ఎయిమ్స్ నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో సోమవారం పుదుచ్చేరి జిప్మెర్ డైరెక్టర్ రాకేష్ అగర్వాల్ యానాం విచ్చేసారు. ఆయనతో పాటు డిప్యూటీ డైరెక్టర్ కృష్ణ గోపాల్ గోయల్ సైతం వచ్చారు. అనంతరం జిప్మెర్ ఆసుపత్రిలో సమావేశగదిలో జిప్మెర్ సిబ్బంది, ఇన్ఛార్జి రీజినల్ అడ్మినిస్ట్రేటర్ టి రవిశంకర్, సర్కిల్ ఇన్స్పెక్టర్ షణ్ముగం తదితరులతో ప్రారంభ ఏర్పాట్లు గూర్చి సమీక్షించారు. ప్రారంభ ఏర్పాట్లు, పోలీస్ బందోబస్తు తదితరమైన విషయాలను చర్చించారు. ప్రారంభ కార్యక్రమాన్ని విజయవంతం చేసేలా అన్ని శాఖలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆనంద్రాజ్, సూపరింటెండెంట్ దిలీప్ మౌర్య తదితరులు పాల్గొన్నారు.



# చంద్రబాబుని విమర్శించే అర్హత సీఎం జగన్ కు లేదు..

## నియోజవర్గ టూ మేన్ కమిటీ సభ్యులు రాంబాబు..

**అంబాజీపేట,ఫిబ్రవరి 19, ప్రభాతవార్త..**



తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుని ప్రభుత్వ పాలనాపరంగా విమర్శించే అర్హత సీఎం జగన్మోహన్ రెడ్డికి లేదని,2014లో తెలుగుదేశం పార్టీ అధికారంలో వచ్చిన తర్వాత పోలవరం ప్రాజెక్టును 72 శాతం పూర్తి చేసిన ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని పి.గన్నవరం నియోజవర్గ టూ మేన్ కమిటీ సభ్యులు నామన రాంబాబు అన్నారు.అనంతపురం జిల్లా రాప్తాడులో ఆదివారం జరిగిన వైసిపి 'సిద్ధం' సభలో తెలుగుదేశం పార్టీతో పాటు, ఏపీ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుపై సీఎం జగన్ మోహన్ రెడ్డి చేసిన విమర్శలను ఖండిస్తూ నామన రాంబాబు సోమవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. టిడిపి హయాంలో పోలవరం ప్రాజెక్టు 72 శాతం పూర్తయినా మిగతా 28 శాతం ప్రాజెక్టుని పూర్తి చేయలేని జగన్మోహన్ రెడ్డి చంద్రబాబు నాయుడిని విమర్శించడం విడ్డురంగా ఉందన్నారు. పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా కృష్ణా నదికి అనుసంధానం చేసి బీడుగా మారిన కొన్ని లక్షల ఎకరాలను చంద్రబాబు నాయుడు సస్యశ్యామం చేశారన్నారు. ఆంధ్రప్రదేశ్లోని మారుమూల గ్రామాలలో మౌలిక సదుపాయాలైన తాగునీరు, పాఠశాల భవనాలు, అంగన్వాడి భవనాలు,చెత్త నుండి సంపదను సృష్టించే కేంద్రాలు,కొన్ని వేల కిలోమీటర్లు సిమెంటు రోడ్లను వేసిన ఘనత టిడిపి ప్రభుత్వందేనన్నారు. రాష్ట్ర విభజన తర్వాత 2014లో తెలుగుదేశం ప్రభుత్వం తెచ్చిన 120 సంక్షేమ పథకాలను రద్దు చేసిన ఘనత వైసీపీ ప్రభుత్వానిదేనని రాంబాబు ఎద్దేవా చేశారు. రైతు రుణమాఫీ,అన్నదాత సుఖీభవ,పసుపు-కుంకుమ, చంద్రన్న బీమా,పండుగ కానుకలు, పెళ్లి కానుకలు వంటి పలు సంక్షేమ పథకాలను టిడిపి ప్రభుత్వం అమలు చేసిందన్నారు.తెలుగుదేశం ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం సమపాలలో జరిగిందన్నారు. వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత నవరత్నాల పేరుతో పబ్బం గడుపుతూ అభివృద్ధిని ఎక్కడ చేశారో చూపించాలని ఛాలెంజ్ చేశారు. రాష్ట్ర విభజన అనంతరం ఏర్పడిన మొదటి తెలుగుదేశం ప్రభుత్వం అనేక అడ్డంకులు,సవాలను అధిగమించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లిందన్నారు. వైసిపి ప్రభుత్వ విధ్వ%శీ%స పాలనలో రాష్ట్ర విభజన కంటే ఎక్కువ నష్టం జరిగిందని, టిడిపి ప్రభుత్వంలో 14 శాతం ఉండే వృద్ధి రేటు వైసిపి ప్రభుత్వం వచ్చాక 10.93 శాతానికి పడిపోయిందని, వైసీపీ ప్రభుత్వ హయాంలో వృద్ధిరేటు 4.06% తగ్గిందన్నారు. టాక్స్ రూపంలో ప్రభుత్వానికి ఏడాదికి రూ.30 వేల కోట్ల ఆదాయానికి గండి పడిందన్నారు. విభజన జరిగినప్పుడు మనకంటే తెలంగాణ 35 శాతం అధికంగా తలసరి ఆదాయం ఉంటే 2014లో తర్వాత ఏపీలో సుపరిపాలన ద్వారా వ్యత్యాసాన్ని 27.5 శాతానికి తగ్గించామని వివరించారు. ఇప్పుడు సీఎం జగన్ మోహన్ రెడ్డి నిర్వాకంతో ఏపీ తలసరి ఆదాయం తెలంగాణతో పోలిస్తే 44 శాతం తక్కువగా ఉందని, అభివృద్ధి లేక ప్రజలు జీవన ప్రమాణాలు దారుణంగా పడిపోయాయని విమర్శించారు.ఒక సారి అవకాశం ఇమ్మని అధికారంలోకొచ్చిన జగన్మోహన్ రెడ్డి, కక్షపూరితమైన ఆలోచనలతో ప్రజా వేదికను కూల్చిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని విమర్శించారు. 2019లో అధికారంలోకి వచ్చిన వెంటనే మద్యపాన నిషేధం చేస్తానని హామీ ఇచ్చిన జగన్మోహన్ రెడ్డి మద్యం రేట్లను విపరీతంగా పెంచి సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురి చేసిన ఘనత కూడా వైసీపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. 2024లో మద్యపాన నిషేధం చేసిన తర్వాతనే ప్రజలను ఓటు అడుగుతానని చెప్పిన జగన్ ఇప్పటికి మద్యపాన నిషేధం ఎందుకు చేయలేదో ప్రజలకు సమాధానం చెప్పాలని నామన రాంబాబు డిమాండ్ చేశారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం,జనసేన పార్టీలదే విజయం అని, వైసీపీ ప్రభుత్వంలో అటకెక్కిన అభివృద్ధిని పరుగులు పెట్టిస్తామని నామన రాంబాబు ధీమా వ్యక్తం చేశారు.

# వాలంటీర్లకు పురస్కారాల ప్రదానం

**మామిడికుదురు.ఫిబ్రవరి19 ప్రభాతవార్త.**

ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందించి సేవ చేస్తున్న వాలంటీర్లకు వారి సేవను గుర్తించి ప్రభుత్వం ఇచ్చిన ప్రోత్సాహకాలను జిల్లా పరిషత్ చైర్మన్,పి.గన్నవరం నియోజకవర్గ ఇంచార్జ్ విప్పర్తి వేణు గోపాలరావు,ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు వాలంటీర్లకు అందించారు. సోమవారం సాయంత్రం మామిడికుదురు మండల పరిషత్ కార్యాలయం ప్రాంగణంలో పి.గన్నవరం నియోజకవర్గ పరిధిలోని 11 గ్రామాలకు చెందిన వాలంటీర్ల ప్రోత్సాహకాల పంపిణీ కార్యక్రమ సమావేశం మండల పరిషత్ అధ్యక్షురాలు కుసుమ వనజకుమారి అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి జడ్పీ చైర్మన్,ఎమ్మెల్యే ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. వాలంటీర్ల పని తీరును గుర్తించి ప్రభుత్వం ప్రకటించిన సేవామిత్ర,సేవావజ్ర,సేవారత్న అవార్డులతో పాటు నగదు ప్రోత్సాహకాలను వాలంటీర్లకు అందించారు.ఈకార్యక్రమంలో జడ్పిటీసీ కశిరెడ్డి అంజిబాబు, సొసైటీల చైర్మన్లు కటకంశెట్టి ఆదిత్యకుమార్,యూవివి సత్యనారాయణ గెద్దం కృష్ణమూర్తి, ఎంపీటీసీల సమాఖ్య అధ్యక్షుడు నెల్లి దుర్గాప్రసాద్,నాయకులు తులా గోపాలకృష్ణ,కుసుమ శ్రీధర్, అడ్డగళ్ళ సాయిరాం,సర్పంచ్లు, ఎంపీటీసీలు,గ్రామశాఖ అధ్యక్షులు, మండల పరిపాలనా అధికారి కె.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన తహసీల్దార్..

**అంబాజీపేట,ఫిబ్రవరి 19, ప్రభాతవార్త..**

మండలంలోని పలు గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ జె.విమలకుమారి సోమవారం పరిశీలించారు. వక్కలంక, మొసలపల్లి, ఇరుసుమండ గ్రామాల్లో ఉన్న పోలింగ్ స్టేషన్లను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. సమస్యాత్మక గ్రామాల్లో తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. అలాగే పోలింగ్ కేంద్రాల వద్ద దివ్యాంగుల సౌకర్యార్థం ర్యాంపులను నాణ్యత ప్రమాణాలతో నిర్మించాలని సూచించారు. నిర్మాణ దశలో ఉన్న వాటిని వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఆర్ఐ. ఎండీ.ఇబ్రహీం,పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, సచివాలయ ఉద్యోగులు, బీఎల్వోలు తహసీల్దార్ వెంట ఉన్నారు.




# జర్నలిస్టులపై దాడి అమానుషం..

## తీవ్రంగా ఖండించిన ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్..

**అంబాజీపేట, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త..**

అనంతపురం జిల్లాలోని రాప్తాడులో ఆదివారం జరిగిన వైకాపా 'సిద్ధం' బహిరంగ సభలో ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ బి.కృష్ణ పై వైకాపాకు చెందిన కొందరు వ్యక్తులు మూకుమ్మడిగా దాడి చేయడాన్ని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు అంబాజీపేటలో ఏపీడబ్ల్యుఎఫ్ రాష్ట్ర కోశాధికారి ఎం. శ్రీనివాస్, పి.గన్నవరం నియోజకవర్గ అధ్యక్షుడు దేగల ఏడుకొండలు, కార్యదర్శి శృంగవరపు వెంకట రమణ, ఉమ్మడి జిల్లా కార్యవర్గ సభ్యులు పళ్ళ సూర్యప్రకాశరావు, జిత్తుగ రాంప్రసాద్ లు మాట్లాడుతూ విధి నిర్వహణలో ఉన్న ఆంధ్రజ్యోతి ఫోటోగ్రఫీ జర్నలిస్ట్ కృష్ణ పై జరిగిన దాడిని అందరూ ఖండించాలన్నారు. వైకాపాకు చెందిన కొందరు వ్యక్తులు అతనిపై పాశవికమైన,అనాగరికమైన పద్ధతిలో దాడి చేయడం అప్రజాస్వామికమన్నారు. భారతదేశంలో పత్రికా స్వేచ్ఛకు రక్షణ లేకుండా పోయిందని, పాత్రికేయుల హక్కులను హరిస్తూ రాజకీయ దాడులు కొనసాగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ జర్నలిస్ట్ పై దాడికి పాల్పడిన వారిపై హత్యాయత్నం క్రింద కేసు నమోదు చేసి శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు వారు తెలిపారు. ఇటీవల కాలంలో పాత్రికేయులపై దేశంలోనూ, రాష్ట్రంలోనూ రాజకీయపరమైన దాడులు, వేధింపులు పెరుగుతున్నాయని, కుట్ర కేసులకు జర్నలిస్టులు బలి అయిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో ఉన్న ఫోటోగ్రఫీ జర్నలిస్ట్ కృష్ణ పై జరిగిన దాడిని ప్రజాస్వామ్యవాదులందరూ ఖండించాలని కోరారు. జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టడానికి రాష్ట్రస్థాయిలోనూ, జిల్లాల స్థాయిలోనూ మానిటరింగ్ కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యుజేఎఫ్ నాయకులు ఏడిద వెంకటేశ్వరరావు,కోన సత్తిబాబు,ఎన్.నీలకంఠం, బోయి రాంబాబు, ముద్దన సుబ్రహ్మణ్యం, తామరపల్లి రాజా, తాటికాయలు ధనరాజు, మహిపాల నాగరాజు, జల్లి జార్జ్ విక్టర్ కుమార్,డి. సోమేశ్, విత్తనాల కిషోర్,మట్టపర్తి రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం, వీవీప్యాట్ గోదాముకు పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలి

## - జిల్లా కలెక్టర్ డా.కృతికా శుక్లా

**ఉమ్మడితూర్పుగోదావరిజిల్లా బ్యూరో, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త**

ఈవీఎం, వీవీప్యాట్ (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల)లకు పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని ఎన్నికలు, రెవెన్యూ శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ డా.కృతికా శుక్లా ఆదేశించారు. కాకినాడ కలెక్టరేట్ వద్ద ఉన్న ఈవీఎం, వీవీప్యాట్ గోదామును సోమవారం జిల్లా కలెక్టర్ కృతికా శు క్లా..రెవెన్యూ, ఎన్నికలు, అగ్నిమాపక శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈవీఎంల రక్షణ, భద్రతకు సంబంధించి చేపడుతున్న ఏర్పాట్లను తనిఖీ చేసి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం మార్గనిర్దేశాల మేరకు ప్రతి నెల ఈవీఎం, వీవీప్యాట్ గోదామును క్షుణ్ణంగా తనిఖీ చేసి, సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు వెల్లడించారు. లోక్ సభ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఈవీఎం, వీవీప్యాట్ గోదాముకు మరింత మరింత భద్రత ఏర్పాట్లు చేయాలని ఆమె తెలిపారు. కార్యక్రమంలో కాకినాడ అర్బన్ తహసీల్దార్ కార్యాలయ సూపరింటెండెంట్ పీవీ సీతాపతి రావు, కలెక్టరేట్ ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ ఎం.జగన్నాథం ఇతర ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రాజశ్యామల అఖండ హెూమం

**అమలాపురం,పిబ్రవరి19,ప్రభాతవార్త.**

శ్యామల (రాజశ్యామల, మాతంగి) నవరాత్రులు పురస్కరించుకుని స్థానిక ఆదిశేష నిలయంలో పుష్యమాస అమావాస్యకు నల్లా అజేంద్రనాథ్ బగళా కర్తగా ప్రారంభమైన రాజశ్యామల అఖండ హెూమం పదకొండోవరోజుకు చేరింది. 240 గంటలకు పైగా అహెూరాత్రులు నిర్విరామంగా జరుగుతున్న అఖండహెూమ పూజా మహెూత్సవంలో సోమవారం అమ్మవారికి వేలాది నిమ్మకాయలు,తమలపాకులు, గులాబీ పూలతో సహస్రనామార్చన,విశేష పూజలు నిర్వహించారు.మూడురోజులు అఖండ హెూమం కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు.బ్రహ్మ, పరమశివుల నుండి వరాలు పొందిన నింబాసురుడు అనే రాక్షసుడు తన క్రూరమైన పనులతో ప్రజలను వేధించేవాడు.నింబాసురుని అకృత్యాలతో కలత చెందిన అగస్త్యుడు,నింబాసురుని వధించేందుకు దుర్గామాత కొరకు తీవ్రమైన తపస్సు చేస్తాడు. అగస్త్యుని ప్రార్థన మన్నించిన దుర్గాదేవి,శాఖంబరీ దేవి రూపంలో నింబాసురుడిని సంహరించేందుకు సిద్ధమైయ్యింది.అమ్మవారి దివ్యశక్తి ని చూసి,ఆమె పాదాల వద్ద స్థానం కల్పించమని వేడుకున్న నింబాసురుడికి, ప్రతికూల శక్తులను నిరోధించే నిమ్మకాయ రూపంలో ఆరాధించ బడతావని వరాన్ని అనుగ్రహించి అతనిని సంహరించి,భూమిని సస్యశ్యామలం చేసి శ్యామలదేవి అయ్యింది.అప్పటినుంచి శాక్తేయ, తంత్ర సాధనలో నిమ్మకాయ ముఖ్యమైన భాగంగా మారింది.



# వాడపల్లి వెంకన్నబంగారం,వెండి ఆభరణాలు తనిఖీ.

**ఆత్రేయపురం, ఫిబ్రవరి 19( ప్రభాతవార్త )**

కోనసీమ తిరుమల గా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి సంబంధించినబంగారం, వెండి ఆభరణములను సోమవారం దేవాదాయ శాఖ ఉప కమిషనర్ అల్లు వెంకట దుర్గా భవాని ఆలయ ఈవో, డిప్యూటీ కమిషనర్ బీహెచ్. వి. ఎస్. ఎన్. సమక్షంలో తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు రాపాక శ్రీనివాస్, శ్రీదేవి, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# అదుపు తప్పి రోడ్డు ప్రక్క గోతిలో పడిన తెలంగాణా ఆర్టీసి బస్సు

## స్వల్ప గాయాలతో బయటపడిన 21మంది ప్రయాణీకులు

## డ్రైవర్ అస్వస్తతకు గురికావడమే ప్రమాదానికి కారణం

**శంఖవరం ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**



జాతీయ రహదారిపై ప్రయాణిస్తున్న ఆర్టీసీ బస్సు ఒక్కసారిగా రోడ్డు ప్రక్కన గల గోతిలోకి వెళ్ళి పోవడంతో ప్రయాణీకులు తీవ్ర భయాందోళనలకు గురై, స్వల్ప గాయాలతో బయటపడ్డారు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... తెలంగాణా ఆర్టీసీకు చెందిన సూపర్ లగ్జరీ బస్సు సోమవారం ఉదయం విశాఖపట్నం నుండి భద్రాచలం ప్రయాణం సాగిస్తుంది. ఇంతలో శంఖవరం మండలంలోని కత్తిపూడి గ్రామ శివారులో గల రావికంపాడు జంక్షన్ సమీపానికి చేరుకునే సరికి బస్సు నడుపుచున్న డ్రైవర్ బిపి భాస్కరరావుకు రక్తపోటు తగ్గడంతో అస్వస్తతకు గురై బస్సు వేగం తగ్గించాడు. అయినప్పటికీ అతని ఆరోగ్య పరిస్థితి క్షీణించడంతో బస్సు అదుపు తప్పి రోడ్డు ప్రక్కనే గల గోతిలోకి వెళ్ళిపోయి, విద్యుత్ స్థంబాన్ని ఢీ కొట్టింది. ఈ హఠాత్ పరిణామంతో బస్సులో ప్రయాణిస్తున్న 21 మంది ప్రయాణీకులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. వీరందరు స్వల్ప గాయాలతో బయటపడడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. బస్సు ప్రమాద విషయం తెలుసుకున్న అన్నవరం ఎస్ఐ కిశోర్ సంఘటన స్థలానికి హుటాహుటిన చేరుకుని, ప్రమాద ఘటనపై డ్రైవర్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రయాణీకులు అందరికీ 108లో చికిత్స అందించారు. వీరందరినీ వారి వారి గమ్యస్థానాలకు చేర్చేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లును చేశారు.

# భాజపా నేతలు ఇంటింటా ప్రచారం

**కాకినాడ రూరల్, ఫిబ్రవరి 19 (ప్రభాతవార్త):**

రూరల్ నియోజకవర్గ పరిధిలోని కరప మండలం నడకుదురు గ్రామంలో భారతీయ జనతా పార్టీ జిల్లా మీడియా ఇంచార్జి తుమ్మలపల్లి నారాయణ ఆధ్వర్యంలో అసెంబ్లీ కో కన్వీనర్ ఘంటసాల గోవిందరాజు బిజెపి నేతలతో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రచారం నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ ఈ దేశానికి,రాష్ట్రానికి ప్రతి పేద వ్యక్తికి చేస్తున్న సంక్షేమ పథకాల నరేంద్ర మోడీ క్యాలెండర్లు,కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి పైడా రవీంద్ర , జిల్లా కోశాధికారి చోడిశెట్టి రమేష్ బాబు, భాజపా జిల్లా సెక్రటరీ కాళ్ళ ధనరాజు, పక్కి మాణిబాల,,రూరల్ అసెంబ్లీ విస్తారక్ ధర్మేంద్ర, దుర్గప్రసాద్,పెద్దకాపు,పడాల వాసు, మాగపు సుబ్రహ్మణ్యం,శివ,తదితరులు పాల్గొన్నారు.




# ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా వాలంటీర్ వ్యవస్థ

## -జగ్గంపేట వైసిపి ఇంచార్జ్ మాజీ మంత్రి తోట నరసింహం

**గండేపల్లి ఫిబ్రవరి 19 (ప్రభాతవార్త):**



దేశంలో ఎక్కడా లేనివిధంగా ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వాలంటీర్ వ్యవస్థను ప్రవేశపెట్టారని జగ్గంపేట వైసీపీ ఇంచార్జ్ మాజీ మంత్రి మాజీ పార్లమెంటు సభ్యుడు తోట నరసింహం తెలిపారు. సోమవారం మండల కేంద్రమైన గండేపల్లి ఎంపీడీవో కార్యాలయం వద్ద వాలంటీర్లకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నరసింహం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాలంటీర్లు ప్రజలకు కరోనా టైం లో ఎనలేని సేవలు అందించారని, పార్టీలకు అతీతంగా ప్రభుత్వమిచ్చే ప్రతి క్షేమఫలాన్ని అందిస్తున్నారని, ఒకటో తేదీ తెల్లవారుజామునే అర్హులైన ప్రతి ఇంటికి వెళ్లి పెన్షన్లు అందిస్తున్నారన్నారు. అనంతరం ప్రభుత్వం వాలంటీర్లకు వారు చేసే సేవలకు పురస్కారాలుగా సేవా వజ్ర సేవా మిత్రా సేవారత్న అని బిరుదులతో కొంత నగదును ఇస్తుందని గండేపల్లి మండలంలో సేవా వజ్ర కింద నాయికంపల్లి గ్రామానికి చెందిన గ్రంథం గౌరీ కి 45000 మండలంలో సేవా రత్న కింద మరో ఐదు మందికి 30,000. అదేవిధంగా మిగిలిన వాలంటీర్లు 270 మందికి సేవా మిత్రా కింద 15000 చొప్పున పురస్కారాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చల్లగల్ల దొరబాబు, రామకుర్తి శ్రీరామచంద్రమూర్తి, తాళ్లూరి మధు కుమార్, కుంచే చినబాబు, పరిమి వెంకటేశ్వరరావు,వబ్బిన్ని వీరబాబు, పోకల సుబ్బారావు, మద్దిపట్ల రామకృష్ణ, సాని పినీ తారకం గొర్రెల శివ, ఎంపీడీవో హనుమంతరావు, మరియు వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో ఏ మూల చూసినా అభివృద్ధి కాదు..

-ఏ ఊరుకెళ్లినా నీ ఐదేళ్ల పాలనా విధ్వంసం కనిపిస్తోంది

-మా నాయకుడితో చర్చకు సిద్ధమా

-రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ

**జగ్గంపేట/గండేపల్లి ఫిబ్రవరి 19 (ప్రభాతవార్త):**

జగ్గంపేట మండలం ఇర్రిపాకలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ మీడియాతో మాట్లాడుతూ అభివృద్ధి పాలన ఎవరిదో....విధ్వంసం ఎవరిదో జగన్ రెడ్డితో చర్చించేందుకు మా నాయకుడు చంద్రబాబు నాయుడు సిద్ధంగా ఉన్నారని ఈ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి సిద్ధంగా ఉన్నాడా అని జ్యోతుల నెహ్రూ ప్రశ్నించారు.ఎవరి పాలన స్వర్ణయుగమో...ఎవరి పాలన రాతి యుగమో తేల్చేద్దాం చంద్రబాబు నాయుడుతో చర్చకు రండి అంటూ జ్యోతుల నెహ్రూ సవాల్ విసిరారు. జగన్ సిద్ధం అని సభలు పెట్టి అబద్ధం మాటలు చెపుతున్నాడని నెహ్రూ అన్నారు.2019లో ప్రజలు ఇచ్చిన ఒక్క చాన్సే జగన్ కు రాజకీయంగా చివరి చాన్స్ ఈ ఎన్నికల తర్వాత జగన్ రెడ్డి మూట ముళ్ళు సర్దుకుని రాష్ట్రం వదిలి పోవాలని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఫ్యాను రెక్కలు విరిచెయ్యడానికి జనం కసితో సిద్ధంగా ఉన్నారని నెహ్రూ మీడియాతో అన్నారు. ఓటమి భయంతో బదిలీలు అంటూ 77 మందిని జగన్ మడత పెట్టాడు మిగిలిన వాళ్లను, ఈ జగన్ రెడ్డిని 50 రోజుల్లో ఇక జనం మడత పెట్టడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు.రూ.10 ఇచ్చి రూ.100 దోచిన జగన్ సంక్షేమ గురించి చెప్పడం దెయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉందని నెహ్రూ తీవ్రంగా విమర్శించారు.సమాజానికి ఫోర్త్ పిల్లర్ ఉన్న మీడియాను వాస్తవాలు ప్రజలకు తెలియజేస్తుంటే తనకు వ్యతిరేకంగా వార్తలు రాస్తున్నారా అంటూ తన రౌడీ మూకలు, గుండాలతో దాడి చేయడం హేయమైన చర్య సమాజానికే సిగ్గుచేటని నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా టిడిపి క్రిస్టియన్ విభాగం అధ్యక్షులు కన్నబాబు, రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు అడపా భరత్ బాబు, గండేపల్లి మండల టిడిపి అధ్యక్షులు పోతుల మోహన్ రావు, సుంకవిల్లి రాజు, జిల్లా దివ్యాంగుల అధ్యక్షులు మండపాక అప్పన్న దొర, పిటి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



# ద్వారంపూడి అనుచితవ్యాఖ్యల పట్ల మత్స్యకారులు తీవ్ర అభ్యంతరం

**కాకినాడ రూరల్, ఫిబ్రవరి 19 (ప్రభాత వార్త):**

కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి ఇటీవల జరిగిన పాత్రికేయుల సమావేశంలో మత్స్య కారులను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలకు కాకినాడ రూరల్ మత్స్యకార నాయకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసి ఆయన వ్యాఖ్యలను ఖండించారు. కాకినాడ రూరల్ మండలం సూర్యారావు పేట లో సోమవారం జన సేన నాయకులు సొదే ముసలయ్య, మత్స్యకార నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒకా మీడియా సమావేశంలో ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి మత్స్యకారులను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు తమ జాతిని కించపరిచే విధంగా మాట్లాడడాన్ని ఖండిస్తున్నామని, వ్యక్తిగతంగా వారికి ఏమైనా ఉంటే తేల్చుకోవాలని అంతే కానీ మత్యాకర జాతి అని సంభాషించడం పై అభ్యంతరం వ్యక్తం చేస్తున్నామన్నారు. మీ రాజకీయ లకు మమల్ని వాడుకుని జాతి అని అనటం ఎంత వరకు సబబు అని ప్రశ్నించారు. రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు.



# వద్దిపర్రులో చర్చి దగ్ధం పై పోలీసులకు ఫిర్యాదు.

**ఆత్రేయపురం, ఫిబ్రవరి 19( ప్రభాతవార్త)**

ఆత్రేయపురం మండలం వద్దిపర్రు గ్రామ రేవు నందుగల బైబిల్ మిషన్ వేతస్థతశాల తెల్లవారుజామున కాలి పోయింది. దీనిపై సంబంధిత పాస్టర్ దాసరి మోషే ఆత్రేయపురం పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎస్ శ్రీనివాసు తెలిపారు. ఈ చర్చి దగ్ధంపై తగు చర్యలు తీసుకోవాల్సిందిగా సమాచార శాఖ మాజీ డైరెక్టర్ ఎం ఫ్రాన్సిస్ జిల్లా కలెక్టర్,ఎస్పీ ఎస్ శ్రీధర్ లను కోరారు. ఆయన సోమవారం సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఇక్కడ అన్ని మతాలవారు శాంతియుతంగా జీవిస్తున్నారని విద్వేషాలు రెచ్చగొట్టడం సరైనది కాదని, పునరావృతం కాకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాల్సిందిగాకోరారు. జిల్లాలోని అన్ని చర్చలు వద్ద అవసరమైన రక్షణ చర్యలు చేపట్టాల్సిందిగా కోరారు.



# ఈతకు వెళ్లి యువకుడు మృతి

**యు.కొత్తపల్లి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :**

ఇంతకు వెళ్లి ఒక ఎప్పుడు మృతి చెందినట్లు సోమవారం పోలీసులు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం విశాఖ జిల్లా పెదగంట్యాడ మండలానికి చెందిన షేక్ మౌలాలి(22) పొన్నాడలో జరుగుతున్న బషీర్ బిబి దర్గా ఉర్సు ఉత్సవాలకు హాజరయ్యాడు. పొన్నాడ శివారు రామనపాలెం ఉప్పుటేరు వద్ద ఆదివారం సాయంత్రం ఈత కొట్టడానికి దిగాడు. ఉప్పుటేరులో ఈత కొడుతూ మౌలాలి గల్లంతయ్యాడు. దీంతో మౌలాలి కోసం గాలించగా సోమవారం మధ్యాహ్నం మృతి చెంది లభించాడు. తన తమ్ముడు షేక్ హబీబ్ ఇచ్చిన ఫిర్యాదుతో ఎస్సై స్వామి నాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం బంధువులకు అప్పగించారు.

# అభివృద్ధి పాలన ఎవరిది..? విధ్వంసం ఎవరిది...?

## చర్చకు సిద్ధమా సవాల్ విసిరిన మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ

**పిఠాపురం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :**

తెలుగుదేశం, వైసిపి ప్రభుత్వ హయాంలలో ప్రజలకు చేసిన అభివృద్ధి వ్యత్యాసాలపై చర్చికి సిద్ధమా అంటూ పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన పార్టీ కార్యాలయంలో సోమవారం నాయకులు, కార్యకర్తలతో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఫ్యాన్ రెక్కలు విరిచేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని వర్మ పేర్కొన్నారు. అభివృద్ధి పాలన ఎవరిదో....విధ్వంసం ఎవరిదో జగన్ రెడ్డితో చర్చించేందుకు నేను సిద్ధం బూటకపు ప్రసంగాలు కాదు... దమ్ముంటే నాతో బహిరంగ చర్చకు జగన్ సిద్ధమా...? ఎవరి పాలన స్వర్ణయుగమో... ఎవరి పాలన రాతి యుగమో.. తేల్చేద్దాం. చర్చకు వచ్చే ధైర్యం జగన్ కు ఉందా...? జగన్ సిద్ధం అని సభలు పెట్టి...అశుద్ధం మాటలు చెపుతున్నాడన్నారు. 2019లో ప్రజలు ఇచ్చిన ఒక్క చాన్సే జగన్ కు రాజకీయంగా చివరి చాన్స్ వచ్చే ఎన్నికల్లో ఫ్యాను రెక్కలు విరిచెయ్యడానికి జనం కసితో సిద్ధంగా ఉన్నారన్నారని జోష్యం చెప్పారు. ఓటమి భయంతో బదిలీలు అంటూ 77 మందిని జగన్ పక్కన పెట్టారని మిగిలిన వారి పని 50 రోజుల్లో జనం చూస్తారన్నారు. వైసిపి ప్రభుత్వ హయాంలో రూ.10 ఇచ్చినట్లు ఇచ్చి... రూ.100 దోచిన జగన్ సంక్షేమ గురించి చెప్పడమా? అంటూ ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా అభివృద్ధి లేకపోగా ప్రతి ఊర్లోనూ వైసిపి 5 ఏళ్ల పాలనా విధ్వంసం కనిపిస్తోందన్నారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వ ఆరాచక, విధ్వంస పాలనపై సీఎంతో చర్చకు తాను సిద్ధమని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు తెలిపారన్నారు. వందల కోట్లు ఖర్చు చేస్తూ....అధికార దుర్వినియోగంతో సిద్ధమని సభలు పెడుతూ జగన్ చెబుతున్న అసత్యాల నిగ్గుతేల్చేందుకు తాను సిద్ధమని చంద్రబాబు నాయుడు ప్రకటించారన్నారు. బూటకపు ప్రసంగాలు, తప్పుడు ప్రచారాలు కాదు... దమ్ముంటే నాతో బహిరంగ చర్చకు జగన్ సిద్ధమా? ఏ అంశం మీదైనా.. ఎక్కడైనా, ఏ రోజైనా చర్చకు నేను సిద్ధమేనని చంద్రబాబు అన్నారన్నారు. ఎవరి పాలన స్వర్ణయుగమో...ఎవరి పాలన రాతియుగమో చర్చిద్దాం..చర్చకు వచ్చే దమ్ముందా జగన్ అంటూ సవాల్ చేశారన్నారు. 2019లో ప్రజలు ఇచ్చిన ఒక్కఛాన్సే జగన్ కు చివరి ఛాన్స్ కానుందని వర్మ అన్నారు. రూ.10 ఇచ్చి రూ.100 దోచిన జగన్ సంక్షేమ గురించి చెప్పడమా? సహజ వనరుల దోపిడీతో, స్కాం కోసమే స్కీం పెట్టిన విధానాలతో అత్యంత ధనిక ముఖ్యమంత్రిగా మారిన జగన్.... పేదల జీవితాల గురించి మాట్లాడే అర్హత ఎక్కడిదని ప్రశ్నించారు. వైసిపి పాలనలో అన్ని వర్గాలను మోసం చేసి...సామాజిక ద్రోహం చేసిన జగన్.. సామాజిక న్యాయం అనే పదం పలికే అర్హతే లేదన్నారు. జగన్ చెప్పినట్లు రాబోయే ఎన్నికల్లో ప్రతి బాధిత కుటుంబం వైసీపీని ఓడించేందుకు స్టార్ ప్రచార కార్యక్రమం కాబోతోందన్నారు. వచ్చే ఎన్నికలు నిజమైన పెత్తందారు జగన్ కు 5 కోట్ల ప్రజలకు మధ్య యుద్ధమన్నారు. టీడీపీ తెచ్చిన 120 సంక్షేమ పథకాలు రద్దు చేసిన జగన్ ప్రభుత్వాన్ని రద్దు చేయడానికి జనం సిద్ధంగా ఉన్నారన్నారు. ఎస్.సి., ఎస్టీ, బీసీ, మైనారిటీ సబ్ ప్లాన్ నిధులు లక్ష కోట్ల రూపాయలు దారి మళ్లించిన జగన్ పై పేదలు యుద్ధానికి సిద్ధంగా ఉన్నారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో దళితులకు ఇచ్చిన సబ్ ప్లాన్ నిధులు, ఇన్నోవా కార్లు, నిరుద్యోగ భృతి, 11 డిఎస్సీలతో ఇచ్చిన 1.50 లక్షల టీచర్ పోస్టులు, రైతు రుణమాఫీ, అన్నదాత సుఖీభవ, పసుపు కుంకుమ, చంద్రన్న బీమా, పండుగ కానుకలు, పెళ్లి కానుకలు, ఇరిగేషన్ ప్రాజెక్టులు, అమరావతి, 16 లక్షల కోట్ల పెట్టుబడులు, 10 లక్షల ఉద్యోగాలు వంటి సంక్షేమ పథకాలను ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అదేవిధంగా మహిళల కోసం 22 పథకాలు తెచ్చిన పార్టీ తెలుగుదేశం ఒక్కటేనన్నారు. జగన్ రెడ్డి పేరు చెబితే బాబాయిపై గొడ్డలి వేటు, కోడికత్తి శీను, ప్రభుత్వ టెర్రరిజం, క్విడ్ ప్రోకో, ల్యాండ్, శాండ్, వైన్, మైన్ మాఫియా గుర్తొస్తాయన్నారు. జగన్ పేరు చెపితే అధిక ధరలు, పన్నులు, ఛార్జీల పెంపు, అప్పులు, బాదుడు, మోసాలు, దొంగ ఓట్లు, హింసా రాజకీయాలు గుర్తొస్తాయని దుయ్యబట్టారు. మ్యానిఫెస్టోలో మద్య నిషేధమని దాన్ని మద్య నియంత్రణని రూ.1.50లక్షల కోట్ల మద్యం అమ్మిన జగన్ విశ్వసనీయత గురించి చెపితే జనం నమ్మాలా అని ప్రశ్నించారు. 98 శాతం మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలయ్యాయని చెపుతున్న మాటలు పూర్తిగా బూకటమన్నారు. ధరలు, పన్నులు, చార్జీలు, అప్పుల బాధుడుతో ఒక్కో కుటుంబంపై రూ.8 లక్షల భారం మోపడం జరిగిందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో 9 సార్లు కరెంట్ చార్జీలు పెంచిన జగన్ పేదల గురించి ఎన్నికల సమయంలో మాయ మాటలు చెపుతున్నాడని ఎద్దేవా చేశారు. రైతు భరోసాలో రూ.37వేలు మాత్రమే ఇచ్చారని, తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రైతు రుణమాఫీ ద్వారా ఒకే సారి రూ.50 వేలు ఇచ్చిందన్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టులను రివర్స్ చేసి, రైతుల సబ్సిడీల నిలిపివేసిన జగన్ కు అసలు రాయలసీమలో సభ పెట్టే అర్హతే లేదన్నారు. విభజన అనంతరం తెలుగుదేశం ప్రభుత్వ హయంలో అనేక అడ్డంకులు సవాళ్ళు అధిగమించి రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో తీసుకువెళితే జగన్ తన విధ్వంస పాలనతో విభజన కంటే ఎక్కువ నష్టం చేశారన్నారు. టీడీపీ హయాంలో 14 శాతం ఉండే వృద్ధిరేటు ఈ ప్రభుత్వం వచ్చాక 10.93 శాతానికి పడిపోయిందని, వైసీపీ ప్రభుత్వ హయంలో వృద్ధి రేటు 4.06 శాతం తగ్గింది, టాక్స్ రూపంలో ప్రభుత్వానికి ఏడాదికి రూ.30 వేల కోట్లు ఆదాయానికి గండి పడిందన్నారు. విభజన జరిగినప్పుడు మనకంటే తెలంగాణ 35 శాతం అధికంగా తలసరి ఆదాయం ఉంటే 2014 తర్వాత ఏపీలో టిడిపి పాలన ద్వారా వ్యత్యాసాన్ని 27.5 శాతానికి తగ్గించడం జరిగిందన్నారు. 2019 తర్వాత ముఖ్యమంత్రి జగన్ వల్ల ఏపీ తలసరి ఆదాయం తెలంగాణతో పోల్చితే 44 శాతం తక్కువగా ఉందని, అభివృద్ధి లేక ప్రజల జీవన ప్రమాణాలు దారుణంగా పడిపోవడమే దీనికి కారణమన్నారు. రాష్ట్రంలో అక్రమ కేసులు, అధికార దుర్వినియోగం తప్ప జగన్ సాధించింది శూన్యమన్నారు. ప్రభుత్వ అక్రమాలను ప్రశ్నించిన ప్రతిపక్షాలకు సమాధానం చెప్పలేకే కేసులతో వేధిస్తున్నారన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాన్ పై తాజాగా కేసు పెట్టడాన్ని ఆయన ఈ సందర్భంగా ఖండిచారు. జగన్ కేసులు పెట్టినా....దాడులు చేసినా ప్రశ్నించే గళాలన్నీ అణిచివేయలేరని ప్రజల్లో తిరుగుబాటు మొదలైందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రజలు ఎన్నికల కోసం ఎదురుచూస్తున్నారని తమ జీవితాలు నాశనం చేసిన ఫ్యాన్ రెక్కలు విరగొట్టడానికి జనంతో కసితో ఉన్నారన్నారు. పిఠాపురం నియోజకవర్గానికి వస్తే వైసీపీ అధికార ఎంపి,ఎమ్మెల్యే ఇద్దరూ కూడా చర్చికి సిద్ధం అయితే రావచ్చునని, వైసిపి చేసిన అభివృద్ధి, టిడిపి చేసిన అభివృద్ధి చెప్పడానికి మేము సిద్ధమని, సవాల్ విసిరారు. అధికార ఎమ్మెల్యే, ఎంపి ప్రజలను చాలా నష్టపరిచారని రైతుల నోట్లో మట్టి కొట్టి ఏలేరు ఫేస్ 2 మొదలు పెట్టిన పనులను రద్దు చేసారన్నారు. పురుషోత్తపట్నం ప్రాజెక్ట్ పూర్తయితే పిఠాపురం ఆయుకట్టుకు వచ్చే నీరు పుష్కలంగా వస్తాది, ఆ ప్రాజెక్ట్ కూడా రద్దు చేసారు, ఏలేరు నీరు 3 టీఎంసీ తాండవాకు దారాదత్తం చేసారన్నారు. అదే విధంగా కాపు సామజిక కళ్యాణ మండపాలు, హార్బర్, స్పోర్ట్స్ కాంప్లెక్స్ లు కూడా ఈ ప్రభుత్వం వచ్చాక నిర్మాణాలు నిలిపివేశారన్నారు. నిరుపేదలుకు కేటాయించిన టిడ్కో గృహాలు నేటికి అందజేయకుండా అపార్ట్ మెంట్స్ పూర్తిగా దుర్వినియోగం పరిచారు. వైసీపీ ప్రభుత్వం కింద స్థాయి ఎమ్మెల్యే నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి వరకూ ఏమి చేయలేదనే చర్చకు సిద్ధమని చంద్రబాబు నాయుడు సవాల్ విసిరారని వర్మ తెలిపారు. అభివృద్ధికి మారుపేరు చంద్రబాబు నాయుడు అయితే విధ్వంసానికి మారుపేరు జగన్ రెడ్డన్నారు .ఈ కార్యక్రమంలో రెడ్డం భాస్కర రావు, దేవరపల్లి రామారావు, కొండేపూడి సూర్యప్రకాష్, ఎలుబండి రాజారావు, మాజీ జడ్పీటీసీ సభ్యులు బర్ల అప్పారావు, మడికి ప్రసాద్, బత్తుల చైతన్య రాజేష్, కౌన్సిలర్ అల్లవరపు నగేష్, రాయుడు శ్రీను మరియు నాయకులు కోరుప్రోలు శ్రీను, మసకపల్లి రాజా, అడ్డూరి శ్రీను, కోడిగుడ్ల పెద్దబాబు, మొల్లి మరిడి రాజు, ఆలం దొరబాబు, మాజీ కౌన్సిలర్ దుర్గాడ విజయ లక్ష్మి, పొన్నాడ గంగాభవాని, మరియు వరదా సత్తిబాబు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# టీడీపీ ఎన్నికల శంఖారావం

**అమలాపురం,పిబ్రవరి19,ప్రభాతవార్త**

అమలాపురం పట్టణంప్రాంతాల లో బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారంటీ ఎన్నికల శాంఖారావం యాత్రను అమలాపురం టీడీపీ ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు ప్రారంభించారు. యాత్రలో భాగంగా టీడీపీ అధినేత చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించి, ప్రతి ఇంటికి కరపత్రాలను పంపిణి చేశారు.ర్యాలీ గా ప్రచారం లో నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు తిక్కిరెడ్డి నేతాజీ,రాష్ట్ర కార్యదర్శి పెచ్చెట్టి చంద్రమౌళి, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు పొలమూరి ధర్మ పాల్, రాష్ట్ర వాణిజ్య విభాగ అధికార ప్రతినిధి కర్రి రామస్వామి, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు పెచ్చేట్టి విజయలక్ష్మి,జిల్లా రైతు అధ్యక్షులు మట్టా మహాలక్ష్మి ప్రభాకర్,మాజీ మున్సిపల్ చైర్మన్ చిక్కాల గణేష్,నాయకులు నల్లా స్వామి,అధికారి బాబ్జి, బొర్ర వెంకటేశ్వరరావు,బొర్రా ఈశ్వరరావు,జంగా అబ్బాయి వెంకన్న,వలవల శివరావు, ఒంటెద్దు బాబు,మాకిరెడ్డి పూర్ణిమ,భాస్కర్ల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా వీరన్న బాబు సంబరాలు

**అమలాపురం రూరల్ ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**

75 సంవత్సరాలుగా పాత బండారులంక వీరన్న బాబు సెంటర్ లో,,అమ్మన్న ,, ఆధ్వర్యంలో జరుగుతున్న ,,వీరన్న బాబు, సంబరాలు రాష్ట్ర నలుమూలల నుండి వేలాదిగా భక్తులు విచ్చేశారు, వీరన్న బాబు దర్శించారు. ఈ సందర్భంగా మెట్ల రమణబాబు , అయితాబత్తుల ఆనందరావు ,,శ్రీ అమ్మన్న ,,ను ఘనంగా సన్మానించారు. సుమారు 15 వేల మందికి అన్నదానం చేశారు.



# అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం వేడుకలు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**

ఫిబ్రవరి 21వ తేదీనఅంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా ఐఎస్ఓ గుర్తింపు పొందిన అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ శ్రీశ్రీ కళావేదిక జిల్లా శాఖ, ఉభయ తెలుగు రాష్ట్రాల అధ్యాపకుల సంఘం , కోనసీమ రచయితల సంఘం ఆధ్వర్యంలో "తెలుగు భాషా సంబరాలు" జరుగుతాయి. అమలాపురం సాయి సంజీవిని ఆసుపత్రి ఆడిటోరియంలో ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు శ్రీ శ్రీ కళావేదిక జిల్లా శాఖ అధ్యక్షుడు, తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ ఉభయ తెలుగు రాష్ట్రాల అధ్యాపకుల సంఘం గౌరవ ఉపాధ్యక్షులు సీనియర్ తెలుగు లెక్చరర్ నల్లా నరసింహమూర్తి సోమవారం ఒక ప్రకటనలో తెలిపా రు. ఈ సందర్భంగా అమలాపురం సాయి సంజీవిని ఆసుపత్రి సాహితీ వేదిక లో శ్రీ శ్రీ కళావేదిక కోనసీమ జిల్లా గౌరవ అధ్యక్షులు, సాయి సంజీవిని వాకర్స్ యోగ ఆరోగ్య సంస్థ అధ్యక్షులు మున్సిపల్ వైస్ చైర్మన్ రుద్రరాజు వెంకటరాజు నాని రాజు అధ్యక్షతన కవి సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు .మాతృ భాష విశిష్టతపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, తెలుగు కవిత్వంలోని లఘు రూపాలైననానీలు, హైకూలు, గాలిపటాలు, రెక్కలు, లక్క పిడతలు, వంటి ప్రక్రియలపై కవితలు పోటీలు కూడా నిర్వహిస్తున్నట్లు నల్లా వివరించారు. శ్రీశ్రీ కళావేదిక కన్వీనర్,కో.ర.సం. అధ్యక్షులు బీ.వీ.వి సత్యనారాయణ , నాని రాజు, పసలపూడి సతీష్ వ్యాసరచన, కవితల పోటీలో పాల్గొని విజేతలైనవిద్యార్థులకు బహుమతులు అందజేస్తారని ఆయన చెప్పారు సభకు కవులు ,సాహితీ మిత్రులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# తగ్గేదేలే టిక్కెట్లకు ఎదురు చూపులు

## టీడీపీ, జనసేనలో ఉత్కంఠ

**అమలాపురం,ఫిబ్రవరి18,ప్రభాతవార్త.**

ఎన్నికలు తరుముకు వస్తుండగా కూటమిగా భావించే టిడిపి, జనసేన సీట్ల కేటాయింపులపై తేల్చకపోవడంతో నియోజకవర్గా ల్లో ఉత్కంఠకు దారి తీస్తుంది. ఇప్పటికే జిల్లాలో రాజోలు నుంచి జనసేన,మండపేట నుంచి టిడిపి పోటీ చేస్తామని ఆయా పార్టీల అధినేతలు ప్రకటించడంతో మిగిలిన ప్రాంతాల్లో ఆశావహుల మధ్య అంతర్గత పోరు తలెత్తుతోంది. అయితే ఈరెండు స్థానాల్లో ఆయా పార్టీలు గత ఎన్నికల్లో విజయం సాధించాయి. రానున్న ఎన్నికలను ప్రతిష్టాత్మకం గా భావిస్తున్న ఇరుపార్టీల నేతలు ఇందుకు అనుగుణంగా సిట్లకోసం పావులు కదుపుతున్నారు. ఓప్రక్కన లెక్కతేల్చేస్తూ ఎవరెన్ని వ్యూహాలతో వచ్చినా తాము తగ్గేదే లేదనట్లుగా మార్పులు చేర్పులతో అదికార వైఎస్సార్ సీపీ ఖరారు చేస్తూ ముందుకు వస్తోంది. ఇక మిత్రపక్షమైన టీడీపీ,జనసేన మధ్య సీట్ల సర్ధుబాటుకు క్షేత్రస్థాయిలో వస్తోన్న వత్తిళ్ళు కూడా తీవ్ర స్థాయిలోనే వుంది. ప్రధానంగా అమలాపురం,రాజోలు, కొత్తపేట లలో పరిస్థితులు అదినాయకత్వాలకు సైతం కలవరపెడుతున్నాయి.సీట్లు ప్రకటించిన రాజోలు,మండపేట లతోపాటు ఇతర నియోజవర్గాల్లో టీడీపీ,జనసేన పార్టీల మధ్య పోరుబాటను తలపిస్తోంది. ఈ ప్రాంతాల్లో నేతలు అదిష్టానాలవద్దే తమ నిర్ణయాలను తేల్చి చెప్పారు.రాజోలు లో టీడీపీ కే కేటాయించాలని,అభ్యర్థి గా నియోజకవర్గ ఇన్ ఛార్జ్ గొల్లపల్లి సూర్యారావు ను ప్రకటించాలని రాష్ట్రఅధ్యక్షుడు అచ్చంనాయుడు వద్ద అమరావతి రాష్ట్ర పార్టీ కార్యాలయంలో వందలాది మంది ధర్నా చేశారు.గొల్లపల్లి కి న్యాయం చేస్తామని మరో స్థానం కల్పిస్తామని చెప్పినా గొల్లపల్లి ఇంతవరకు తేల్చలేదు.అలాగే మండపేట లో తమను బేఖాతరు చేస్తూ ఏకపక్షంగా టీడీపీ అధినేత చంద్రబాబు వేగుళ్ళ జోగేశ్వర్రావు నుమరోసారి ఆశ్వీరదించాలని అనడంలో కంగుతిన్న జనసేన ఇన్ ఛార్జ్ వేగుళ్ళ లీలాకృష్ణ అప్పటికప్పుడు జిల్లా కు చెందిన జనసేన నియోజకవర్గ ఇన్ ఛార్జ్ లతో అత్యవసర సమావేశం నిర్వహించుకుని జనసేనలో నెంబర్ టూ గావున్న నాదెండ్ల మనోహర్ కి పిర్యాదు చేసారు. ఆమరుసటి రోజే తన అనుచరగణంతో కలిసి అమరావతిలో పవన్ కల్యాణ్ కి తమ ఆవేదన వ్యక్తంచేశారు. దీంతో అప్పటినుండి లిలాకృష్ణ,ఆయన సతీమణి అనితలు మౌనముద్రలో వున్నారు.అటు టీడీపీ కార్యక్రమాలు కు హాజరు గాకుండా,ఇటు జనసేన కార్యక్రమాలను కూడా నిర్వహించడం లేదు. జిల్లా కేంద్రమైన అమలాపురం లోఎత్తులు పై ఎత్తులతో ఇరుపార్టీల మధ్య రసవోత్తర రాజకీయాలు చోటు చేసుకుంటున్నాయి.గత ఎన్నికల్లో అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గం నుండి టిడిపి నుంచి మాజీ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, జనసేన నుంచి శెట్టిబత్తుల రాజబాబు పోటీచేయగా ప్రస్తుతం వారిరువురు ఇన్చార్జిలుగా కొనసాగుతున్నారు. రానున్న ఎన్నికల్లో పోటీకి తలపడేందుకు ఎవరికి వారు అధిష్టాన ఆదేశాలు కొరకు ఎదురుచూస్తున్నారు. ఎన్నికల్లో కూటమి కట్టిన టిడిపి, జనసేన పార్టీలు అమలాపురం సెగ్మెంట్ నుంచి ఏ పార్టీ పోటీ చేసేది ఇంకా ప్రకటనలు రాకపోగా తామంటే తామేనని జనసేన, టిడిపిలు కాలుదవుతున్నాయి. జనసేన మహా సంకల్ప యాత్ర పేరుతో ఇన్ ఛార్జ్ శెట్టిబత్తుల రాజబాబు దూకుడు ప్రదర్శిస్తున్నారు.జనసేనను ఇంటింటికి తీసుకువెళ్లేందుకు రానున్న ఎన్నికల్లో ఓటర్లను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారు. అలాగే పార్టీ కార్యక్రమాల్లో తనదైన శైలిలో టిడిపి ఇంచార్జ్ అయితాబత్తుల ఆనందరావు విజయవంతం చేస్తున్నారు. మూడు నెలల క్రితం చేపట్టిన మహా సంకల్ప యాత్ర వంద రోజులు దాటడంతో పట్టణంలో ఇంటింటికి జనసేన కరపత్రాలను పంచి పెడుతున్నారు.స్థానిక సమస్యలు వాటి పరిష్కారాలు, నియోజవర్గ ఎన్నికల హామీలు, జనసేన సిద్ధాంతాలను రాజబాబు ప్రచారం చేస్తున్నారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ పేరుతో నియోజవర్గఅన్ని ప్రాంతాలను కవర్ చేస్తూ ఆనందరావు ముందుకు వెళుతున్నారు.ఒకపక్క ఇరు పార్టీల నేతలు టిక్కెట్లు రేసులో పోటీపడుతూ అధిష్టానం నిర్ణయాలు మేరకు టికెట్ ఎవరికి ఇచ్చినా కలిసి పని చేస్తామని చెబుతున్నారు.వైఎస్సార్ సిపి కిచెందిన శెట్టిబలిజ సామాజిక వర్గ నేతలు వాసంశెట్టి సత్యం వర్గం టీడీపీ లోకి చేరగా వారితో కలిసి అదేప్రాంతంలో వున్న ప్రభుత్వ మధ్యంషాపు ను తొలగించాలని జనసేన ఇన్ ఛార్జ్ రాజబాబు ఆందోళన చేపట్టారు.వీరితో టీడీపీ ఇన్ ఛార్జ్ ఆనందరావు కూడా అందులో భాగస్వామ్యం వహించారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ను అమలాపురం తీసుకువచ్చేందుకు రాజబాబు ఏర్పాట్లు చేస్తున్నారు.అలాగే ఎన్నికల ప్రచార రథంను టిడిపి ఇన్చార్జ్ ఆనందరావు సిద్దంచేసి అయినవిల్లి వినాయకుని ఆలయం వద్ద పూజలు చేసి ఎన్నికల శంఖారావం ని ప్రారంభించారు. ఇలా ఎవరికివారు నియోజవర్గ నలుమూలల నుంచి నేతలను, కార్యకర్తలను వెంటేసుకుని ఎన్నికల ప్రచార భేరిని తలపించే విధంగా రోజు కార్యక్రమాలను అమలు చేస్తూ మరోపక్క అధిష్టానం వద్ద సీటు కోసం తమ పలుకుబడిని ఉపయోగిస్తున్నారు. అయితే ఈ ఇరువురి అభ్యర్థులకు ఆయా పార్టీలలో అంతర్గత పోరుకూడా మరో ఆశావహులు రూపంలో పొంచిఉంది.ఈ పరిస్థితుల్లో టికెట్లు సంగతి ఎలా ఉన్నా ఏ పార్టీకి ఏ స్థానం కేటాయిస్తారనేది ఎక్కువగా ఉత్కంఠకు దారి తీస్తోంది.అయితే ఈ పరిణామాలు రానున్న ఎన్నికల్లో తీవ్ర ప్రభావం చూపే అవకాశాలు ఉన్నట్లు ఆయా పార్టీ సీనియర్లు అభిప్రాయపడు తున్నారు.జనసేన,టిడిపిలతోపాటు బిజెపి కూడా కూటమితో కలిసే అవకాశాలు ఉన్నందున సీట్ల కేటాయింపు ప్రకటనలో జరుగుతున్న జాప్యం కి కారణంగా తెలుస్తోంది.

# ఐటి ఎగుమతుల్లో దేశానికే తెలంగాణ ఆదర్శం కావాలి

## ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు



సోమవారం ఫ్యాబ్‌సిటీలోని రీన్యూస్ సోలార్ ఎనర్జీ సిస్టమ్స్ ఎంఒయు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి శ్రీధర్‌బాబు తదితరులు

**మహేశ్వరం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** ఐటి ఎగుమతుల్లో తెలంగాణ రాష్ట్రం ముందంజలో ఉండడమే కాకుండా భారతదేశంలో ఏరోస్పేస్, డిఫెన్స్ మ్యానిఫాక్చరింగ్ హబ్‌గా దేశానికే ఆదర్శంగా నిలవబోతుందని అందుకోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పరిశ్రమల ఏర్పాటును మరింత ప్రోత్సహించడంతోపాటు ప్రభుత్వ పరంగా కావాల్సిన సహాయ సహకారాలను అందిస్తామని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. సోమవారం రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలంలోని హార్డ్‌వేర్ పార్క్‌లో అపోలో మైక్రోసిస్టమ్స్ పరిశ్రమ నిర్మాణానికి భూమిపూజ ఫ్యాబ్‌సిటీలోని రీన్యూస్ సోలార్ ఎనర్జీ సిస్టమ్స్ ఎంవోయూ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ... రాష్ట్ర అభివృద్ధిలో పారిశ్రామిక ప్రగతి ఎంతో కీలకమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో తమ ప్రభుత్వం ఎంఎస్ఎంఈ కంపెనీల కోసం నూతన పారిశ్రామిక విధానాన్ని తీసుకురావడం ద్వారా ఎంఎస్ఎంఈలను బలోపేతం చేయడం ద్వారా పరిశ్రమలను ప్రోత్సహిస్తుందని ఐటి ఎగుమతుల్లో తెలంగాణ ఒక్క భారతదేశంలోనే కాకుండా అంతర్జాతీయస్థాయికి చేరుకుంటుందన్నారు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు దేశ విదేశాలనుండి చాలా మంది పారిశ్రామిక వేత్తలు తెలంగాణ వైపు చూస్తున్నారన్నారు. తెలంగాణలో పెట్టుబడు పెట్టే ప్రతి పారిశ్రామిక వేత్తలు గర్వపడేలా ప్రభుత్వం తగిన ప్రోత్సహం అందిస్తుందన్నారు. అంతర్జాతీయ విమానాశ్రయానికి అతి చేరువలో ఉన్న రంగారెడ్డి జిల్లాలోని తగిన మహేశ్వరంలోని హార్డ్‌వేర్ పార్క్, ఫ్యాబ్‌సిటిలో చిన్న తరహాపరిశ్రమల స్థాపనకు కూడా తెలంగాణ ప్రభుత్వం తగిన సదుపాయాలను కల్పిస్తుందన్నారు. ఐదు ఎకరాల విస్తీర్ణంలో రూ.210కోట్ల వ్యయంతో ఏర్పాటు చేయబోయే ఆపోలో మైక్రోసిస్టం పరిశ్రమ క్లిష్టమైన రక్షణ, అంతరిక్షసాంకేతికతలపై పని చేస్తోందన్నారు. అంతే కాకుండా స్వదేశీ సాంకేతికతలను అభివృద్ధి చేయడంలో ముందుందన్నారు. డిజైన్ ఎలక్ట్రానిక్స్ కోసం పెరుగుతున్న మార్కెట్, ఇటీవలి సంవత్సరాల్లో స్వదేశీ సాం కేతి కతలపై దృష్టిపెట్టడం కంపెనీ వ్యాపార సామర్థ్యాన్ని పెంచిందన్నారు. ప్రత్యక్షంగా పరోక్షంగా సుమారు 8 వందల మందికి ఉపాధి దొరుకుతుందన్నారు. ఇలాంటి పరిశ్రమలు రాష్ట్రంలో చాలా వరకు ఏర్పాటవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమ వ్యవస్థాపకుడు కరుణాకర్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్‌రంజన్, టిఎస్ఐఐసీ ఎండి విష్ణువర్ధన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఛత్రపతి శివాజీ మహారాజ్ పోరాట యోధుడు

## 394 జయంతి ఉత్సవాల్లో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్ (గోషామహల్), ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :** ఛత్రపతి శివాజీ మహారాజ్ 394 జయంతి ఉత్సవాలను సోమవారం అంగరంగవైభవంగా నిర్వహించారు. మరాఠ నవయువక్ మండల్ ఆధ్వర్యంలో నిర్వహించిన శివాజీ మహారాజ్ శోభయాత్రను చరిత్రాత్మకమైన పురానాపూల్‌లో ఉన్న దర్బార్ మైసమ్మ ఆలయం నుంచి పెద్దఎతున ప్రారంభించారు. శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా గౌలిగూడ ఎంజిబిఎస్ సమీపంలో శివాజీ విగ్రహానికి కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి, మాజీ మంత్రి ఈటల రాజేందర్, శాసనసభ్యులు వెంకటరమణరెడ్డి, రాకేష్‌రెడ్డి, బిసి సంక్షేమ శాఖ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్, మాజీ శాసనసభ్యులు ప్రేమ్‌సింగ్‌రాథోడ్ పాల్గొన్ని పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ల ఆర్పించారు.

ఈ సందర్భంగా కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాలను మహారాష్ట్రలో కూడా కేంద్ర ప్రభుత్వం ఘనంగా నిర్వ హిస్తుందన్నారు. శివాజీ మహారాజ్ పరాక్రముడిగా, సాహసవంతుడిగా అనేకమంది విదేశీయులు, శత్రు మూకలను ఎదుర్కొని, ఆదర్శవంతమైన పరిపాలన చేశారు. మహారాష్ట్రలో శివాజీ పేరు మీద ఉన్న 8పోర్టులను భారత ప్రభుత్వం తరపున సాంస్కృతిక శాఖ యునెస్కో గుర్తింపు కోసం యునైటెడ్ నేషన్స్‌కు పంపినట్లు చెప్పారు. యునెస్కో గుర్తింపు రావడం కోసం అన్ని రకాల చర్యలు తీసుకుం టున్నట్లు చెప్పారు. భారత దేశ ప్రధానమంత్రి నరేంద్రమోడీ శివాజీ మహారాజ్ స్ఫూర్తితో పనిచేస్తానని చెప్పినట్లు చెప్పారు. పేద బగుడు బలహీన వర్గాల, ప్రజల కోసం హిందూ సామ్రాజ్యవాదం కోసం నిరంతర పోరాటం చేశారన్నారు. శివాజీ అనుకున్నట్లు భారత దేశం కూడా ప్రపంచంలో శక్తివం తంగా ఎదుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వందలాది మంది పాల్గొన్నారు.

# మెగాస్టార్ చిరంజీవికి ఘన సత్కారం

## లాస్ ఏజిల్స్‌లో తెలుగు అభిమానుల సన్మానం

**హైదరాబాద్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :** మెగాస్టార్, పద్మ విభూషన్ చింజీవికి లాస్ ఏంజిల్స్‌లో ప్రవాస భారతీయులు ఘన సన్మానం చేశారు. టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవికి దేశంలోనే రెండో అత్యున్నత పురస్కారం పద్మవిభూషన్ అవార్డును కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే. సినీ కళామతల్లికి ఆయన చేసిన సేవలకు గుర్తుగా కేంద్రం ఈ అవార్డును ప్రకటించింది. ధేశరాజధాని ఢిల్లీలో ఆయన రాష్ట్రపతి చేతుల మీదుగా ఈ అవార్డును అందుకోనున్నారు. ఇప్పటికే ఆయనను తెలంగాణ ప్రభుత్వం ఘనంగా సత్కరించగా, తాజాగా అమెరికాలోని లాస్ ఏంజిల్స్ లో తెలంగు అభిమానులు చిరంజీవిని ఘనంగా సత్కరించారు. అమెరికాలోని మెగా ఫ్యాన్స్ మెగా ఫెసిలిటేషన్ ఈవెంట్‌ను ఆదివారం నిర్వహించారు. కన్నుల పండువగా ఉత్సాహపూరిత వాతావరణంలో అత్యంత వైభవోపేతంగా నిర్వహించిన కార్యక్రమంలో భారీగా అభిమానులు పాల్గొని సందడి చేశారు. పుష్పగుచ్ఛాలు, శాలువాలతో చిరంజీవికి ఘనంగా సన్మానించారు. తనను ఆత్మీయంగా సన్మానించిన అభిమానులకు మెగాస్టార్ చిరంజీవి ధన్యవాదాలు తెలిపారు. తనపై కురిపిస్తున్న ఈ ప్రేమ, అభిమానానికి చాలా సంతోషంగా ఉందన్నారు. అమెరికా పర్యటనలో ఉన్న చిరంజీవి దంపతులకు తెలుగు అభిమానులనుంచి ఆత్మీయ స్వాగతం లభించింది. లాస్ ఏంజిల్స్‌కు చెందిన నిర్మాత టీజీ విశ్వప్రసాద్ ఆధ్వర్యంలో సాన్మన సభను అట్టహాసంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో పాల్గొన్న అభిమానులు ఈ సందర్భంగా సందడి చేశారు. ఈ సందర్బంగా చిరంజీవి మాట్లాడుతూ నాకొచ్చిన ఈ పురస్కారాన్ని మీకొచ్చినట్లుగా భావించడం సంతోషంగా ఉందని అన్నారు. అవార్డు దక్కడం ఆనందమే...ఆ గురనఇంపుతో నాతోపాటు మీరు సంతోషంగా ఉన్నారు. ఇంతకు మించిన పురస్కారమేముంటుందని అన్నారు. సతీసమేతంగా చిరంజీవి కొన్ని రోజుల క్రితం అమెరికా పర్యటనకు వెళ్లారు. ఈ పర్యటనలో భాగంగా ఆయనను తెలుగు ఫ్యాన్స్ ఘనంగా సత్కరించారు.

# త్వరలో ఉచిత కంటి చికిత్సలు చేయిస్తాం

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**హైదరాబాద్ (యూసుఫ్‌గూడ), ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** కుటుంబం కోసం, పిల్లల కోసం కాకుండా సమాజానికి ఆస్తుల్ని పంచిపెట్టే గొప్ప సంస్కృతి దేశంలో రావాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆకాంక్షించారు. సోమవారం యూసుఫ్‌గూడలోని కోట్ల విజయ భాస్కర్‌రెడ్డి స్టేడియంలో (మన అమెరికన్ తెలుగు అసోసియేషన్), శంకర నేత్రాలయ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటిచికిత్సల కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి రాష్ట్రంలో కంటి జబ్బులతో బాధపడేవారికి త్వరలో ప్రభుత్వం ఉచిత కంటిచికిత్సలు చేయిస్తుందని హామీ ఇచ్చారు. ఇక్కడ 200 మందికి కంటి శస్త్రచికిత్సలు చేస్తున్నారు. ఇందులో క్రిటికల్ సమస్యలు ఉన్న వారిని చెన్నైలోని శంకర నేత్రాలయానికి తీసుకెళ్లి అక్కడ వైద్యం అందించడం ఎంతో బాధ్యతతో కూడుకున్నది. ఇలాంటి సత్కార్యంలో భాగం పంచుకోవాలని భావించి ఇక్కడ ఆపరేషన్లు జరగని క్రిటికల్ పేషంట్లు చెన్నై వెళ్లేందుకు అక్కడ వసతికి, చికిత్స ఖర్చులకు కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండ ేషన్ ద్వారా సహాయ సహకారాలు అందిస్తామని ప్రకటించారు. ప్రపంచ కుబేరులు బిల్‌గేట్స్, వారెన్‌బఫెట్ లాంటి వారు తమ కుటుంబం జీవించ డానికి సరిపడ నిధులు సమకూర్చి మిగతా ఆస్తిని ఛారిటీల కోసం కేటాయి స్తున్నారని మన దేశంలోనూ ధనవంతులంతా ఇదేవిధంగా సమాజ సేవకు పూనుకోవాలని కోరారు. ఇంత మంచి కార్యక్రమం నిర్వహించిన ఇరు సంస్థ లకు, యాంకర్ సుమకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఫౌండర్ శ్రీనివాస్, అడ్వైజర్ ప్రదీప్, శంకర నేత్రాలయ ప్రతినిధి ఆరుల్ కుమార్, నిర్వాహకురాలు ప్రముఖ యాంకర్ సుమాకనకాల తదితరులు పాల్గొన్నారు.



యూసుఫ్‌గూడ కోట్ల విజయ్‌భాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలో శంకర నేత్రాలయ సంస్థ నిర్వహించిన ఉచిత కంటి చికిత్స శిబిరాన్ని ప్రారంభిస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

# చైర్‌పర్సన్‌పై వీగిపోయిన అవిశ్వాసం

## నిజాయితీవైపే అడుగులు వేసిన కౌన్సిలర్లు

## కోరం లేక వీగిన తీర్మానం

**కొత్తగూడెం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మిపై పెట్టిన అవిశ్వాస తీర్మానం వీగిపోయింది. కోరం సభ్యులు ఎవరు రాక కోరం లేక వీగి పోయింది. పదవి దక్కించుకోవాలని చైర్‌పర్సన్‌గా ఒక్క రోజైనా ఉంటే చాలు అని ప్రయత్నం చేసిన వారి ఆశలు అడియాశలయ్యాయి. ఇక అవిశ్వాస తీర్మానానికి అవకాశమే లేకుండా పోయింది. గతంలో అవిశ్వాసంపై కొంతమంది సభ్యులతో కలెక్టర్‌ను కలిసి అవిశ్వాస తీర్మానం పెట్టాలని మెమోరాండం ఇవ్వడం జరిగింది.

ఈ నేపథ్యంలో సోమవారం నాడు అవిశ్వాస తీర్మానం కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్డీవో ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించారు. ముదుంగా 11 గంటలకు కౌన్సిలర్లు టైం అయినప్ప టికీ ఎవరు రాకపో వడంతో కోరం లేదని అవిశ్వాస తీర్మానాన్ని మధ్యాహ్నం 1.30 గంటలకు వాయిదా వేశారు. తిరిగి 1.30 గంటల నుంచి రెండు గంటల వరకు ఈ అవిశ్వాస తీర్మా నానికి కౌన్సిలర్లు గైర్హాజరు కావడంతో ఒకే ఒక కౌన్సిలర్ హాజరుకావడంతో కోరం లేక అవిశ్వాస తీర్మానం వీగిపో యిందని, చైర్‌పర్సన్‌గా కాపు సీతాలక్ష్మి కొన సాగుతారని ఆర్డీవో ప్రకటించడం జరిగింది. 28 మంది తనకే మద్దతు పలికారని, ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజల మనుషు లుగా వారి హృదయాల్లో నిలిచిన కౌన్సిలర్లు ప్రజల శ్రేయస్సు కోసమే పని చేస్తారని, ఎప్పటికైనా న్యా యమే గెలుస్తుందని, ప్రలో భాలకు ఎట్టి పరిస్థితుల్లోను లొంగ కూడదని, తనకు మద్దతుగా నిలిచిన వారికి చైర్‌పర్సన్ కృతజ్ఞతలు తెలిపారు.



కాపు సీతాలక్ష్మి

## రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రాజయ్యకు డిప్యూటీ సిఎం భట్టి శుభాకాంక్షలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య సోమవారం ఉదయం ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్ర మార్కను ప్రజాభవన్‌లో కలిశారు. ఈ సందర్భంగా రాజయ్యకు మల్లు భట్టి విక్రమార్క పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ఆర్థిక కమిషన్ చైర్మన్‌గా వరంగల్ మాజీ ఎంపి సిరిసిల్ల రాజయ్య, వక్ఫ్ బోర్డు చైర్మన్‌గా అజ్మతుల్లా హుస్సేన్‌ను నియమిస్తూ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఫైనాన్స్ కమిషన్ సభ్యులుగా ఎం రమేశ్, సంకెపల్లి సుధీర్‌రెడ్డి, మాలోతు నాయక్ నియామకం అయ్యారు. ఆదివారం వీరు ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమానికి సెక్రటరీ స్మితాసబర్వాల్ హాజరయ్యారు.

## బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి కోరుట్ల నాయకులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి కోరుట్ల నాయకులు పెద్దఎత్తున చేరిపోయారు. సోమ వారం గాంధీభవన్‌లో ఆనంద్‌గౌడ్‌ను టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ పార్టీలో చేర్చుకున్నారు. కోరుట్ల నియోజకవర్గం ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

# రాచరికాన్ని తలపించిన బిఆర్ఎస్ పాలన

## కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పాలన రాచరికాన్ని తలపించే విధంగా ప్రగతి భవన్ నుంచి పాలనను సాగించారని కాంగ్రెస్ ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు. సోమవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ 70రోజుల పాలనపై ప్రజలలో ఆనందం వ్యక్తమవుతోందని తెలిపారు. మాజీ సిఎం కెసిఆర్ నియంతలా పాలించడంతోనే ప్రగతి భవన్ పేరు ప్రజాభవన్ గా మార్చుచేశామని కాంగ్రెస్ పాలనలో ఆనందం వ్యక్తం అవుతోందని ఆయన స్వోత్కర్షలు చెప్పుకున్నారు. 70 రోజుల్లో మూడు శ్వేతపత్రాలు ఇచ్చామని అన్నారు. లక్షా 25వేల కోట్ల రూపాయలను కెసిఆర్ కాళేశ్వరంపై వెచ్చించినట్లు లెక్కలు చూపి కైంకర్యం చేశాడని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల సొమ్మును వారు దుర్వినియోగం చేశారు. మేడిగడ్డ అన్నరం బ్యారేజిలు ఆగమయ్యాయని చెప్పారు. కాంగ్రెస్ హయాంలో కట్టిన ప్రాజెక్టులు ఇప్పటికి చెక్కు చెదరకుండా ఉన్నాయని ఆయనకు కమీషన్లు ఇచ్చే కాంట్రాక్టర్లకు కాంట్రాక్టులు ఇచ్చి నాసిరకం నిర్మాణాలు చేశారని దుయ్యబట్టారు. రెండు నెలలో 30వేల ఉద్యోగాలు ఉచ్చామని ఏడాదిలో మరో లక్షా 70వేల ఉద్యోగాలు ఇచ్చి ఇచ్చిన మాట నిలబెట్టుకొట్టామని తెలిపారు. దక్షిణ తెలంగాణకు అన్యాయం చేశారని గులాబినేతలపై మండి పడ్డారు. కెసిఆర్ ఖజానా పూర్తిగా ఖాళీ చేశారని విమర్శించారు. జీతాలు ఇచ్చే పరిస్థితి కూడా లేకుండా చేశారని మండిపడ్డారు. బిఆర్ఎస్ నేతలు పసలేని మాటలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. శ్వేతపత్రాలపై ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. ప్రజలు కోరుకునే విధంగా అవినీతిని బయటకు తీసుకొస్తామని హెచ్చరించారు. కెసిఆర్ కుటుంబ సభ్యులు కూడా బయట ఉందరని జైలుకు పోతారని హెచ్చరించారు. అధికారులు కూడా కెసిఆర్ కుటుంబం చెప్పినట్లుగా పనులు చేశారని అన్నారు. వాళ్లు కూడా లోపలికి పోవాల్సిందేనని హెచ్చరించారు.

# 12.31 లక్షల టన్నుల పత్తి సేకరణ

## నియంత్రణలోనే సిసిఐ కొనుగోలు చేసే పత్తి ధరలు

## సిసిఐ చీఫ్ ఎండికి మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు లేఖ

**హైదరాబాద్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్రంలో 285 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి 5,36,292మంది రైతుల వద్ద 12.31లక్షల మెట్రిక్ టన్నుల పత్తిని సేకరించిందని వ్యవసాయశాఖ, మార్కెటింగ్‌శాఖ మంత్రి తుమ్మలనాగేశ్వరరావు సోమవారం సిసిఐ చీఫ్‌మేనేజింగ్ డైరెక్టర్‌కు లేఖ రాశారు. ఈ లేఖలో మార్కెట్‌లో ప్రభుత్వరంగసంస్థలు కొనుగోలు చేస్తేనే పోటీ ఏర్పడుతుందని ఫలితంగా వ్యాపారులు సిండికేట్ అయి ధరను తగ్గించలేరని ఆయన పేర్కొన్నారు. రైతుకు లాభం జరగడానికి ధరలు నియంత్రణలో ఉండటానికి సిసిఐ మార్కెట్‌లో కొనుగోలు కేంద్రం యథావిధిగా నడపాలని కోరారు.

సిసిసి రూ8569.13 కోట్లు విలువగల పత్తిని కొనుగోలుచేశారని తెలిపారు. ట్రేడర్లు మాత్రమ 4.97 లక్షల మెట్రిక్‌టన్నుల సేకరించారని కోరారు. పత్తి మూడోపికింగ్ కొన్నిజిల్లాల్లో జరుగతుందని దాదాపు 71లక్షల క్వింటాళ్లు మార్కెట్‌కు అమ్మకానికి రాగలదని ఆయన తెలిపారు. ప్రపంచమార్కెట్‌లో పత్తి కి డిమాండ్ పెరుగుతన్నదని నిరాటకంగా వేగంగా కొనుగోలు చేయాలని ఆయన కోరారు. సిసిఐ కనీసం నాణ్యతా ప్రమాణాలు ఉన్న పత్తినైనా తీసుకోవాలని సూచించారు. స్టేపుల్ లెంత్31ఎంఎం తెలంగాణలోని పత్తికి వస్తుందని ఇది అంతర్జాతీయ మార్కెట్‌లో మంచి డిమాండ్‌తో ఉందని ఆయన తెలిపారు. కాటన్‌కార్పొరేషన్ ఇండియా ఇప్పటికే ఇస్తున్న సాంకేతిక సహాయం కారణంగా 44.92లక్షల ఎకరాలలో పత్తి సాగు చేశారని ఆయన తెలిపారు. 25.02 లక్షల మెట్రిక్‌టన్నుల పత్తిదిగుబడది ఈయేదాది రాగలదని ఆయన తెలిపారు.

# మార్చి 14 నుంచి పిఇ సెట్ దరఖాస్తుల స్వీకరణ

## మార్చి 12న నోటిఫికేషన్ జారీ

## తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ లింబాద్రి

**హైదరాబాద్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** తెలంగాణ తెలంగాణ రాష్ట్రంలోని బీపీఈడీ, డీపీఈడీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించి ఫిజికల్ ఎడ్యుకేషన్ సెట్(పీఈసెట్)-2024కి సంబంధించిన నోటిఫికేషన్ మార్చి 12న జారీ చేయనున్నారు. ఇందుకు సంబంధించిన దరఖాస్తులను మార్చి 14ను స్వీకరించనున్నట్టు తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి తెలిపారు. పీఈసెట్-2024 కమిటీ మొదటి సమావేశం ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో సోమారం జరిగింది. ఈ సమావేశంలో పీఈసెట్-2024 షెడ్యూల్‌ను విడుదల చేశారు. పీఈసెట్ దరఖాస్తులను మార్చి 14 నుంచి మే 15 వరకు స్వీకరించనున్నారు. అపరాధ రుసుంతో మే 31 వరకు స్వీకరించనున్నారు. పరీక్షలను జూన్ 10 నుంచి 13 వరకు నిర్వహించనున్నట్టు తెలిపారు.

# రైతుల పాలిట శత్రువుగా మారిన మోడీ

## సిపిఐ జాతీయ కార్యదర్శి డా.కె.నారాయణ ఆరోపణ

**హైదరాబాద్ (సైఫాబాద్), ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** రైతు నేస్తంగా ఉంటూ ఛత్రపతి శివాజీ మహారాజ్ పాలన కొనసాగించారని, ప్రధాని నరేంద్రమోడీ రైతులపాలిట శత్రువుగా మారి దుర్మార్గపు పాలనా కొనసాగిస్తున్నారని సిపిఐ జాతీయ కార్యదర్శి డా.కె.నారాయణ ఆరోపించారు. శివాజీ 394వ జయంతిని పురస్కరించుకుని సిపిఐ హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో సోమవారం హిమాయత్‌నగర్‌లో ఏర్పాటు చేసిన శివాజీ ఛాయాచిత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. 400 యేళ్ల క్రితం రైతుల సంక్షేమం కోసం శివాజీ అనేక సంస్కరణలను ఆయన పాలనలో తీసుకువచ్చారని తన రాజ్యంలోని రైతులను నేరుగా పిలిపించుకుని వారు పడుతున్న ఇబ్బందులను తెలుసుకుని భూస్వామ్య భయంకర వ్యవస్థ కొనసాగిస్తున్న పద్ధతు లను తొలగించి నూతన రెవెన్యూ వ్యవస్థను నెల కొల్పారన్నారు. రైతులకు కనీస మద్దతు ధర కల్పిస్తానని పార్లమెంట్‌లో ప్రగల్బాలు పలికిన మోడీ హామీలను అమలు చేయకుండా రైతులను మోసం చేశారని ఆరోపించారు. హక్కులను సాధించుకోవడానికి రైతులు సిద్దం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు వి.ఎస్.బోస్, ఎస్.ఛాయాదేవి, స్టాలిన్, నిర్లకంటి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



ఛత్రపతి శివాజీ ఛాయాచిత్రాన్ని ఆవిష్కరించిన డా.కె.నారాయణ

# ఎస్సీ వర్గీకరణపై కాంగ్రెస్, బిఆర్ఎస్‌ది మోసపూరిత వైఖరి

## సికిందరాబాద్ నుంచి కిషన్‌రెడ్డిని ఎంపిగా గెలిపించాలి

## ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ

**హైదరాబాద్ (బేగంపేట), ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణ అంశంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ లవి మోసపూరిత వైఖరి అని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ అన్నారు. సోమవారం సికింద్రాబాద్ లోని యూనివర్సిటీ పోస్ట్ గ్రాడ్యుయేషన్ కళాశాల ఆడిటోరియంలో హైదరాబాద్ జిల్లా ఎమ్మార్పీఎస్ మరియూ అనుబంధ సంఘాల విస్తృత స్థాయి సమావేశం నరసింహ మాదిగ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగలు, ఉపకులాల ప్రజలు 30ఏళ్లుగా అలుపెరుగని పోరాటం చేస్తున్నారని, ఈ పోరాటం ఫలించే రోజు అతి సమీపంలో ఉందన్నారు. సమస్య పరిష్కారం చేయాల్సిన కేంద్ర ప్రభుత్వం తరుపున ప్రధాని నరేంద్రమోదీ హైదరాబాద్‌లో నిర్వహించిన విశ్వరూప మహాసభలో ఇచ్చిన హామీకి అనుగుణంగానే ఎస్సీ వర్గీకరణ మీద కమిటీని ఏర్పాటు చేసి చట్టబద్దత ప్రక్రియను వేగవంతంగా ముందుకు నడిపిస్తున్నారని అన్నారు. ఇటీవల సుప్రీంకోర్టులో జరిగిన ఏడుగురు న్యాయమూర్తుల ధర్మాసనం జరిపిన విచారణలో కేంద్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు అను కూలంగా వాదనలు వినిపించడం మాదిగల్లో ఎనలేని సంతోషాన్ని కలిగించిందని అన్నారు. సుప్రీంకోర్టు నుండి మాదిగల జీవితాల్లో వెలుగులు నింపే తీర్పు రావాలని ఆశాభావం వ్యక్తం చేసారు. ఎస్సీ వర్గీకరణతో పాటు మాదిగ ఉప కులాల ప్రజల్లో నెలకొని ఉన్న పేదరికం తొలగించే విధంగా కేంద్ర ప్రభుత్వం నూతన పథకాలు రూపొందించే విధంగా చర్చలు జరపడం జరుగుతుందని ఆయన తెలియజేసారు. ఈ పోరాటాన్ని ప్రధాని మోదీ దృష్టికి తీసికెళ్లడంలో కీలక భూమిక పోషించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి 30ఏళ్లుగా ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి అండగా ఉంటున్నారని, ఆయనను రానున్న ఎన్నికల్లో గెలిపించుకోవడం తమపైన ఉన్న బాధ్యత అని ఆయన గుర్తు చేసారు. రేపటి నుంచే కార్యాచరణ ప్రారంభించాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవింద్ నరేష్ మాదిగ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు రుద్రపోగు సురేష్ మాదిగ, ఎంఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షుడు సీహెచ్ సోమశేఖర్ మాదిగ, ఎంఎస్‌పి జాతీయ నాయకులు రాగాటి సత్యం మాదిగ, బుర్ర భిక్షపతి మాదిగ, బుర్రి సతీష్ మాదిగ, కొమ్ముశేఖర్ మాదిగ, డప్పు మల్లిఖార్జున్ మాదిగ, అరుణ్ మాదిగ, శ్యాంసన్‌రాజు మాదిగ, వివిఎస్ రాజు మాదిగ, సుజాత మాదిగ, కృష్ణమాదిగ, ఆదిత్యమాదిగ, రాజు యాదవ్, సుధాకర్ మాదిగ, ఎంఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సికింద్రాబాద్ పీజీ కళాశాల విధ్యార్థి దావు ఆదిత్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.



సికిందరాబాద్ పిజి కళాశాల ఆడిటోరియంలో మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ

# 'ఈమె' అందమైన అబద్ధం !



ఈ అమ్మాయి భారతీయత ఉట్టిపడుతూ చక్కగా ఉంది కదా! పేరు నయన. స్వస్థలం ఉత్తర్‌ప్రదేశ్‌లోని ఝాన్సీ, స్థిరపడిందేమో ముంబయిలో సోషల్ మీడియాలో ఉన్న చాలామందికి ఈమె సుపరిచతమే! బ్యూటీ, కేశాలంకరణ,డ్రెస్ స్టైలింగ్ చిట్కాలెన్నో చెబుతుంది. ట్రెండింగ్ పాటలకు నయన వేసే నృత్యాలకు ఆమె అభిమానాలు ఫిదా అవుతుంటారు. ఆ ఫాలోయింగ్ చూసే.. ఎన్నో సంస్థలూ ఆమెను ప్రకటనల కోసం సంప్రదిస్తున్నాయి. ఆ షూట్‌ల ఫొటోలను కూడా పంచుకుంటుంది. అయితే ఆమె నిజం మాత్రం కాదు. ఆశ్చర్యపోతున్నారా? నయన ఓ అందమైన అబద్ధం మరి, కృత్రిమమేధతో సృష్టించిన మాయే తను. అవతార్ మెటా ల్యాబ్స్ సంస్థ ఈమెను రూపొందించింది. రూపురేకలు, మాట్లాడే తీరు, నడక అన్నీ అచ్చుగుద్దినట్లు మనలాగే ఉంటాయి. సామాజిక మాధ్యమాల్లో బ్రాండ్లకు ప్రచారం కల్పించడం, అభిమానులతో మాట్లాడటం వగైరా చేసేస్తుంది. సాంకేతిక పరిబాషలో 'వర్చువల్ ఇన్‌ఫ్లుయెన్సర్' అంటారు. మామూలు ఇన్‌ఫ్లుయెన్సర్లలాగే ఫొటోలు, వీడియాలు సోషల్‌మీడియాలో పంచుకుంటుంది. భారత్‌లో తొలి వర్చువల్ ఇన్‌ఫ్లుయెన్సర్ తను. 'నయనా అవతార్'గా ఇన్‌స్టాలోకి అడుగుపెట్టి లక్షన్నరకుపైగా ఫాలోయర్లను సంపాదించుకుంది. నైకా, ప్యూమా వంటి పెద్ద సంస్థలతో పనిచేసింది కూడా. తాజాగా శోబితా ధూళిపాళ్ల, సయామీ ఖేర్, హన్సిక, ఈషా, నర్గిస్ ఫక్రి వంటి టాలీవుడ్, బాలీవుడ్ తారలే కాదు స్పోర్ట్స్, ఇతర ప్రముఖుల ఇంటర్వ్యూలను చేస్తోంది మన నయన. వీటిని ఫిబ్రవరి నుంచి తన యూట్యూబ్ ఖాతాలో 'నయనాస్ అండ్ పాప్ డైరీస్' పేరుతో పంచుకోనుంది. దీనికి సంబంధించి చిన్న వీడియోను ఆన్‌లైన్‌లో షేర్ చేయగా.. అది కాస్తా వైరలైంది. దీంతో ఈమె గురించి ఆన్‌లైన్‌లో తెగ వెతికేస్తున్నారు. తీరా మాయ అని తెలిసి.. ఆశ్చర్యపోతున్నారు. ఈమెను చూశాక మీకేం అనిపించింది మరి?



# అమ్మాయిలకు క్రీడా పాఠాలు నేర్పుతూ..

ఆటల్ని ఎంచుకుంటానంటే ఈ అమ్మాయి పూర్తిగా చెడి పోయిందం'టూ దురుసుగా మాట్లాడారు. రెజ్లింగ్‌లోకొచ్చాక 'మగరాయుడిలా ఆడపిల్ల కుస్తీ పట్టడమేంట'ని నిందించారు. ఇన్ని మాటలు పడ్డాక ఇక వెనకడుగు వేయకూడదనుకుంది బబితా నగర్. తాము ఎంచుకున్న క్రీడల్లో రాణించి. తనను విమర్శించిన వాళ్ల నోళ్లు మూయించాలనుకుంది. అన్నంత పనీ చేయడమే కాదు.. పోలీస్ ఉద్యోగమూ సంపాదించింది. ఇప్పుడు వందలాది మంది అమ్మాయిలకూ నక్రీడా పాఠాలు నేర్పుతూ.. పోలీసు ఉద్యోగాల వేటలో వారి మార్గాన్ని సుగమనం చేస్తోంది. ఒకప్పుడు విమర్శిం చిన వాళ్లే ఇప్పుడు 'బబితలా రాణించాలం'టూ తమ కూతుళ్లను ప్రోత్సహిస్తున్నారని చెబుతోన్న ఈ రెజ్లర్ కాప్ స్ఫూర్తి ప్రయాణం తెలుసుకుందాం..

ఉత్తరప్రదేశ్‌లోని సదుల్లాపూర్ గ్రామంలో పుట్టి పెరిగింది బబిత. అక్కడ ఆడపిల్లలపై ఆంక్షలు ఎక్కువ. ఆడపిల్ల గడపదాటి బయటికి వెళ్తే తప్పు పట్టేవారు. అక్కడి ఓ వ్యవసాయ కుటుంబంలో పుట్టి పెరిగిన ఆమె చిన్న వయసు నుంచే ఆటలపై మక్కువ చూపేది. ఈ ఆసక్తితోనే స్కూల్లో ఆటల పోటీల్లో, ఇతర క్రీడా పోటీల్లో పాల్గొన్నప్పుడల్లా 'ఈ అమ్మాయి బొత్తిగా చెడి పోయింది'.. అంటూ గ్రామస్థులు ఆమెను నిందించేవారు.

**టామ్‌బాయ్.. మల్టీ ట్యాలెంటెడ్**

ఆడపిల్లే అయినా టామ్‌బాయ్‌లా పెరిగింది బబిత. ఎప్పుడూ అబ్బాయిలా దుస్తులు ధరించేది. తన తండ్రికి వ్యవసాయంలో సహాయం చేసేది. బైక్, కార్, ట్రాక్టర్..ఇలా అన్ని రకాల వాహనాలు నడపడం నేర్చుకుంది. ఇలా బబిత ఉత్సుకతను చూసి తన తల్లిదండ్రులు, తోబుట్టువులు ఆమెను అన్ని విషయాల్లో ప్రోత్సహించేవారు. రెండో తరగతిలో ఉన్నప్పుడే ఓ ఆటల పోటీల్లో పాల్గొని పతకాలు గెలిచిన బబితలోని ఆసక్తిని గుర్తించిన ఆమె తండ్రి ఆమెను ఈ దిశగా ప్రోత్సహించారు. నలుగురూ ఏమనుకున్నా పట్టించుకోకుండా రాణించేలా ఆమె వెన్నుతట్టేవారు. మా ఊళ్లో అమ్మాయిల గడప దాటకూడదన్నది నియమం. ఇలాంటి కట్టుబాట్లను, నలుగురు అనే మాటల్ని కాదని నాన్న నన్ను ఆటల్లో ప్రోత్సహించారు. అలా 1998లో రెజ్లింగ్ క్రీడను ఎంచుకున్నా. ప్రాక్టీస్ కోసం రోజూ ఢిల్లీలోని ఇందిరాగాంధీ స్టేడియంకు వెళ్లేదాన్ని. బస్ మిస్సయినా, ట్రెయిన్ వెళ్లిపోయినా నడకే శరణ్యం. అలా నేను పడ్డ కష్టానికి ప్రతిఫలం త్వరలోనే దక్కడం ప్రారంభమైంది. రాష్ట్ర , జాతీయ స్థాయి క్యాంపుల్లో అంటూనే పలు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొన్నా. బోలెడన్ని పతకాలూ వరించాయి. ఇప్పటివరకు జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో లెక్కలేనన్ని పతకాలు సొంతం చేసుకున్నా. అయితే కామన్వెల్త్ గేమ్స్‌లో రజత పతకం, మరో అంతర్జాతీయ పోటీల్లో పసిడి పతకం నా ఉనికిని నిలబెట్టాయి.. అంది బబిత.

**వారి కోసం.. స్పోర్ట్స్ అకాడమీ .....**

ఓవైపు రెజ్లర్‌గా రాణిస్తూనే.. మరోవైపు పోలీసు ఉద్యోగమూ సంపాదించిన బబితను చూసి ఎంతగానో మురిసిపోయారు ఆమె తల్లిదండ్రులు. అయితే కొన్నేళ్లకే క్యాన్సర్ కారణంగా ఆమె తండ్రి ఆపై అనారోగ్యం వల్ల తల్లి.. ఇద్దరూ ఏడాది వ్యవధిలోనే ఈ లోకాన్ని వీడారు. దీంతో ఒకింత డిప్రెషన్‌లోకి వెళ్లిపోయిన ఆమె. ఓ సందర్భంలో నాన్న చెప్పిన మంచి మాటలు గుర్తు చేసుకొని తిరిగి తన లక్ష్యంపై దృష్టి పెట్టగలిగానంటోంది. మనం ఎదిగితే సరిపోదు. మన చుట్టూ ఉన్న వాళ్లకు ఎదిగేందుకు తోడ్పాటు నందించాలని నాన్న ఎప్పుడూ నాతో చెబుతుండేవారు. ముఖ్యంగా అమ్మాయిల ఉన్నతిని కోరుకునేవారు. అమ్మానాన్నల్ని కోల్పోయి ఒంటరితనంతో బాధపడుతోన్న నాకు నాన్న మాటలు గుర్తొచ్చాయి. ఆ సమయంలో అవే నాకు మార్గనిర్దేశనం చేశాయి. ఈ క్రమంలోనే 2005లో నోయిడాలో 'బబితా నగర్ స్పోర్ట్స్ ట్రెనింగ్ ఇన్‌స్టిట్యూట్‌ను ప్రారంభించా. మొదట అమ్మాయిల్లో ఫిట్‌నెస్ సామర్థ్యాల్ని పెంచడానికి ఓ రన్నింగ్ క్యాంపెయిన్‌ని ఏర్పాటుచేశా. అయితే ఇందులో పాల్గొన్న అమ్మాయిల్ని చాలామంది తమ మాటలు, చేతలతో నిరుత్సాహ పరచాలని చూసే వారు. అలాంటి వాళ్లకు దూరంగా ఉంచాలనే నా అకాడమీ అన్ని నరకాల సౌలభ్యా లతో తీర్చిదిద్దా.. అంటూ చెప్పు కొచ్చింది బబిత.

**నన్నే స్ఫూర్తిగా చూపిస్తున్నారు...** తన సొంత డబ్బుతో అకాడమీని తీర్చిదిద్దిన బబిత..ఆటలంటే ఆసక్తి ఉన్న అమ్మాయిలకు ఉచితంగానే ఆయా క్రీడల్లో శిక్షణనిస్తోంది. ఇన్నేళ్లలో సుమారు 500 మందికి పైగా ఆటల్లో శిక్షణ పొందగా..వారిలో 400 మంది అమ్మాయిలు ఢిల్లీ పోలీస్, ఉత్తరప్రదేశ్ పోలీస్ విభాగాల్లో, ఆర్‌పిఎఫ్ దళాల్లో ఉద్యోగం సంపాదించారు. పోలీసు ఉద్యోగాలకు ఆటల్లో రాణించడం కూడా ముఖ్యమే! ఈ క్రమంలోనే అమ్మాయిలకు ఫిట్‌నెస్ పాఠాలతో పాటు, ఆయా క్రీడల్లో శిక్షణ ఇస్తున్నా. ఇక ఒలింపిక్స్‌లో పాల్గొనాలనేది ప్రతి ప్లేయర్ కల. తగిన సౌకర్యాలు లేక నేనూ ఒలింపిక్స్‌కి వెళ్లలేకపోయా. అందుకే తోటి అమ్మాయిల కల నెరవేర్చేందుకు ప్రయత్నిస్తున్నా. ఆఫీస్ పని వేళలు మినహాయించి ఉదయం రెండు గంటలు, సాయంత్రం రెండు గంటలు నా అకాడమీలో శిక్షణ అందిస్తున్నా. మొదట్లో అందరూ అమ్మాయిలే నా ఇన్‌స్టిట్యూట్‌కి వచ్చేవారు. కానీ ఇప్పుడు అబ్బాయిలూ శిక్షణ కోసం వస్తున్నారు. ఒకప్పుడు నేను నక్రీడల్లోకి వస్తానంటే విమర్శించే వారే. ఇప్పుడు 'బబితా రాణించాల'ని వాళ్ల కూతుళ్లకు చెప్పి నా అకాడమీకి పంపించడం సంతోషంగా ఉంది. అంటోంది రెజ్లింగ్ క్వీన్.



# చిన్నారుల స్నేహం ..

**కొంతమంది పిల్లలు ఇంట్లో చలాకీగా ఉండి, స్కూల్లో, బయట ఎవ్వరితోనూ కలవకుండా ముభావంగా ఉంటారు. మీ చిన్నారుల్లో కూడా ఇలాంటి లక్షణాలు కనిపిస్తున్నాయా? అయితే వారికి బయటి ప్రపంచాన్ని తప్పక పరిచయం చేయాల్సిందే. లేదంటే సామాజిక నైపుణ్యాలు కొరవడతాయి. కాబట్టి.. వీటిని అలవాటు చేయండి.**

- తోటివారితో, తోబుట్టువులతో మాట కలిపేలా ప్రోత్సహించండి. అప్పుడే చిన్న బుర్రలకి బయటి ప్రపంచం పరిచయం అవుతుంది. ఇతరులతో ఎలా మెలగాలి, ఏం మాట్లాడాలన్నదీ వారికి తెలుస్తుంది.
- క్రీడల్లో వారిని భాగస్వాములను చేయాలి. అందుకోసం స్పోర్ట్స్ అకాడెమీలో వారిని చేర్పించండి. క్రీడలు మానసిక ఎదుగుదలకి దోహదపడతాయి. కొత్త స్నేహితులు పరిచయం అవుతుంటారు. దాంతో కొత్తవారితో మాట్లాడాలంటే బిడియం పోతుంది.



- తల్లితో తప్ప ఎవ్వరితోనూ పెద్దగా మాట్లాడని చిన్నారులు ఒకేసారి బయట ప్రపంచంలో కలవడం కాస్త కష్టం. ఆ ఇబ్బందిని మీతో పంచుకున్నప్పుడు మీరు దానికి సానుకూలంగా స్పందించాలి. లేదంటే ఆత్మన్యూనతకు లోనయ్యే అవకాశం ఉంది. వారు చెప్పే కారణాలకి మీ అనుభవాలను జోడించి స్నేహాన్ని ప్రయతిననంచమని చెప్పాలి.
- చిన్నపిల్లలకు ఇప్పుడు మనం ఏం చెబితే అదే వారి మనసులో బలంగా నాటుకుపోతుంది. అందువల్ల స్నేహాల్లో ఎటువంటి తారతమ్యం ఉండకూడదని వివరించండి. అప్పుడే భిన్న సంస్కృతులు, సంప్రదాయాల పట్ల వారికి అవగాహన ఏర్పడుతుంది.

## చెలి చిట్కా

# ఆ నలుపు మాయం !

తరచూ ఎంత శుభ్రం చేసుకున్నా చంకల్లో నలుపుదనం ఏర్పడ టానికి అవకాశాలు ఉంటాయి. అలాగని దానివల్ల అంతగా సతమతమై పోవాల్సిన పని లేదు. ఆ నలుపుని తరిమికొట్టే ప్రత్యామ్నాయాలు మన ఇంట్లోనే ఉన్నాయి.

- ఒక గిన్నెలో రెండు చెంచా బ్రౌన్ షుగర్ లేదా మామూలు చక్కె వేసి అందులో ఒక నిమ్మచెక్కను పిండి బాగా కలపండి. ఈ మిశ్రమాన్ని అండర్ ఆర్మ్స్‌కు అప్లై చేసి పది నిమిసాల పాటు ఆరనివ్వాలి. అలా పూర్తిగా ఆరాక రెండు నిమిషాల పాటు నెమ్మదిగా రుద్ది ఆ తర్వాత గోరువెచ్చని నీటితో కడిగేసు కుంటే సరి. చక్కెర మంచి స్క్రబ్‌లా పనిచేసి నలుపును తగ్గిస్తుంది. నిమ్మరసం అక్కడ పేరుకుపోయిన బ్యాక్టీరియాను నిర్మూలిస్తుంది. చెమట వల్ల దుర్వాసన రాకుండా నివారిస్తుంది.



- కీరా ముక్కలను సన్నగా కట్ చేసి నల్లగా ఉన్న ప్రాంతంలో ఐదు నిమిషాల పాటు రుద్దాలి. తర్వాత గోరువెచ్చటి నీటితో కడిగేసుకుంటే సరి. తక్షణ ఫలితం రావాలంటే రోజూ స్నానానికి వెళ్లేముందు కీరా ముకనకలతో ఆ ప్రాంతంలో క్రమం తప్పకుండా రుద్దుకుంటే సరిపోతుంది.
- కొన్ని నీళ్లలో బంగాళదుంప ముక్కలను వేసి ఒక రెండు నిమిషాలు నానివ్వాలి. ఇప్పుడు ఈ ముక్కలతో చంకల్లో నల్లగా ఉన్న ప్రాంతంలో రుద్దాలి. బంగాళదుంపలోని బ్లీచింగ్ ఏజెంట్స్ కారణంగా నలుపు తగ్గుముఖం పడుతుంది.
- గుప్పెడు వేపాకులు తీసుకుని వాటిని మెత్తటి పేస్ట్‌లా చేసుకోవాలి. ఇప్పుడు అందులో ఒక చెంచా పసుపు వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని నల్లగా ఉన్న ప్రాంతంలో రాసి 15 నిమిషాల తర్వాత గోరువెచ్చటి నీటితో కడిగేసుకోవాలి. వేప, పసుపు.. ఈ రెండింటిలో ఉండే యాంటీ ఫంగల్, యాంటీ బ్యాక్టీరియల్ గుణాల వల్ల చంకల్లో ఏర్పడిన బ్యాక్టీరియా పూర్తిగా తగ్గడమే కాకుండా నలుపుదనం కూడా తగ్గిపోతుంది.

వయసునుబట్టి పేస్‌ప్యాక్ ఉపయోగించడం అలవాటు చేసుకోండి. తలారా స్నానం చేయడానికి ముందుగ అయిల్‌బాగా మసాజ్ చేసుకోవాలి. లేదా నిమ్మరసం పెరుగు శనగపిండి కలిపి శరీరానికి మర్ధన చేసి స్నానం చేయండి.

# వెన్నతో ఇన్ని ఉపయోగాలా?

**వివిధ రకాల ఆహారపదార్థాలకు రుచిని అందించడానికి మనం వెన్నను ఉపయోగిస్తాం. అయితే కేవలం ఆహార పదార్థాల్లో వాడడానికే కాదు.. దైనందిన జీవితంలో వెన్న వల్ల ఇతరత్రా ఉపయోగాలెన్నో ఉన్నాయంటున్నారు నిపుణులు. అవేంటో తెలుసుకుందాం .**



- చాలా సందర్భాల్లో తలుపు వేస్తున్నప్పుడు తీస్తున్నప్పుడు కిర్ర్.. మనే శబ్దం వస్తూ ఉంటుంది. దీన్ని పోగొట్టడానికి కొద్దిగా బటర్‌ని మడత బందులకు రాస్తే.. ఇక శబ్దం రాకుండా ఉంటుంది.
- ప్లాస్టిక్ వస్తువులపై అయిన మరకలు వదలగొట్టాలంటే కష్టమే. ఇలాంటి సందర్భాల్లో బటర్‌ని ఉపయోగిస్తే వాటిని చాలా సులభంగా పోగొట్టచ్చు. దీనికోసం మరక ఏర్పడిన చోట కొద్దిగా వెన్న రాసి 20-40 నిమిషాల పాటు అలాగే ఉంచేయాలి. ఆ తర్వాత వస్త్రంతో తుడిచేస్తే మరక వదిలిపోతుంది.
- చేపలు శుభ్రం చేసిన తర్వాత వాటిని ఉంచిన పాత్రల నుంచి వచ్చే నీచు వాసన ఓ పట్టాన పోదు. ఇలాంటప్పుడు వాసన వచ్చే పాత్రలను కొద్దిగా వెన్నతో తోమాలి. ఆ తర్వాత సబ్బు ఉపయోగించి గోరువెచ్చని నీటితో శుభ్రం చేయాలి. ఇలా చేస్తే పాత్రల నుంచి నీచు వాసన రాకుండా ఉంటుంది.
- రోజూ రాత్రి నిద్రపోయే ముందు గోళ్లకు కొద్దిగా బటర్ రాసుకుంటే అవి ఆరోగ్యంగా పెరుగు తాయి.
- అందం విషయంలోనూ వెన్న చాలా మేలు చేస్తుంది. ముఖ్యంగా ఇది పొడిబారిన చర్మాన్ని తిరిగి తేమగా మారుస్తుంది.



దీనికోసం కొద్దిగా బటర్‌ని చర్మానికి రాసుకొని తేలికపాటి సబ్బుతో రుద్ది శుభ్రం చేసుకోవాలి.

- కొన్ని కొన్ని సందర్భాల్లో వేలికి ఉన్న ఉంగరాలు బిగుతుగా మారుతుంటాయి. ఇలాంటప్పుడు ఆయా వేళ్లకు కొద్దిగా వెన్న రాసి తీస్తే ఉంగరాలు సులభంగా వచ్చేస్తాయి.
- సగం కోసిన ఉల్లిపాయలు పాడవకుండా ఉండాలంటే దానిపై కొద్దిగా వెన్నని రాయాలి. ఇలా చేస్తే ఉల్లిపాయ వాడిపోదు.. ఘాటు కోల్పోదు.
- చెక్క వస్తువులపై ఏర్పడిన నీటి మరకలు తొలగించడానికి రాత్రి సమయంలో కొద్దిగా వెన్న రాసి

# బ్లాక్ ఫుడ్స్ ఎంతో మంచివి !



**నలుపు, నీలం.. మొదలైన రంగుల్లో ఉండే కొన్ని పదార్థాలను బ్లాక్ ఫుడ్స్‌గా చెప్పుకోవడం తెలిసిందే..** ఆంథోసయనిన్స్ అనే పిగ్మెంట్లు వీటిలో అధికంగా ఉంటాయట. వీటిలో ఉండే పోషకాలు రోగనిరోధక శక్తిని పెంపొందించి వివిధ అనారోగ్యాల నుంచి రక్షణ కల్పిస్తాయి. నల్ల ద్రాక్ష, నల్ల నువ్వులు కూడా ఇదే కోవకు చెందుతాయి. ఈ క్రమంలో వీటి వల్ల కలిగే కొన్ని ప్రయోజనాల గుర్తించి తెలుసుకుందాం..

**నల్ల దాక్ష...** ఫ్లల్లగా తియ్యతియ్యగా ఎంతో రుచిగా ఉండే నల్ల ద్రాక్ష పండ్లలో ఎన్నో పోషకాలు నిండి ఉన్నాయంటున్నారు నిపుణులు.

- ఇవి కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి.
- కొవ్వులు చాలా తక్కువగా ఉండం వల్ల బరువు తగ్గాలకునే వారు, గుండె జబ్బులున్న వారు వీటిని తీసుకోవచ్చు.
- వీటిని నేరుగానైనా తినచ్చు. సలాడ్స్, స్మూతీస్, జామ్స్.. రూపంలోనైనా ఆహారంలో చేర్చుకోవచ్చు.

**నల్ల నువ్వులు ...** నల్ల నువ్వులతో లడ్డూలు తయారుచేసు కోవడం, వీటిని సలాడ్స్‌లో గార్నిష్ కోసం వాడడం బ్రెడ్ స్మూతీస్-సూప్స్ తయారీలో భాగం చేయడం.. ఇలా నల్ల నువ్వులను ఎన్నో రకాలుగా వాడచ్చు.



- రోజూ 2.5 గ్రాముల చొప్పున వీటిని తీసుకోవడంవల్ల రక్తపోటు అదుపులో ఉంటుందని కొన్ని అధ్యనాల్లో వెల్లడైంది.
- ఇక ఇందులో ఉండే కొన్ని సమ్మేళనాలు క్యాన్సర్, గుండె జబ్బులు. వంటి సమస్యలు దరిచేరకుండా కాపాడతాయి.
- నల్ల నువ్వుల్లో విటమిన్ 'బి', జింక్, మెగ్నీషియం, కాపర్, అన్‌శ్యాచురేటెడ్ కొవ్వులు అధికంగా ఉంటాయి. ఇవి బాలింతల్లో పాల ఉత్పత్తిని పెంచుతాయి.
- ఎండ వల్ల చర్మ ఆరోగ్యం దెబ్బతినకుండా ఉండాలన్నా, జుట్టు ఒత్తుగా పెరగాలన్నా నల్ల నువ్వుల్ని ఆహారంలో చేర్చుకోవడంతో పాటు దీంతో తయారుచేసిన నూనెను కూడా ఉపయోగించడం మంచిదంటున్నారు నిపుణులు.

# భక్తులు- భగవంతుడు

**హనుమంతుడికి రాముడిపై** అమితమైన భక్తి. నిరంతారం రామనామం స్మరిస్తుంటాడు. హనుమ గుండెని చీల్చి చూస్తే ... ఉంటాడు. శివ భక్తుడైన గజాసరుడు శివుడిని తాన ఉదరంలో ఉండాలని కోరుతాడు. శివుడు అలాగేనని గజాసరుని ఉదరంలో ఉంటాడు. విష్ణువు గజాసురుని సంహరించి శివుడిని బయటకి తీసుకొస్తాడు. మరణించే సమయంలో గజాసురుడు నేను నా సన్నిధానంలో ఉంటు నిరంతరం నిన్ను చూస్తు ఉండాలని కోరుతాడు. శివుడు తాన కుమారుడైన వినాయకుడికి గజాసురుని శిరస్తు అమర్చి గజాసురుని కోరిక తీరుస్తాడు. వైకుంఠానికి విష్ణుసేవకి దూరమవుతారని సనక సనాందనుల శాపానికి గురయిని జయ విజయలు విష్ణుసేవకి దూరమై ఉండలేమని తరుణోపాయం సూచించమని విష్ణువును కోరతారు. ఆరు జన్మల్లో నాకు మిత్రులై వైకుంఠానికి వస్తారా? లేక మూడు జన్మల్లో నాకు శత్రువులై వైకుంఠానికి వస్తారా అని శ్రీ మహా విష్ణువు వారిని అడుగుతాడు ఆరు జన్మలు చాల ఎక్కువని అంతాకాలం నిన్ను వైకుంఠాన్ని విడిచి ఉండలేమని మూడు జన్మల్లో నాకు శత్రువులమై వైకుంఠానికి వస్తామని అంటారు. వారే రామావతారంలో రావణ, కుంభకర్ణులు కృష్ణావతారంలో శిశుపాల వింతావక్రులు. ప్రహ్లాదుడు జపించే వారిని ద్వేషించే హిరాణ్యాక్ష. హిరణ్య కశుపులుగ జన్మించారు. భగవంతుడిని విడిచి భక్తులు ఉండలేరు భగవంతుని సన్నిధానంలో ఎల్లప్పుడు ఉండాలని కోరుకుంటారు. భగవధ్యానం చేయటం తప్ప వారికింకేమి తెలియదు. మన పురాణాల్లో ఇలాంటి భక్తులు ఎంతో మంది ఉన్నారు.

- మిధునం

# అది వారి వ్యక్తిగత సమస్య..

**ఈ రోజుల్లో వివిధ కారణాల వల్ల సంతానలేమి సమస్యను ఎదుర్కొంటున్న దంపతుల సంఖ్య పెరుగుతోంది. ఇది వారి వ్యక్తిగత సమస్య. ఈ విషయంలో ఇతరుల జోక్యం అనవసరం. కానీ,** కొంతమంది దీనికి సంబంధించి అడగకపోయినా సరే వివిధ రకాల సలహాలు ఇస్తూ వారిని ఇబ్బంది పెడుతుంటారు. ప్రత్యేకించి కొన్ని కుటుంబాల్లో ఇలాంటి వైఖరి ఎక్కువగా కనిపిస్తుంటుంది. ఈ క్రమంలో ఇలాంటి విషయాల గురించి మాట్లాడే ముందు కొంచెం ఆలోచించి మాట్లాడాలని నిపుణుల సూచిస్తున్నారు.

**విశేషమా.. !** పెళ్లి, ప్రెగ్నెన్సీ అనేవి వ్యక్తిగత అంశాలు. వీటి గురించి ఎవరికి వారు సొంత ప్రణాళికలు వేసుకుంటారు. కానీ ఇలాంటి అంశాల్లో వారి కంటే ఇతరులే ఎక్కువ ఆసిక్తి చూపిస్తూ పిల్లలకు సంబంధించి అనేక రకాల ప్రశ్నలు వేస్తుంటారు. ఈ సమస్యకు ఒత్తిడే ప్రధాన కారణం కాకపోవచ్చు. కానీ సంతానలేమితో బాధపడుతోన్న వారికి ప్రశాంతంగా ఉండండి. ఆశించిన ఫలితం వస్తుంది అనే సలహా ఇస్తుంటారు కొంతమంది. అయితే ఇలాంటి సలహా వల్ల వారిలో మరింత ఒత్తిడి పెరిగే అవకాశం ఉందని నిపుణులు అంటున్నారు. దానివల్ల ఇతర ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం కూడా ఉంటుంది. కాబట్టి ఇలాంటి సలహాలు ఇవ్వకపోవడం మంచిది.



**దత్తత తీసుకోవచ్చు కదా.. !** పిల్లలు లేని వారికి ఈ సలహా చాలామంది నుంచి వస్తుంటుంది. సామాజిక స్పృహతో చూసినప్పుడు ఈ సలహా బాగానే ఉంటుంది. కానీ, పిల్లలు పుట్టలేదనే భావనను ఇది పూర్తిగా తుడిచేయలేదు. అలాగే సంతానలేమితో బాధపడుతోన్న తల్లిదండ్రులకు కూడా దత్తత తీసుకోవచ్చన్న విషయం తెలియకుండా ఉండదు. ఈ విషయం గురించి వారు అప్పటికే ఆలోచించి ఉండచ్చు. కాబట్టి, ఇలాంటి సలహాలతో వారి సమస్యను తిరిగి గుర్తు చేయద్దంటున్నారు నిపుణులు.



# జాతీయ జట్టులోకి రావాలంటే దేశవాళీ క్రికెట్ ఆడాల్సిందే

## క్రీడాకారులకు బిసిసిఐ కార్యదర్శి జై షా లేఖ

**హైదరాబాద్:** క్రికెట్‌లో జాతీయ జట్టులోకి రావాలనుకుంటున్న వారు ఖచ్చితంగా దేశీవాళీ క్రికెట్ ఆడాల్సిందేనని, నేరుగా ఐపిఎల్ ఆడుతామంటే అంగీకరించే ప్రసక్తేలేదని బిసిసిఐ కార్యదర్శి జై షా తేల్చిచెప్పారు. గడిచిన కొన్నేళ్లుగా నిర్వహిస్తున్న ఐపిఎల్ మ్యాచ్‌లు విజయవంతంగా సాగుతున్నాయని తెలిపారు. ఈ మేరకు అటగాళ్లను ఉద్దేశించి జై షా లేఖ రాసినట్లు ఒక క్రీడా ఛానల్ వెల్లడించింది. ప్రస్తుతం క్రీడాకారుల్లో ట్రెండ్ మారుతోందని, కొంతమంది ఆటగాళ్ల ప్రవర్తిస్తున్న తీరు ఆందోళన కలిగిస్తోందన్నారు.

దేశవాళీ క్రికెట్ ఆడకుండా ఐపిఎల్‌లో మాత్రమే ఆడతామంటే అంగీకరించే ప్రసక్తిలేదన్నారు. దేశవాళీలో ఆడడం అంటే ఆటకు పునాది లాంటిదని అభివర్ణించారు. అందుకే అక్కడ ఆడినవారిని జాతీయ జట్టులోకి తీసుకోవడానికి క్రికెట్ బోర్డు ఎప్పుడూ ముందుంటుందని, వారికే ప్రాధాన్యత ఉంటుందని కూడా జై షా లేఖలో పేర్కొన్నారు. భారత క్రికెట్‌కు వెన్నెముక దేశవాళీ క్రికెట్‌గా ఆయన అభివర్ణించారు. ప్రతి ఒక్క క్రికెటర్ అక్కడ ఆడాల్సిందేనని, అక్కడ ఆడని వారిపై చర్యలు తీసుకునేందుకు కూడా వెనకాడమని జై షా హెచ్చరించారు.

అయితే, జై షా హెచ్చరికలు ప్రస్తుతం గాయాల బారిన పడిన వారిని ఉద్దేశించినవిగా ఉన్నాయని క్రికెట్ వర్గాలు భావిస్తున్నాయి. ఇషాన్ కిషన్, శ్రేయాస్ అయ్యర్, దీపక్ చాహర్, హార్దిక్ పాండ్యా తదితరులు పలు కారణాలతో దేశవ్యాళీ మ్యాచ్‌లు ఆడడం లేదని గుర్తించారు.

ఇషాన్‌కిషన్ మానసిక కారణాలతో దూరంగా ఉన్నట్లు జాతీయ సెలెక్షన్ కమిటీకి చెప్పారు. దీపక్ చాహర్ తన తండ్రి అనారోగ్యం కారణంగా ఆటలకు దూరంగా ఉంటున్నారు. ఇంకొందరు అటగాళ్లు వ్యక్తిగత కారణాలు చూపించి దేశవాళీ మ్యాచ్‌లకు దూరంగా ఉన్నారు. ఈ నేపథ్యంలో బిసిసిఐ హెచ్చరికలు సంచలనం సృష్టిస్తున్నాయి.

# భారత్, ఇంగ్లాండ్ నాలుగో టెస్ట్‌కు ఇద్దరు ఆటగాళ్లు దూరం!









**న్యూఢిల్లీ:** ఇంగ్లండ్‌తో టెస్ట్ సిరీస్‌లో వరుసగా రెండు విజయాలు నమోదు చేసి జోరు మీదున్న టీమిండియా నాలుగు రోజుల వ్యవధిలోనే మరో పోరుకు సిద్ధం కానుంది. శుక్రవారం నుంచి రాంచీ వేదికగా జరగనున్న నాలుగో టెస్ట్‌లో ఇంగ్లండ్‌తో అమీతుమీ తేల్చుకోనుంది. అయితే మ్యాచ్‌కు టీమిండియా స్టార్ ఆటగాళ్ల జస్‌ప్రీత్ బుమ్రా, ద్విశతకాల వీరుడు యశస్వి జైశ్వాల్ దూరమయ్యే అవకాశం ఉంది. వర్క్‌లోడ్, ఇంజూరీ మేనేజ్‌మెంట్‌లో భాగంగా ఈ ఇద్దరికీ విశ్రాంతి ఇవ్వాలని టీమిండియా మేనేజ్‌మెంట్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. వాస్తవానికి రాజ్‌కోట్ టెస్ట్‌కే జస్‌ప్రీత్ బుమ్రా దూరమవుతాడని ప్రచారం జరిగింది. కానీ సీనియర్ ఆటగాళ్లందరూ జట్టుకు దూరంగా ఉండటంతో అతను బరిలోకి దిగాడు. ఇక ఈ సిరీస్‌లో భారత్ 2,1తో ఆధిక్యంలో ఉందంటే దానికి ప్రధాన కారణం బుమ్రా. వైజాగ్ టెస్ట్‌లో అతని సంచలన బౌలింగ్‌తోనే టీమిండియా విజయం సాధించింది. మూడో టెస్ట్‌లోనూ ఎక్కువ ఓవర్లు అతనే వేసాడు. ఈ సిరీస్‌లో మూడు టెస్ట్‌ల్లో కలిపి అతనొక్కడే దాదాపు 81 ఓవర్లు వేసాడు. మొత్తం 17 వికెట్లు తీసాడు. ఈ సిరీస్‌లో హయ్యెస్ట్ వికెట్ టేకర్‌గా కొనసాగుతున్నాడు. చివరి టెస్ట్ జరిగే ధర్మశాల పిచ్ పేస్ బౌలింగ్‌కు అనుకూలంగా ఉంటుందన్న వార్తల నేపథ్యంలో బుమ్రాకు రాంచీ టెస్ట్ నుంచి విశ్రాంతినిచ్చే అవకాశం ఉంది. బుమ్రాకు విశ్రాంతినిస్తే అతని స్థానంలో ముకేశ్‌కుమార్ లేదా ఆకాశ్‌దీప్ బరిలోకి దిగే అవకాశం ఉంది. ప్రస్తుతం ముకేశ్‌కుమార్ రంజీట్రోఫీ ఆడుతున్నాడు. ఈ సిరీస్‌లో రెండు డబుల్ సెంచరీలతో సత్తాచాటిన యశస్వి జైస్వాల్ కూడా రాంచీ టెస్ట్‌కు దూరమయ్యే అవకాశాలున్నాయి. మూడో టెస్ట్‌లో సెంచరీ అనంతరం సంబరాలు చేసుకునే క్రమంలో అతని వెన్నులో పట్టేసింది. దాంతో అతను రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగాడు. ఆ తర్వాత వచ్చి బ్యాటింగ్ చేసి డబుల్ సెంచరీ సాధించినా నొప్పితో కాస్త ఇబ్బంది పడ్డాడు. ఫీల్డింగ్ సమయంలోనూ అసౌకర్యంగా కనిపించాడు. ఈ క్రమంలోనే రాంచీ టెస్ట్ నుంచి అతనికి విశ్రాంతినిచ్చి ధర్మశాల టెస్ట్ ఆడించాలని టీమిండియా మేనేజ్‌మెంట్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. యశస్వి దూరమైతే దేవదత్ పడిక్కల్ అరంగేట్రం చేసే అవకాశం ఉంది. పటీదార్‌కు మరో అవకాశం ఇవ్వాలనుకుంటే మాత్రం గిల్ ఓపెనర్‌గా బరిలోకి దిగవచ్చు.

## 'స్టేట్ ఐకాన్'గా శుభ్‌మన్ గిల్





**చండీగఢ్:** రానున్న లోక్‌సభ ఎన్నికల కోసం పంజాబ్ స్టేట్ ఐకాన్‌గా క్రికెటర్ శుభ్‌మన్‌గిల్ నియమించబడ్డాడు. గిల్‌ను స్టేట్ ఐకాన్‌గా నియమిస్తున్నట్లు ఆ రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ సిబిన్ సి ప్రకటించారు. 70 శాతం ఓటింగ్ జరిగేలా ఓటర్లలో అవగాహన కలిగించేందుకు గిల్ పలు ప్రచార కార్యక్రమాల్లో పాల్గొంటారని సిబిన్ తెలిపారు. పంజాబ్ పోల్ ప్యానెల్ ఈసారి 70 శాతానికి మించి ఓటింగ్ అనే లక్ష్యాన్ని నిర్దేశించుకుంది. ఇందులో భాగంగానే ఓటర్‌ను చైతన్యపరచడం కోసం గిల్ లాంటి సెలబ్రిటీల సహకారం తీసుకుంటుంది. 2019 లోక్‌సభ ఎన్నికల్లో పంజాబ్‌లోని 13 స్థానాల్లో 65.96 శాతం ఓటింగ్ నమోదైంది. కాగా, తాజాగా ఇంగ్లండ్‌తో జరిగిన రాజ్‌కోట్ టెస్ట్ సెకెండ్ ఇన్నింగ్స్‌లో శుభ్‌మన్‌గిల్ 91 పరుగుల వద్ద ఔటయ్యాడు. దీనికి ముందు టెస్ట్ సెకెండ్ ఇన్నింగ్స్‌లో శుభ్‌మన్ గిల్ సెంచరీ చేశాడు. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో ఘనమైన రికార్డు కలిగిన గిల్ టెస్ట్‌ల్లో ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోతున్నాడు. ప్రస్తుత ఇంగ్లండ్ సిరీస్‌లో గిల్ రాణించకపోయుంటే టెస్ట్ జట్టు నుంచి ఉద్వాసనకు గురయ్యేవాడు. గిల్‌తో పాటు రోహిత్, జడేజా, యశస్వి చెలరేగడంతో రాజ్‌కోట్ టెస్ట్‌లో టీమిండియా ఘన విజయం సాధించింది. తద్వారా అయిదు మ్యాచ్‌ల సిరీస్‌లో 2,1 ఆధిక్యంలోకి వెళ్లింది.



## భారత్ ఎలాంటి పిచ్‌లపైనైనా

# విజయం సాధిస్తుంది

### - కెప్టెన్ రోహిత్ శర్మ

**హైదరాబాద్, ఫిబ్రవరి 19 , ప్రభాతవార్త:** అసమాన ప్రతిభాపాటవాలు ఉన్న భారత క్రికెట్ జట్లు ఎటువంటి పిచ్‌లపైనైనా విజయం సాధిస్తుందని భారత క్రికెట్ కెప్టెన్ రోహిత్ శర్మ ధీమా వ్యక్తం చేశారు. రాజ్‌కోట్‌లో ఇంగ్లాండ్‌ను టీమిండియా 434 పరుగుల తేడాతో ఓడించిన విషయం తెలిసిందే. నాలుగో రోజు భారత స్పిన్నర్లు చెలరేగి వికెట్లు సాధించారు. రవీంద్ర జడేజా 5, కుల్‌దీప్ 2 అశ్విన్ ,బుమ్రా చెరో వికెట్ తీశారు. ఇంగ్లాండ్‌తో జరిగిన మూడు టెస్టుల్లో భిన్నమైన సవాళ్లను ఎదుర్కొన్నాం.., హైదరాబాద్ పిచ్ మందకొడిగా ఉంది..,వైజాగ్ మ్యాచ్‌లో మ్యాచ్ జరుగుతున్న కొద్దీ పిచ్ మారిపోయింది. రాజ్‌కోట్‌లో బంతి విపరీతంగా స్పిన్నయింది. మన దేశంలో ఇలాంటి పరిస్థితులు మామూలే.. ప్రపంచంలో ఎక్కడ ఇలాంటి పిచ్‌లు ఉన్నా అక్కడ కూడా ఉత్తమ మైన ప్రతిభ కనబరుస్తాం..అని రోహిత్ శర్మ అన్నారు. మూడో టెస్టులో మా బ్యాటర్లు అదరగొట్టారు. రవీంద్ర జడేజా సొంత మైదానంలో అదిరిపోయే ఆటను ప్రదర్శించారు. పరుగుల ఆకలి ఉన్నట్లుగా సర్ఫరాజ్ ఖాన్ ఆడారు. ఆయనతో సహజ సిద్ధమైన ఆటను ప్రదర్శించేలా ప్రోత్సహించామని చెప్పారు. సుడులు తిరిగే పిచ్‌లపై ఆడటం తమ టీం బలం..,ఇలాంటి పిచ్ తయారు చేయాలని ఎవరికీ చెప్పం.., ఎప్పుడైనా మ్యాచ్‌కు రెండు రోజుల ముందే స్టేడియంకు వెళతాం..., పిచ్‌ను ఎలా రూపిందించాలనే విషయాన్ని క్యూరేటర్ చూసుకుంటారు.., ఎలాంటి పిచ్‌లలోనైనా గెలవగల సత్తా టింకు ఉంది. దక్షిణాఫ్రికా లాంటి పిచ్‌లలో సత్తా చాటాం.. కేప్‌టౌన్ పిచ్ గురించి అందరికీ తెలిసిందేనని రోహిత్ శర్మ వివరించారు.

**నాల్గో టెస్ట్ ఆడేందుకు కేఎల్ రాహుల్ సిద్ధం: రోహిత్‌శర్మ**

గాయం కారణంగా వైజాగ్, రాజ్‌కోట్ టెస్ట్‌లకు దూరంగా ఉన్న కేఎల్ రాహుల్ నాలుగో టెస్ట్ ఆడేందుకు సిద్ధంగా ఉన్నారు. కెప్టెన్ రోహిత్ శర్మ ఈ విషయం ప్రకటించారు. బిసిసిఐ మెడికల్ బులెటిన్ ప్రకారం రాహుల్ 90 శాతం ఫిట్‌గా ఉన్నట్లు సమాచారం. ఈ నెల 23 నుంచి 27 వరకు జరిగే నాల్గో టెస్ట్ మ్యాచ్‌లో ఆడేందుకు రాహుల్ సిద్ధంగా ఉన్నట్లు రోహిత్ శర్మ వెల్లడించారు. రాహుల్ గాయం కారణంగా తుది జట్టులో చోటు దక్కించుకున్న రజత్ పటిదార్ వైజాగ్, రాజ్‌కోట్ టెస్టుల్లో రాణించలేకపోయారు. వరుసగా జరిగిన నాలుగు ఇన్నింగ్స్‌ల్లో 32, 9, 5,0 పరుగులు మాత్రమే చేయడం సెలెక్టర్లను నిరాశపరిచింది. కర్నాటకకు చెందిన రాహుల్ ప్రస్తుతం మంచి ఫాంలో ఉన్నారు. ఆసియా కప్, ప్రపంచ కప్‌లలో అద్భుత ప్రతిభ కనబరచి ఈ బ్యాటర్ మన్ననలు పొందారు. దక్షిణాఫ్రికాలోని కేప్‌టౌన్‌లో జరిగిన తొలి టెస్టులో సెంచరీ చేశాడు.

## అంతర్జాతీయ క్రికెట్‌కు... రిటైర్మెంట్ ప్రకటించిన టెస్ట్ క్రికెటర్ ఫైజ్ ఫజల్

**హైదరాబాద్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** అంతర్జాతీయ క్రికెట్‌కు ప్రముఖ క్రీడాకారుడు మహారాష్ట్రకు చెందిన ఫైజ్ అహ్మద్ రిటైర్మెంట్ ప్రకటించాడు. అరుదైన ప్రతిభగల అటగాడిగా పేరు తెచ్చుకున్నప్పటికీ కారణాలు తెలియనప్పటికీ కేవలం ఒకే వన్డే ఆటకే పరిమితమయ్యారు. టిమిండియా తరపున ఒక్క వన్డే క్రికెట్ ఆడిన క్రీడాకారుడిగా ఇంకో కోణంలో చరిత్ర సృష్టించారు. 2016 లో ధోనీ కేప్టెన్సీలో జింబాబ్వే పర్యటనలో ఆరంగేట్రం చేశారు. ఈ మ్యాచ్‌లో కేఎల్ రాహుల్‌తో కలిసి ఇన్నింగ్స్ ప్రారంభించారు. ఈ మ్యాచ్‌లో అసమాన ప్రతిభ కనబర్చి 61 బంతుల్లో 7 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 55 పరుగులు చేసి నాటౌట్‌గా నిలవడం విశేషం. ఈ మ్యాచ్‌లో జింబాబ్వే జట్టును 123 పరుగులకే ఆలౌట్ చేసింది. ఒక్క వికెట్ నష్టపోకుండా 22 పరుగులతో విజయ తీరాలకు చేరింది. ఆ తర్వాత ఈ క్రికెటర్‌కు మళ్లీ ఛాన్సులు దక్కలేదు. మరుగున పడ్డ క్రికెటర్‌గా నిలిచిపోయారు. దేశవాళీ క్రికెట్‌లో ఈయనకు మంచి రికార్డు ఉంది. 137 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడి 9183 పరుగులు చేయడం ఒక రికార్డు. 113 లిస్ట్ ఎ మ్యాచ్‌లలో 3641 పరుగులు చేశారు. టి 20 ఫార్మాట్‌లో 66 మ్యాచ్‌లు ఆడి 1273 పరుగులు చేశారు. అందులో నాలుగు ఆఫ్ సెంచరీలు ఉన్నాయి. రంజీ ట్రోఫీలో భాగంగా హర్యానాతో జరిగిన మ్యాచ్ తర్వాత 38 ఏళ్ల ఫజల్ అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్ బై చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. తన 21 ఏళ్ల కెరిర్‌లో దేశానికి, విధర్భ జట్టుకు ప్రాతినిధ్యం వహించడం తన జీవితంలో అతిపెద్ద గౌరవంగా భావిస్తున్నట్లు చెప్పారు. క్రికెట్ జెర్సిలను ధరించడం ఎప్పుడూ తనకు ప్రత్యేక అనుభూతిని నింపుతాయని తెలిపారు. తన ఫేవరైట్ జెర్సీ నంబర్ 24 ను మిస్ అవుతున్నానని ఫజల్ వ్యాఖ్యానించారు.

# భారత్‌కు జపాన్ కంపెనీ మిత్సుబిషి..

**ముంబై, ఫిబ్రవరి 19:** ఒకప్పుడు భారతదేశంలో లాన్సర్, పజెరో వంటి మోడల్స్ విక్రయించిన మిత్సుబిషి 2016లో తమ ఉత్పత్తుల అమ్మకాలను పూర్తిగా నిలిపివేసింది. ఆ తర్వాత ఇప్పుడు మళ్లీ కొత్తగా దేశీయ మార్కెట్లో అడుగుపెట్టడానికి సర్వత్రా సిద్ధమవుతోంది. ఇందులో భాగంగానే కంపెనీ కార్ డీలర్‌షిప్‌లను నిర్వహిస్తున్న టివిఎస్ మొబిలిటీలో 30శాతం కంటే ఎక్కువ వాటాను కొనుగోలు చేసినట్లు తెలిసింది. మిత్సుబిషి కంపెనీ భారతదేశంలో తన వ్యాపార కార్యకలాపాలను ప్రారంభించడానికి 33 మిలియన్ డాలర్ల నుంచి 66 మిలియన్ డాలర్ల వరకు పెట్టుబడి పెట్టనున్నట్లు తెలిసింది. టివిఎస్ కంపెనీతో ఒప్పందం కుదుర్చుకుని 30శాతం వాటాను కొనుగోలు చేయడంతో ప్రస్తుత నెట్‌వర్క్‌లో దాదాపు 150 అవుట్‌లెట్‌లను ఉపయోగించుకుని, ప్రతి కార్ బ్రాండ్‌కు ప్రత్యేక స్టోర్‌లను కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిసింది. అనుకున్నవన్నీ పూర్తయిన తర్వాత మిత్సుబిషి భారతదేశంలో అతిపెద్ద స్వతంత్ర కార్ డీలర్‌షిప్‌లలో ఒకటిగా మారే అవకాశం ఉన్నట్లు తెలిసింది. ముఖ్యంగా కంపెనీ దేశీయ మార్కెట్ కోసం ఎలక్ట్రిక్ కార్లను ప్రవేశపెట్టనున్నట్లు తెలిసింది. వాహన విక్రయాలతో పాటు స్మార్ట్‌ఫోన్ యాప్ ద్వారా నిర్వహణ అపాయింట్‌మెంట్‌లు, ఇన్సూరెన్స్ వంటివి సులభతరం చేయడం వంటి వినూత్న సేవలను ప్రవేశపెట్టాలని మిత్సుమిషి యోచిస్తోంది. భారత ఆటోమోటివ్ మార్కెట్‌లో పోటీ తీవ్రతరం అవుతున్న నేపథ్యంలో అమ్మకాలను పెంపొందించుకోవడమే లక్ష్యంగా సంస్థ యోచిస్తోంది.





# అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ ఆధిపత్యానికి చెక్..

**ముంబై, ఫిబ్రవరి 19:** దేశంలో ప్రముఖ ఇ-కామర్స్ ప్లాట్‌పారమ్స్‌గా అమెజాన్, ఫ్లిప్‌కార్ట్‌లు దూసుకుపోతున్నాయి. వీటి గుత్తాధిపత్యానికి చెక్ పెట్టేందుకు మరికొన్ని స్టార్టప్స్ మార్కెట్లోకి వస్తున్నాయి. కాగా ఇందుకోసం జొమాటో బాస్ ఓ కిల్లింగ్ ప్లాన్ వేశారు. తమ బ్లింకిట్ యాప్‌ను మరింతగా ప్రజల్లోకి తీసుకువెళ్లడాన్ని టార్గెట్‌గా పెట్టుకున్నారు. అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి ఇ-కామర్స్ మార్కెట్‌ప్లేస్‌లకు బ్లింకిట్ గట్టి పోటీ ఇచ్చేందుకు రెడీ అయింది. కొత్త కేటగిరీల్లో మరిన్ని బ్రాండ్స్ జోడిస్తోందని నివేదికలు చెబుతున్నాయి. వేగంగా అభివృద్ధి చెందుతున్న డైరెక్ట్ టు కన్స్యూమర్ సెగ్మెంట్‌లోకి వెళ్లాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. ఇ-కామర్స్ ఎనేబుల్‌మెంట్ సంస్థ షిప్‌రాకెట్‌ను కొనుగోలు, విలీనం చేయడానికి జొమాటో కనీసం రెండు సార్లు ప్రయత్నించిందని ఒక నివేదిక తెలిపింది. నేరుగా బ్రాండెడ్ ఉత్పత్తులను సోర్స్ చేయడానికి, స్టాక్ నిర్వహణకు, సొంత సరఫరా గొలుసును నిర్మించగలదని నివేదిక వెల్లడించింది. ఈ ఉత్పత్తులను బ్లింకిట్ ద్వారా జొమాటో డెలివరీ చేస్తోంది. ఇంటి అవసరాలు, చిన్న తరహా ఎలక్ట్రానిక్స్, అందం, వ్యక్తిగత సంరక్షణ వర్గాలలో కొత్త డి2సి బ్రాండ్‌లు యాడ్ చేయాలని బ్లింకిట్ చూస్తోంది. తద్వారా వాణిజ్య విక్రయాలను పెంచుకునేందుకు ప్రయత్నిస్తోంది. ఇప్పుడు జొమాటో బ్యాకెండ్ స్ట్రక్చర్‌ను సెటప్ చేయాలనుకుంటోంది అని నివేదిక పేర్కొంది.





# ఐపిఒకు 'బ్లూస్టోన్ జ్యువెలరీ'





**ముంబై, ఫిబ్రవరి 19:** టాటా గ్రూప్ చైర్మన్ రతన్ టాటా, జెరోధా సహ వ్యవస్థాపకుడు నిఖిల్ కామత్ పెట్టుబడి పెట్టిన బ్లూస్టోర్ జ్యుయెలరీ త్వరలో ఐపిఒకి రానుంది. ఒక నివేదిక ప్రకారం ప్రారంభ పబ్లిక్ ఆఫర్ ద్వారా కంపెనీ సుమారు రూ.2వేల కోట్లను సమీకరించాలని యోచిస్తోంది. ప్రమోటర్లు 10-15 శాతంవాటాను తగ్గించే అవకాశం ఉంది. ఇందులో తాజాషేర్లు, ఆఫర్ ఫర్ సేల్ ఉంటుంది. కంపెనీ మొదట్లో 2022లో పబ్లిక్‌గా వెళ్లాలని ప్లాన్ చేసింది. కానీ ప్లాన్‌లను వాయిదా వేసింది. దానికి బదులుగా ప్రైవేట్ ఈక్విటీ సంస్థల నుంచి నిధులను సేకరించింది. గత సంవత్సరం నిఖిల్ కామత్, రంజన్ పాయ్, అమిత్ జైన్, దీపిందర్ గోయల్, 360 వన్ వంటి దీర్ఘకాల, కొత్త పెట్టుబడిదారుల మిశ్రమం నుంచి బ్లూస్టోన్ రూ.550 కోట్ల పెట్టుబడులను ఆకర్షించింది. దీని ద్వారా దాదాపు 440 మిలియన్ డాలర్ల నికర విలువను సాధించింది. ఇది 2022లో హీరో ఎంటర్‌ప్రైజెస్‌కు చెందిన సునీల్ కాంత్ ముంజాల్ నేతృత్వంలోని 30 మిలియన్ డాలర్ల నిధులకు చేరింది. టైటాన్ తనిష్క్ బ్రాండ్, కళ్యాణ్ జ్యుయెలర్స్, కొత్తగా పబ్లిక్ సెన్‌కో గోల్డ్ వంటి లిస్టెడ్ దిగ్గజాలతో పాటుగా బ్లూస్టోన్ పరిశ్రమలో ప్రముఖ పోటీదారుగా స్థానం పొందుతోంది. సెక్టార్‌లో తాజాగా లిస్టెడ్ ఎంటిటి అయిన సెన్‌కో ప్రస్తుతం రూ.5,908 కోట్ల విలువతో ట్రేడింగ్ చేస్తోంది. ఇది గత యేడాది జులైలో దాని ఐపిఒ ధర కంటే 141 శాతం ప్రీమియంతో ట్రేడవుతోంది. ప్రస్తుతం బ్లూస్టోన్ దేశవ్యాప్తంగా 180 చోట్ల విక్రయాలు జరుపుతోంది. ఈ కంపెనీ 8వేలకుపైగా ప్రత్యేకమైన ఆభరణాల డిజైన్‌ల విస్తృతమైన జాబితాను అందిస్తుంది. కంపెనీకి ముంబై, జైపూర్ తదితర ప్రాంతాల్లో ఆభరణాల తయారీ యూనిట్లు ఉన్నాయి. కంపెనీ 2018లో ఢిల్లీలోని పసిఫిక్ మాల్‌లో తన తొలి స్టోర్‌తో ఆఫ్‌లైన్ రంగంలోకి ప్రవేశించింది.

# వడ్డీరేట్లు సవరించిన ఐసిఐసిఐ బ్యాంకు

**ముంబై, ఫిబ్రవరి 19:** ఐసిఐసిఐబ్యాంకు తన ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీరేట్లను సవరించింది. సవరించిన ఎఫ్‌డి రేట్లు రూ.2 కోట్ల వరకు వర్తిస్తాయి. సీనియర్ సిటిజన్లకు అత్యధిక వడ్డీరేటు 7.75 శాతంగా ఉంది. వ్యక్తుల కోసం ఎఫ్‌డిలపై అత్యధిక వడ్డీ రేటు 7.2శాతం వరకు ఉంటుంది. ఐసిఐసిఐ బ్యాంకు 7 రోజుల నుంచి 29 రోజుల మధ్య మెచ్యూర్ అయ్యే ఎఫ్‌డిలకు 3శాతం వడ్డీ రేటును అందిస్తుంది. 30 రోజుల నుంచి 45 రోజుల మధ్య మెచ్యూర్ అయ్యే ఎఫ్‌డిలు మీకు 3.5 శాతం వడ్డీరేటున పొందవచ్చు. 46 రోజుల నుంచి 60 రోజుల మధ్య మెచ్యూర్ అయ్యే ఎఫ్‌డిల కోసం బ్యాంకు 4.25శాతం వడ్డీ రేటును అందిస్తుంది. 61 రోజుల నుంచి 90 రోజుల మధ్య మెచ్యూర్ అయ్యే ఎఫ్‌డిలకు 4.5శాతం వడ్డీరేటు లభిస్తుంది. 91 రోజుల నుంచి 184 రోజుల మధ్య మెచ్యూర్ అయ్యే ఎఫ్‌డిలు మీకు 4.75 శాతం వడ్డీరేటును అందిస్తున్నారు. 185 రోజుల నుంచి 270 రోజుల మధ్య మెచ్యూర్ అయ్యే ఎఫ్‌డిలు 5.75 శాతం వడ్డీరేటును అందిస్తాయి. 271 రోజుల నుంచి ఒక సంవత్సరం కంటే తక్కువ కాల వ్యవధిలో ఉన్న ఎఫ్‌డిలకు 6శాతం వడ్డీరేటు లభిస్తుంది. ఒక సంవత్సరం, పదిహేను నెలలలోపు మెచ్యూరిటీ ఉన్న ఎఫ్‌డిలకు 6.7శాతం వడ్డీ రేటు లభిస్తుంది. 15 నెలల నుంచి రెండు సంవత్సరాల మధ్య మెచ్యూర్ అయ్యే ఎఫ్‌డిలకు 7.2శాతం వడ్డీ రేటు లభిస్తుంది. రెండు సంవత్సరాల ఒక రోజు నుంచి ఐదు సంవత్సరాల మధ్య మెచ్యూర్ అయ్యే ఎఫ్‌డిలు మీకు 7శాతం వడ్డీరేటును పొందనున్నారు. ఐదేళ్ల నుంచి ఒక రోజు నుంచి పదేళ్ల మధ్య మెచ్యూర్ అయ్యే ఎఫ్‌డిలకు 6.9 శాతం వడ్డీరేటు అందిస్తున్నారు. 5 సంవత్సరాల కాలపరిమితి కలిగిన ఐసిఐసిఐ బ్యాంకు పన్ను పొదుపు ఎఫ్‌డిపై వడ్డీరేటు 7శాతం ఉంటుంది. సీనియర్ సిటిజన్లు ఐసిఐసిఐ బ్యాంకులోని అన్ని ఎఫ్‌డి కాలవ్యవధులపై అదనంగా 50 బేసిస్ పాయింట్లు వడ్డీరేటును పొందుతారు.





# పేటిఎం షేర్ల ర్యాలీ

**ముంబై, ఫిబ్రవరి 19:** పేటిఎం తన నోడల్ ఖాతాను యాక్సిస్ బ్యాంకుకి మార్చినట్లు శుక్రవారం దాని మాతృ సంస్థ ఒన్97 కమ్యూనికేషన్స్ ప్రకటించింది. దీంతో ఫిబ్రవరి 19న సోమవారం ప్రారంభడీల్స్‌లో పేటిఎం షేర్ ధర 5శాతం పెరిగి రూ.358 అప్పర్ సర్క్యూట్‌కు చేరింది. నోడల్ ఖాతా సెటప్‌లో మార్పు చేయడం వల్ల వ్యాపారులు పేటిఎం క్యూఆర్ కోడ్ లేదా కార్డ్ మెషీన్ ద్వారా డిజిటల్ చెల్లింపులు కొనసాగుతాయి. అంతేకాకుండా శుక్రవారం ఆర్‌బిఐ పేటిఎం పేమెంట్స్ బ్యాంకు గడువును మార్చి 15 వరకు పొడిగిస్తున్నట్లు ప్రకటించింది. భారతీయ రిజర్వ్ బ్యాంకు డిజిటల్ చెల్లింపుల సంస్థ పేటిఎంను నడుపుతున్న వన్97 కమ్యూనికేషన్స్‌లో భాగమైన పేటిఎం పేమెంట్స్ బ్యాంకులో డిపాజిట్ లావాదేవీలను నిలిపివేయడానికి 15రోజుల గడువుపు పొడిగించింది. కస్టమర్‌లు తమ ఖాతాలు, వాలెట్‌లు, ఫాస్ట్‌ట్యాగ్‌లు, ప్రీపెయిడ్ కార్డ్‌లలో డబ్బును డిపాజిట్ చేయడానికి ఇప్పుడు మార్చి 15 వరకు సమయం ఉంది. దీని అర్థం కస్టమర్‌లు తమ ఖాతాల నుంచి నిధులను ఉపయోగించడం, ఉపసంహరించుకోవడం, బదిలీ చేయడం కొనసాగించవచ్చు. అయితే మార్చి15, 2024తర్వాత కస్టమర్లు పేటిఎం పేమెంట్స్ బ్యాంకులో వారి ఖాతాల్లో డబ్బు జమ చేయ లేరు. బ్రోకరేజ్ సంస్థ బెర్న్‌స్టెయిన్ పేటిఎంకి 'అవుట్ పెర్ఫార్మ్' రేటింగ్‌నుఇచ్చింది. టార్గెట్ దర రూ.600గా పేర్కొంది.





# వాణిజ్యం

## 7% క్షీణించిన సులా వైన్యార్డ్స్ షేర్లు!

**ముంబై, ఫిబ్రవరి 19:** కౌంటర్‌లో రూ.676.6 కోట్ల విలువైన బ్లాక్ డీల్ జరిగిన తర్వాత ఫిబ్రవరి 19న ప్రారంభ ట్రేడింగ్‌లో సులా వైన్యార్డ్స్ షేర్లు 7శాతం పడిపోయాయి. ఎన్ఎస్ఇలో సులా వైన్యార్డ్స్ షేర్లు రూ.575 వద్ద ట్రేడవుతున్నాయి. వైన్‌మేకర్ సులా వైన్యార్డ్స్‌లో 13.76శాతం వాటా అంటే దాదాపు 1.16 కోట్ల షేర్లు బ్లాక్ డీల్ ద్వారా ఒక్కొక్కటి రూ.579 చొప్పున చేతులు మారాయి. లావాదేవీలో పాల్గొన్న కొనుగోలు దారులు, అమ్మకందారులను ఎవరో తెలియరాలేదు. మేము ఫిబ్రవరి 16న బెల్జియన్ ఇన్వెస్ట్‌మెంట్ హోల్డింగ్ సంస్థ వెర్లిన్‌వెస్ట్ ఆసియా పిటిఇ పూర్తిగా నిష్క్రమించాలని యోచిస్తున్నట్లు తెలిసింది. ఆ కంపెనీ షేర్లు విక్రయించినట్లుగా తెలుస్తోంది. వెర్లిన్‌వెస్ట్ ఆసియా పిటిఇ తాజా షేర్ హోల్డింగ్ డేటా ప్రకారం వైన్‌మేకర్‌లో 8.34శాతం వాటాను





కలిగి ఉంది. ఈ డీల్ ఒక్కో షేరుకు రూ.570 ఫ్లోర్ ప్రైస్‌తో జరిగినట్లు తెలుస్తోంది. దీని ద్వారా వెర్లిన్‌వెస్ట్‌కు దాదాపు 52 మిలియన్ డాలర్లు వచ్చాయి. వైన్‌మేకర్ డిసెంబర్ 2022లో మార్కెట్లోకి ప్రవేశించింది. దాని ప్రారంభ పబ్లిక్ ఆఫర్ పూర్తిగా ఆఫర్-ఫర్-సేల్ చేశారు. పబ్లిక్ ఆఫర్‌లో వాటాను కైవసం చేసుకుని వైన్ కంపెనీపై ఆసక్తి చూపిన ప్రారంభ పెట్టుబడిదారులలో వెర్లిన్‌వెస్ట్ కూడా ఉంది. పెట్టుబడి సంస్థ 2010లో సులా వైన్‌యార్డ్స్‌లో మైనారిటీ వాటాను తొలిసారిగా కైవసం చేసుకుంది. 513 కోట్ల రూపాయల విలువైన బ్లాక్ డీల్‌లో 12.56శాతం హోల్డింగ్‌ను ఆఫ్‌లోడ్ చేస్తూ, వెర్లిన్‌వెస్ట్ గతంలో ఆగస్టు 2023లో వైన్‌మేకర్‌లో తన వాటాను కూడా తగ్గించుకుంది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.